ISO 9001 COMPANY
Sterling
M :9100100959
:9573020870
SRI VENKATESHWARA
PUMPS & MOTORS
Authorised Dealers for
Sterling Addison
All Type Of Motors Repairing, Lifting & Fitting
SALES & SERVICES
Allwyn 'X' Road, Miyapur, Hyderabad - 500 049.

ప్రజాప్రశ్న
తెలుగు దినపత్రిక

MAHESH KUMAR KOVURY CELL:9885824338
STOOP
TAILORS&TEXTILES
SUITING,SHIRTING&READYMADES
MEN'S WEAR&KID'S WEAR
18-3-4,
BESIDE OLD POLICE STATION,
CHATRINAKA

సంపుటి: 3 సంచిక: 235, పేజీలు - 09
శనివారం, నవంబర్ 02, 2023 వెల: 5 రూ/.
Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

# హంగ్ వస్తే ఎవరితో ఎవరు.?

**- బీఆర్ఎస్ పార్టీతో కలిసేదెవరు.? - బీజేపీనా.? మజ్లిస్ పార్టీనా.? - కాంగ్రెస్ కు కష్టమేనా.?**

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాజకీయాలు ఊహించని మలుపులు తిరుగుతున్నాయి. పోలింగ్ పూర్తయింది. అధిక ఎగ్జిట్ పోల్స్ కాంగ్రెస్ పార్టీకి ఎక్కువ సీట్లు ఇస్తున్నాయి. కానీ కొన్ని హంగ్ ను అంచనా వేస్తున్నాయి. అందుకే ఫలితాలు ఎలా వస్తే ఎలా స్పందించాలన్న దానిపై ముందుగానే అన్ని రాజకీయ పార్టీలు ప్లాన్ బీ రెడీ చేసుకుంటాయి. అదీ తేడా కొడితే ఏం చేయాలన్నదానిపై ప్లాన్ సీ కూడా రెడీ చేసుకుంటాయి. ఎన్నికల కౌంటింగ్ తర్వాత హంగ్ వస్తే ప్రతిష్టంభన ఏర్పడే అవకాశం లేదు. ఓ రెండు పార్టీలు కలిసి ఖచ్చితంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తాయి. ఆ రెండు పార్టీలు ఏమిటన్నది ఇప్పుడు కీలకం. బీఆర్ఎస్ పార్టీ ఏ జాతీయ పార్టీతో కలుస్తుందన్నదే చర్చనీయాంశం. ఎందుకంటే రెండు జాతీయ పార్టీలు కలవవు. బీఆర్ఎస్‌తో ఓ జాతీయ పార్టీ మాత్రమే కలవాల్సి ఉంటుంది.

### బీఆర్ఎస్‌కు మేజిక్ మార్క్ 60 అక్కర్లేదు 53 వస్తే చాలు

తెలంగాణ అసెంబ్లీలో మొత్తం 119 సీట్లు ఉన్నాయి. సాధారణ మెజార్టీ రావాలంటే 60 అసెంబ్లీ స్థానాలు సాధించాల్సి ఉంటుంది. ఈ విషయంలో భారత రాష్ట్ర సమితికి ప్రత్యేకమైన అడ్వాంటేజ్ ఉంది. ఆ పార్టీకి 60 సీట్ల అక్కర్లేదు. 53 సీట్లు సాధిస్తే.. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగలుగుతుంది. ఎందుకంటే మజ్లిస్ పార్టీ బీఆర్ఎస్‌కు ఏకపక్షంగా మద్దతు పలుకుతుంది. తర్వాత ఏమైనా పాలనలో జోక్యం చేసుకుంటుందేమో కానీ.. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే విషయంలో ఎలాంటి షరతులు పెట్టదు. రెండు పార్టీల మధ్య ఆ అవగాహన ఉంటుంది. ఎలా చూసినా మజ్లిస్ కు ఆరు నుంచి ఏడు స్థానాలు ఖాయం. నాంపల్లి సిట్టింగ్ స్థానంలో కాంగ్రెస్ గట్టి పోటీ ఇస్తోంది. అక్కడ ఫలితం తారుమారైతే ఆరు స్థానాలు ఖాయం. బీఆర్ఎస్‌కు తగ్గే సీట్లు ఈ వీటితో సరిపోతే పంచాయతీనే ఉండదు. రెండు జాతీయ పార్టీలు తెలంగాణలో మరోసారి అధికారానికి దూరం అవుతాయి. అంటే హంగ్ వస్తే బీఆర్ఎస్ – మజ్లిస్ కలిసేందుకు మొదటి చాయిస్ ఉంది. అయితే ఈ కూటమికి కొన్ని షరతులు వర్తిస్తాయి. అందులో మొదటికి బీఆర్ఎస్ కనీసం 53 లేదా 54 సీట్లు సాధించాల్సి ఉంటుంది. లేకపోతే వర్కవుట్ కాదు. మెజార్టీ ఎగ్జిట్ పోల్స్ బీఆర్ఎస్ కు ఇన్ని స్థానాలు ఇవ్వడం లేదు.

### హంగ్ కోసం కాచుకుని కూర్చున్న బీజేపీ

మజ్లిస్ మద్దతు కూడా సరిపోనంత తక్కువగా బీఆర్ఎస్‌కు సీట్లు వస్తే ఆ పార్టీకి జాతీయ పార్టీల్లో ఒకదానిని ఎంచుకునే చాయిస్ ఉంది. కాంగ్రెస్, బీజేపీ పార్టీలతో చర్చలు జరపడానికి అవకాశం ఉంది. అయితే ఎవరు బీఆర్ఎస్ తో కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి ముందుకు వస్తారన్నది కీలకం. మజ్లిస్ ను పూర్తిగా పక్కన పెట్టేస్తే బీజేపీకి అంత కన్నా ఎక్కువ సీట్లు వచ్చి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగలిగితే ఆ రెండు పార్టీలు కలిసే చాన్స్ ఉంటుంది ఎందుకంటే.. బీజేపీ ప్రేమిస్తే బీఆర్ఎస్ ప్రేమించాల్సి ఉంటుంది. దానికి తగ్గట్లుగా రాజకీయాలు చేయడంలో బీజేపీ రాటుదేలిపోయింది. బీజేపీ కీలక నేత బీఎల్ సంతోష్ బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ ఏర్పాటుకు తమపై ఆధారపడే అన్ని సీట్లు సాధించాలని తమ పార్టీ నేతలకు దిశానిర్దేశం చేశారని ఇప్పటికే టాక్ వినిపిస్తోంది. పార్టీ పూర్తి స్థాయిలో మెజార్టీ సాధించడం కష్టమైన పరిస్థితుల్లో బీజేపీ అదే వ్యూహాన్ని అమలు చేసిందని చెబుతున్నారు. ఎన్నికల ఫలితాల ముందు రాజకీయాలకు ఎన్నికల ఫలితాల రాజకీయాలకు సంబంధం ఉండదు. అప్పటి రాజకీయాలు అప్పటివే. బీఆర్ఎస్, బీజేపీ పొత్తుల్ని ఎవరూ కాదనలేరు.

### ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేంత మెజార్టీ రాకపోతే కాంగ్రెస్ ఏం చేస్తుంది.?

ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేంత మెజార్ట రాకపోతే కాంగ్రెస్ ఏం చేస్తుందన్నది కూడా ఆ పార్టీకి ప్లాన్ బీ ఉందో లేదో స్పష్టత లేదు. నిజానికి తెలంగాణ ఎన్నికలు ఇతర పార్టీల కంటే కాంగ్రెస్ కు అతి పెద్ద సవాల్. కాంగ్రెస్ మెజార్టీ మార్క్ ను తెచ్చుకుంటే ఏ సమస్యా ఉండదు. ఓ సారి కాంగ్రెస్ సీఎం ప్రమాణస్వీకారం చేస్తే ప్రభుత్వాన్ని కాపాడుకోవడానికి ఏం




చేయాలో అది చేస్తారు. గతంలో కేసీఆర్ చూపించిన దారిలోనే వెళ్లవచ్చు. ఏ ప్రభుత్వం అధికారంలో ఉంటే ఆ ప్రభుత్వానికి మజ్లిస్ మద్దతు తెలుపుతుంది. అందులో సందేహం లేదు. కానీ ప్రభుత్వం ఏర్పాటుకు సీట్లు తగ్గితే కాంగ్రెస్ బీఆర్ఎస్‌తో కలుస్తుందా లేదా అన్నది హాట్ టాపిక్. బీఆర్ఎస్ ఒక వేళ బీజేపీ వద్దు కాంగ్రెస్ తోనే కలుద్దామన్న

6లో

## ఎయిడ్స్ బారిన పడ్డ చిన్నారులకు స్పెషల్ స్కూల్స్

**- హిమాచల్ ప్రభుత్వం కీలక ప్రకటన**




సిమ్లా (ప్రశ్న న్యూస్) ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా హిమాచల్ ప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ముఖ్యమంత్రి సుఖ్వీందర్ సింగ్ సుకు ఓ ప్రకటన చేశారు. ఎయిడ్స్‌తో బాధ పడుతున్న మహిళలకు రూ.లక్ష ఆర్థిక సాయం అందిస్తామని వెల్లడించారు. "లేట్

6లో

## భారత్ వేదికగా 2028 లో కాప్ 33 సదస్సు

**- దుబాయ్ కాప్ 28లో మోడీ ప్రతిపాదన**

న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) వాతావరణ మార్పులపై దుబాయ్ లో జరుగుతున్న అంతర్జాతీయ కాప్ 28 సదస్సులో ప్రధాని మోడీ కీలక ప్రసంగం చేశారు. ఇందులో ఆయన వాతావరణ మార్పులపై భారత్ తీసుకుంటున్న చర్యలను ప్రస్తావిస్తూనే ఓ కీలక ప్రతిపాదన చేశారు. 2028లో జరగాల్సిన కాప్ 33 సదస్సుకు భారత్ ఆతిథ్యమిస్తుందని ప్రతిపాదించారు. వాతావరణ మార్పులను నియంత్రించేందుకు ఐరాస ఫ్రేమ్ వర్క్ కు భారత్ కట్టుబడి ఉందని మోడీ వెల్లడించారు. అంతర్జాతీయంగా వాతావరణ మార్పులపై చర్చించి నిర్ణయాలు తీసుకునేందుకు ఐక్యరాజ్యసమితి నిబంధనన రూపకల్పన కోసం సదస్సులు నిర్వహిస్తోంది. వీటినే కాప్ సదస్సులుగా పేర్కొంటున్నారు. ఇప్పుడు



6లో

## సోమవారం తెలంగాణ కేబినెట్ భేటీ

**- ఫలితాలపై కేసీఆర్ గట్టి నమ్మకం**



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) డిసెంబర్ 4 వ తేదీ మధ్యాహ్నం 2:00 గంటలకు.. డా. బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి కేసీఆర్ అధ్యక్షతన రాష్ట్ర కేబినెట్ సమావేశం జరగనున్నది. ఈ విషయాన్ని ప్రభుత్వం అధికారికంగా తెలిపింది. ఆదివారం అసెంబ్లీ ఎన్నికల ఫలితాల కౌంటింగ్ జరగనుంది. ఈ తరుణంలో తర్వాత రోజే కేబినెట్ సమావేశం నిర్ణయం తీసుకోవడం ఆసక్తికరంగా మారింది. ఫలితాలు ఖచ్చితంగా బీఆర్ఎస్ పార్టీకి అనుకూలంగా వస్తాయని ఆ ధీమాతోనే కేబినెట్ సమావేశం ఏర్పాటు చేశారని భావిస్తున్నారు. ఇదిలా ఉంటే ఎగ్జిట్ పోల్స్ ఫలితాలపై సీఎం కేసీఆర్ స్పందించినట్టు తెలుస్తోంది. ప్రగతి భవన్‌లో కేసీఆర్‌తో బీఆర్ఎస్ నేతలు సమావేశమయ్యారు. కాగా ఎగ్జిట్ పోల్స్ ఫలితాలతో నేతలు కొంత ఆందోళన వ్యక్తం చేయగా కేసీఆర్ మాత్రం "ఎందుకు ఆగమాగం, పరేషాన్ అయితుండ్రు మళ్లా మనమే వస్తున్నాం ఈ రాష్ట్రానికి సుపరిపాలన అందించబోతున్నాం 2 రోజులు నిమ్మలంగా ఉండండి, మూడో తారీఖున అందరం కలిసి సంబరాలు చేసుకుందాం." అంటూ నేతలకు ధీమా ఇచ్చినట్టు తెలుస్తోంది. కేసీఆర్ ఇచ్చిన గెలుపు ధీమాతో నేతల్లో కొంత ధైర్యం వచ్చింది. సమావేశం అనంతరం ప్రగతి భవన్ నుంచి బయటకు వస్తూ ఆనందంతో విక్టరీ సింబల్ చూపించారు.

6లో

## తెలంగాణలో రీపోలింగ్‌కు నో ఛాన్స్

**- రాష్ట్రంలో 70.74 శాతం పోలింగ్**
**- గతంతో పోలిస్తే తక్కువేనన్న వికాస్ రాజ్**



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌పై రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రధాన అధికారి వికాస్ రాజ్ కీలక అంశాలపై స్పందించారు. తెలంగాణలో పోలింగ్ పూర్తిగా ముగిసిన అనంతరం పరిశీలిస్తే 70.74 శాతం ఓటింగ్ నమోదైందని వెల్లడించారు. హైదరాబాదులో అత్యల్పంగా 46.68

6లో

## అమ్మ, చెల్లిని చూసినా జగన్‌కి భయమే

**- నాగార్జున సాగర్ ఇష్యూ కోడికత్తి లాంటిదే**



కాకినాడ (ప్రశ్న న్యూస్) సీఎం వైఎస్ జగన్‌కి కుటుంబ సభ్యులను చూసినా భయమే వేస్తోందని నారా లోకేశ్ విమర్శించారు. తల్లిని, చెల్లిని చూసినా జగన్ కి భయమే అని అన్నారు. యువగళం పాదయాత్ర కాకినాడలో జరిగింది. ఈ సందర్భంగా నారా లోకేశ్ ప్రభుత్వంపై, సీఎం జగన్ పై విమర్శలు చేశారు. పోలీసుల్ని పంపి నాగార్జున సాగర్ పై శాంతిభద్రతల సమస్య క్రియేట్ చేయించాడని ఆరోపించారు. ఇది కూడా కోడికత్తి లాంటిదేనని లోకేశ్ కొట్టిపారేశారు. "చంద్రబాబు భవిష్యత్తుకి గ్యారెంటీ కార్యక్రమం చేస్తే జగన్ కి భయం, పవన్ కళ్యాణ్ వారాహి యాత్ర చేస్తే జగన్ కి భయం, లోకేష్ యువగళం పాదయాత్ర చేస్తే జగన్ కి భయం. అమ్మని చూసినా జగన్ కి భయమే సొంత చెల్లిని చూసినా జగన్ కి భయమే. ఆఖరికి ప్రజల్ని చూసినా జగన్ కి భయమే అందుకే పరదాలు కట్టుకొని దొంగలా వెళ్తాడు. వచ్చే ఎన్నికల్లో ఓటమి భయంతోనే చంద్రబాబుని అరెస్ట్ చేసాడు. 53 రోజులు బంధించాడు. చంద్రబాబు చేసిన తప్పేంటి? ప్రజల తరపున పోరాడటం తప్పా? జగన్ చేసే తప్పులను ప్రశ్నించడం తప్పా? కుటుంబం కంటే ప్రజలే ఎక్కువ అనుకొని రాష్ట్రం కోసం కష్టపడటం తప్పా? లక్ష కోట్ల ప్రజాధనం దొబ్బిన దొంగ జగన్ చంద్రబాబు గారికి అవినీతి మరక అంటించాలని ప్రయత్నించాడు. ముందు 3 వేల కోట్ల అవినీతి అన్నారు, తర్వాత 370 కోట్లు అవినీతి అన్నారు, ఇప్పుడు 27 కోట్లు అంటున్నారు. అది కూడా పార్టీ అకౌంట్ కి డబ్బులు వచ్చాయి అంటున్నారు. ఆ 27 కోట్లు ఏంటో తెలుసా మన పసుపు సైన్యం సభ్యత్వం తీసుకోని కట్టిన రుసుము. ఆరోపణలు తప్ప ఆధారాలు లేవని బెయిల్ ఇస్తూ హైకోర్టు తేల్చేసింది. జగన్ వ్యవస్థల్ని మ్యానేజ్ చేసి చంద్రబాబు 53 రోజులు జైల్లో పెట్టినా ఆఖరికి నిజమే గెలిచింది.

### జగన్ యాత్ర ప్రతి వారం సెలవులే

యువగళం పాదయాత్ర కి జగన్ పాదయాత్ర కి తేడా ఏంటో మీకు తెలియాలి. జగన్ పాదయాత్ర కి

6లో

## సీఆర్పీఎఫ్ దళాల పహారాలో డ్యామ్

**- కేంద్ర హోంశాఖ నిర్ణయం**

6లో



## జనసేనకు యువతే పెద్ద బలం

**- వైసీపీ ఉచ్చులో చిక్కుకోవద్దని శ్రేణులకు పవన్ దిశా నిర్దేశం**



మంగళగిరి (ప్రశ్న న్యూస్) ఎన్ని ఇబ్బందులు ఎదురైనా పోరాడటమే తప్ప తాను ఏనాడూ జాతీయ స్థాయి నాయకుల వద్దకు వెళ్లి సహాయం కోసం చేయిచాచి అడగలేదని జనసేనాని పవన్ కల్యాణ్ అన్నారు. మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో శుక్రవారం జనసేన విస్తృత స్థాయి సమావేశంలో పవన్ పాల్గొని ప్రసంగించారు. 'ఇది మన నేల. మన పోరాటం. మన పార్టీకి యువత బలం చూసి బీజేపీ పెద్దలే ఆశ్చర్యపోయారు. కార్యకర్తల చిత్తశుద్ధి వల్లే జనసేనకు ఢిల్లీలోనూ గుర్తింపు వచ్చింది. నన్ను నా భావజాలాన్ని నమ్మే యువత మన వెంట వస్తున్నారు. ఇంత మంది అభిమానుల బలం ఉందని మనకు గర్వం రాకూడదు.' అని పవన్ చెప్పారు.

6లో

## ఓటమి భయంతో కేసీఆర్ చెల్లింపులు, రిజిస్ట్రేషన్లు

**- రేవంత్ సంచలన ఆరోపణలు, ఈసీకి ఫిర్యాదు**

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు ముగిశాయి. ఎగ్జిట్ పోల్ ఫలితాలు కూడా వచ్చేశాయి. ఇక ఎల్లుండి కౌంటింగ్ మాత్రమే మిగిలుంది. ఈ నేపథ్యంలో ఎగ్జిట్ పోల్ ఫలితాలను బట్టి చూస్తే కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం ఖాయమని తేలిపోయింది. విడుదలైన ఎగ్జిట్ పోల్స్ సైతం కాంగ్రెస్ విజయాన్ని నిర్ధారించేలా ఉన్నాయి. ఈ నేపథ్యంలో మీడియా ప్రతినిధులతో చిట్ చాట్ లో మాట్లాడిన టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి సీఎం కేసీఆర్ పై సంచలన ఆరోపణలు చేశారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో అధికార బీఆర్ఎస్ ఓటమి ఖరారు కావడంతో సీఎం కేసీఆర్ చివరి నిమిషంలో వివాదాస్పద నిర్ణయాలు తీసుకుంటున్నారని కాంగ్రెస్ పార్టీ ఛీఫ్ రేవంత్ రెడ్డి ఆరోపించారు. ఓటమి భయంతో కేసీఆర్ పలు నిర్ణయాలు తీసుకుంటున్నారని, ఇందులో బిల్లుల చెల్లింపుతో పాటు ఆస్తుల రిజిస్ట్రేషన్లు కూడా ఉన్నాయని రేవంత్ తెలిపారు. వీటిపై సంబంధిత అధికారులకు, ఈసీకి ఫిర్యాదు చేస్తున్నట్లు ఆయన



వెల్లడించారు. ఓడిపోతానన్న భయంతో కేసీఆర్ రైతు బంధు నిధుల్ని, ఇతర కాంట్రాక్టర్లకు చెల్లించాల్సిన బిల్లుల్ని

6లో

# దేశ రాజకీయాలను
# ఆకర్షిస్తున్న కామారెడ్డి బిగ్ ఫైట్

- కేసీఆర్'పై బంపర్ విక్టరీ కొట్టనున్న టీపీసీసీ చీఫ్ - కామారెడ్డి గుండెల్లో నిలవనున్న కాంగ్రెస్ టాప్ లీడర్
- ఇప్పటికే కాంగ్రెస్' పార్టీకి అనుకూలంగా వచ్చిన ఎగ్జిట్ పోల్స్ - ఇంటింటి ప్రచారం నిర్వహించిన ఫిషర్ మెన్ కాంగ్రెస్ చీఫ్
- చేతి గుర్తుకే ఓటేయాలని కోరిన మెట్టుసాయి కుమార్



**కామారెడ్డి (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో రెండే రెండు నియోజకవర్గాలపై ఈసారి ఉత్కంఠ నెలకొంది. అందులో ఒకటి గజ్వేల్. రెండోది కామారెడ్డి. ఎందుకంటే ఈ రెండు నియోజకవర్గాల్లో కేసీఆర్ పోటీ చేస్తున్నారు. మరోవైపు ఇదే



కామారెడ్డిలో కేసీఆర్ ఓటమి లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడి హోదాలో రేవంత్ రెడ్డి బరిలోకి దిగారు. దీంతో దేశవ్యాప్తంగా ఈ స్థానంపై ఆసక్తి నెలకొంది.

### కేసీఆర్'ను ఎదుర్కోనేందుకు షబ్బీర్ అలీ త్యాగం

తెలంగాణ కాంగ్రెస్ పార్టీ చీఫ్, పోటీ చేస్తున్న కామారెడ్డిలో, ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలోని కాంగ్రెస్ క్యాడర్ అంతా





కామారెడ్డిపైనే దృష్టి కేంద్రీకరించింది. తమ పార్టీ ప్రెసిడెంట్'ను గెలిపించుకునేందుకు శాయశక్తుల కృషి చేసింది.

### వన్ షాట్, టూ బర్డ్స్

బీఆర్ఎస్ పార్టీని, కేసీఆర్'ను వన్ షాట్, టూ బర్డ్స్ గా ఢీకొట్టేందుకు తొలి అడుగుగా కామారెడ్డి కాంగ్రెస్ అభ్యర్థి, మాజీ మంత్రి, సీనియర్ లీడర్ షబ్బీర్ అలీ తన సీటును వదిలి నిజామాబాద్ నియోజకవర్గంలో పోటీ చేశారు.

### ఫిషర్ మెన్ కాంగ్రెస్ కృషి

మరోవైపు హైదరాబాద్ నుంచి టీపీసీసీ ఫిషర్ మెన్ కాంగ్రెస్ పక్షాన ఆ విభాగం ఛైర్మన్ మెట్టుసాయి కుమార్, రేవంత్ గెలుపే లక్ష్యంగా కామారెడ్డిలోనే మకాం వేశారు. కామారెడ్డి కాంగ్రెస్ నేతలు, స్థానిక కౌన్సిలర్, కామారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పాక జ్ఞానేశ్వరితో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

### రేవంత్ గెలుపే, ఇందిరమ్మ రాజ్యం

రాష్ట్ర భవిష్యత్ ను మార్చే కామారెడ్డిలో హస్తం గుర్తుకే ఓటేయాలని కోరారు. కామారెడ్డిలో రేవంత్'ను గెలిపిస్తే రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం వస్తుందని, కామారెడ్డి నియోజకవర్గం అభివృద్ధి పరుగులు పెడుతుందని వివరించారు.

### జనాల్లోకి చొచ్చుకుపోయిన 6 గ్యారెంటీలు

రాష్ట్రంలోని అన్ని వర్గాలను కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 6 ఎన్నికల గ్యారెంటీలను ప్రజలను విపరీతంగా ఆకట్టుకున్నట్లు తెలుస్తోంది. దీంతో పోలింగ్ ఏకపక్షంగా సాగి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేందుకు మార్గం సుగమమైంది. ప్రధానంగా పల్లెల్లో కాంగ్రెస్, చేతి గుర్తు పట్ల గ్రామీణ ప్రజలు చాలా ఉత్సహంగా ఓట్లు వేసినట్లు సమాచారం.

### ఎగ్జిట్ పోల్స్ అన్నీ కాంగ్రెస్ వైపే

ఈ మేరకు సర్వే సంస్థలు, ఎగ్జిట్ పోల్స్, నివేదికలు, గ్రౌండ్ రిపోర్ట్ అన్నీ కాంగ్రెస్'దే తెలంగాణ అని స్పష్టం చేశాయి. రేపు, డిసెంబర్ 3న, ఫలితాల పట్ల కాంగ్రెస్ నాయకత్వంతో పాటు శ్రేణులు కూడా ధీమాగా ఉండటం గమనార్హం. ఇదే జరిగితే దాదాపు 10 ఏళ్ల తర్వాత తెలంగాణలో హస్తం పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయంగా కనిపిస్తోంది.

## వైసీపీ ప్రభుత్వంలో అభివృద్ధి బాటలో గ్రామాలు...





**తుగ్గలి** వైయస్సార్సీపి ప్రభుత్వంలో రాష్ట్రంలోని గల గ్రామాలన్నీ అభివృద్ధి బాటలో నిలుస్తున్నాయని పత్తికొండ శాసన సభ్యురాలు కంగాటి శ్రీదేవి తెలియజేశారు. శభాష్ పురం గ్రామపంచాయతీ కు విచ్చేసిన ఎమ్మెల్యే శ్రీదేవి కు సర్పంచ్ పుష్పావతి, ఎంపీటీసీ రామాంజినమ్మ, మండల సచివాలయాల కన్వీనర్ శభాష్ పురం హనుమంతు, సర్పంచ్ గౌరవ సలహాదారులు రవి లు ఘనంగా స్వాగతం పలికారు. తుగ్గలి మండల పరిధిలోని గల శభాష్ పురం గ్రామపంచాయతీ నందు శుక్రవారం రోజున పలు అభివృద్ధి పనులను ఎమ్మెల్యే శ్రీదేవి ప్రారంభించారు. దిగువ చింతల కొండ గ్రామంలో 32 లక్షల నిధులతో నిర్మించిన సిసి రోడ్డు మరియు డ్రైనేజీ కాలువలను, శభాష్ పురం గ్రామం నందు 23.94 లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రం, 20.94 అచ్చులతో నిర్మించిన హెల్త్ క్లినిక్ సెంటర్లను ఎమ్మెల్యే ప్రారంభించాడు. అనంతరం శభాష్ పురం గ్రామం నందు వైఎస్ఆర్సిపి జెండాను ఆవిష్కరించి ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలి కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో గ్రామాల అభివృద్ధి చురుగ్గా సాగుతుందని ఆమె తెలియజేశారు. గాంధీజీ కలలు కన్న స్వరాజ్యం జగన్మోహన్ రెడ్డి ద్వారా నిజమైందని ఆమె తెలియజేశారు. రాష్ట్రంలో సచివాలయ మరియు వాలంటీర్ల వ్యవస్థ ద్వారా అవినీతికి తావులేకుండా పార్టీలకతీతంగా అందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఆమె తెలియజేశారు. గత నాలుగు సంవత్సరాల జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో శభాష్ పురం గ్రామపంచాయతీ కు వివిధ సంక్షేమ పథకాల ద్వారా 22.80 కోట్ల రూపాయలను లబ్ధిదారులకు రాష్ట్రం ప్రభుత్వం ప్రభుత్వం మంజూరు చేసిందని ఆమె తెలియజేశారు. నవరత్నాల పథకాల ద్వారా ప్రజల లబ్ధి పొంది సంతోషంగా ఉన్నారని ఆమె తెలియజేశారు. తెలుగుదేశం ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు అందక నిజమైన లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారని ఆమె తెలియజేశారు. ఎన్నికలలో ఇచ్చిన హామీలను నూటికి నూరు శాతం నెరవేర్చిన ఘనత సీఎం జగన్మోహన్ రెడ్డికి చెందుతుందని ఎమ్మెల్యే శ్రీదేవి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సావిత్రి, డిఈ ఆదిశేషయ్య, ఈఓఆర్డి తిరుపాల్, పిఆర్ఏఈ వెంకటేశ్వర్లు, పంచాయితీ కార్యదర్శి కార్తీక్ రంగనాథ్, వీఆర్వో రామాంజనేయులు, ఏవో పవన్ కుమార్, ఎలక్ట్రికల్ ఏఈ మహేశ్వర్ రెడ్డి, మండల కన్వీనర్ జిట్టా నాగేష్, మాజీ జెడ్పిటిసి జగన్నాథరెడ్డి, జడ్పిటిసి పులికొండ నాయక్, వైస్ ఎంపీపీలు ఎర్ర నాగప్ప, మల్లికార్జున రెడ్డి, వక్ఫ్ బోర్డు డైరెక్టర్ టిఎండి హుస్సేన్, కో ఆప్షన్ మెంబర్ చాంద్ భాష, రాతనమోహన్ రెడ్డి, ఉమన్న, జిల్లా అధికార ప్రతినిధి తుగ్గలి మోహన్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, రామచంద్రారెడ్డి, నాగభూషణం రెడ్డి, గోపాల్ రెడ్డి, రామ కొండ సుధాకర్ రెడ్డి, గుంత రఘు, రాంపురం గంగాధర్, నారాయణ నాయక్, గోవర్ధన్ రెడ్డి, బొందిమడుగుల ఈశ్వర్ రెడ్డి తదితర వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బస్సు దగ్ధం..
# ప్రయాణికులు క్షేమం

**నెల్లూరు** నెల్లూరు నుండి ఉద్యోగులతో ముత్తుకూరు కు వెళుతున్న ప్రైవేటు బస్సు అగ్నికి ఆహుతి అయింది. ఘటనలో ఉద్యోగులకు పెను ప్రమాదం తృటిలో తప్పింది. నెల్లూరు నుండి ముత్తుకూరులోని ధర్మల్ విద్యుత్ కేంద్రానికి ఉద్యోగులను తీసుకెళుతున్న ప్రైవేటు ట్రావెల్స్ బస్సు నెల్లూరు నగర సమీపంలోని కాకుపల్లి ధనలక్ష్మీపురం ప్రాంతం వచ్చేసరికి బస్సులో మొదట పొగలు రావడంతో డ్రైవర్ అప్రమత్తమై బస్సును రోడ్డుకి ఒకవైపున ఆపేయగా ఉద్యోగులు భయాందోళనలతో బస్సులో నుంచి బయటకు దేగేసారు, ఉద్యోగులందరూ దిగిన కొన్ని క్షణాల్లోని బస్సు పూర్తిగా అగ్నికి అహుతైంది, ఈ అగ్ని ప్రమాదంలో ఎవరికీ ఎటువంటి గాయాలు కాకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు బస్సు లో అగ్ని ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది..

# ఓటుకు నోటు మనకే చేటు

రైటు బండిని నడిపేది పచ్చజెండాలే.. బతుకు బండిని నడిపేది పచ్చనోటేలే అని ఓ సినిగేయ రచయితా జీవితంలో పచ్చనోటుకు ఉన్న విలువెంటో ఈ పాటలోనే చెప్పేశాడు. జీవితానికి పచ్చనోటు ఎంతో విలువైంది అది లేనిది జీవితం గడవదు అనేది జగమేరిగిన సత్యం. కానీ కొన్ని కొన్ని సార్లు డబ్బుతో కొనలేనివి ఉంటాయి. అన్న విషయం కూడా మనకు తెలియాలి.. తెలుసుకోవాలి.. అప్పుడే మనం మనలాగా జీవించవచ్చు.. లేదా డబ్బే జీవితం అని బతికేస్తాం అంటే అంతకు మించిన నేరం ఇంకోటి లేదు అనే చెప్పాలి.. డబ్బుతో దేనినైన కొనగలమేమో కాని నిన్ను నువ్వు అమ్ముకోలేవు కదా.. మరి నన్ను నేను అమ్ముకునేది ఏది అని ఆలోచిస్తున్నారా.. అదే ఓటు..ఒకప్పుడు రాజుల కాలంలో రాజు తర్వాత రాజు... రాజు కొడుకే అన్న విషయం అందరికీ విధితమే.. అందుకే రాజులు తమకు వారసుడు పుట్టాలని కోరుకునే వారు.. కానీ రోజులు మారాయి.. పద్దతులు మారాయి. అందుకు బిన్నంగానే... ప్రజల్ని పరిపాలించే వారిని ప్రజలే ఎన్నోకోవాలి.. అని రాజ్యంగం ద్వారా ఆ అవకాశాన్ని ప్రజలకు ఇచ్చరు. మహానుభావులు.. అలా మనకు ఇచ్చిన అయుధం కానీ అయుధమే ఓటు ఇది నిన్ను పరిపాలించే వాడిని నువ్వే ఎన్నుకోవడం. ఒక రకంగా చెప్పాలంటే ఒకప్పుడు పెళ్లి కొడుకును ఎంచుకోవడానికి రాణికి చేసే స్వయం వరం లాంటిది ఇది.. జీవితాంతం తోడు ఉండే వాడు ఎలా ఉండాలో తనకు తప్ప ఇంకేవరికి తెలుస్తుంది. అందుకే కాబోలు రాజుల కాలంలో స్వయం వరం ఉండేది. ఇప్పుడు నువ్వు వేసే ఓటు కూడా అలాంటిదే అని మరకు చీకటి మయమైన మన జీవితాలను వెలుగులోకి నెట్టాలన్న.. ఇంకా చీకటిలో కి నెట్టాలన్న అది కేవలం రాజకీయం వల్లే సాధ్యం అవుతుంది. ఒకప్పుడు రాజకీయం అంటే ప్రజా సేవా.. ఇప్పుడు రాజకీయం అంటే వ్యాపారం కానీ వ్యాపారం.. పెట్టుబడులకు మించి రాబడులు ఉండాలని ఆలోచించే కీయం అదే రాజకీయం అదే రాజకీయ వ్యాపారం.. మరి అలాంటి రాజకీయ నాయకున్ని ఎన్నుకునే హక్కు రాజ్యంగం నీకు ఇచ్చింది. కానీ మనం ఏం చేస్తున్నం ఒక్క పూట బిర్యానికి, ఒక్క సీస మందుకు లొంగి ఓటు అంటే అంగట్లో అమ్ముకునే సరుకులా తయారు చేసుకున్నాం. అదే నీది, నీ పిల్లల భవిష్యత్తు అన్న సంగతి మరిచాం.. ఒకప్పుడు అక్షరాస్యత తక్కువగా ఉన్నప్పుడు కూడా ఓట్లును ఇంత దారుణంగా ఏవరు అమ్మలేదు.. ఏవరు కొనలేదు... ప్రస్తుతం పెరుగుతున్న అక్షరాస్యతలో ఇంత నీచంగా ఆలోచనలు తయారు చేసుకున్నాం. ఓటుకు ఇచ్చే డబ్బు ప్రజల నుంచి దోచుక్కున్న నల్ల ధనం కాబట్టి మనం తీసుకోవడంలో తప్పులేదు. అని మనల్ని మనం సర్ది చెప్పుకుని జీవితాన్ని అమ్ముకుంటున్నాం. నిజమే కావోచ్చు అది నల్లధనమే అయినా దానిని ఒక్కరోజు గడవడానికి వాడుకోవడం సమంజసమా చెప్పండి. మనం కూలి వెలితేనే రోజు వెయ్యి రూపాయలు లేదా... తక్కువల తక్కువ ఐదు వందలు డిమాండ్ చేస్తాం.. లేదా రోజువారి కూలి పడదని పని చేయ్యం.. ఒక్క రోజు కూలికే ఇంత ఆలోచించే మనం ఐదు సంవత్సరాలు ఓటు గురించి ఎందుకు ఆలోచించలేక పోతున్నాం చెప్పండి.. ఐదు సంవత్సరాలకు వెయ్యి రూపాయలు.. లేదా వంద రూపాయల మద్యం సీసీ అంటే రోజకు ఎంత మన ఆలోచించాలి.. కూలి దగ్గర ఉన్న విలువను ఓటు దగ్గర తగ్గించుకుంటున్నాము. ఓటుకు నోటు మనకే చేటు మనకే చేటు అన్న విషయాన్ని మరిచిపోతున్నాం. ఐదు సంవత్సరాలకు వెయ్యి రూపాయలు అంటే నెలకి ఎంత? రోజుకు ఎంత అనేది మనమే ఆలోచించాలి. వ్యాపారం చేసే వారు పది రూపాయలకు కొన్న వస్తువును 15 రూపాయలకు అన్నట్టుగా అమ్ముతుంటారు. మరి రాజకీయంలో మనకోసం కోట్లు పంచి పెట్టే వారు కనీసం రెండు కోట్లు ఆలోచించడం తప్పా.. అదే మనం నిజాయితిగా నచ్చిన వారికి ఓటు వేసి.. అభివృద్ధిని నిలదీయదం మంచిది కదా.. రాజకీయ నాయకుల దగ్గర ఉచిత హామీలు కాదు.. ఉచిత పథకాలు కాదు.. ఉచిత విద్య ఉచిత వైద్యం అడుగుదాం. అంతే కానీ గుంపులో గోవిందా అన్న చందంగా ఓటు వెయ్యి రూపాయలు తీసుకుని మన భవిష్యత్తు,, పిల్లల భవిష్యత్తు అభివృద్ధిని గంగలో కలుపుకోవద్దు.. ఓటును అమ్ముకుంటే నిన్ను నువ్వు అమ్ముకున్నట్టే... అన్న సంగతి మరవకూడదు. నా తెలంగాణ ప్రజల్లారా.. మేలుకోండి..



ధనస్వామ్యాన్ని బద్దలు కొట్టండి – ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టండి' నోటుకి ఓటు అమ్ముకుంటే ఐదేళ్ల భవిష్యత్తు అధోగతే! ఎన్నికల్లో రాజకీయనాయకులు చూపే డబ్బు ఎరకు ఆశపడితే మరో ఐదేళ్ల పాటు మోసపోవడం ఖాయమన్న సంగతి మరచిపోద్దు. ఓటు మన ఆయుధం.. దానిని నేను అమ్ముకోను.. మరి మీరు..

**అమీనా కలందర్**
**కవయిత్రి, రచయిత్రి**
**జర్నలిస్టుజి**

## ఎయిడ్స్ వ్యాధి నివారణ కోసం
# మనందరం కృషి చేయాలి

**జగిత్యాల** ఎయిడ్స్ వ్యాధి నివారణ కోసం మనమందరం కలిసికట్టుగా కృషి చేయవలసిన అవసరం ఎంతో ఉందని జిల్లా హెచ్ఐవి అండ్ ఎయిడ్స్ నియంత్రణ ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాస్ అన్నారు..శుక్రవారం స్థానిక నర్సింగ్ కళాశాల సమావేశ మందిరంలో జరిగిన ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవ అవగాహన కార్యక్రమంలో ముఖ్య అతిధిగా జిల్లా హెచ్ఐవి అండ్ ఎయిడ్స్ నియంత్రణ ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాస్ హజరై ఆయన మాట్లాడుతూ హెచ్ఐవి ప్రతిస్పందన రూపొందిచడంలో కమ్యూనిటీ లు చూపిన కీలకమైన ప్రభావాన్ని గుర్తించడానికి ప్రపంచ ఆరోగ్య సంస్థ ఈ సంవత్సరం లెట్ కమ్యూనిటీస్ లీడ్ అనే థీమ్ రూపొందించడం జరిగిందని, అన్నారు....హ్యూమన్ ఇమ్యునో డెఫిషియన్సీ వైరస్ (హెచ్ఐవి) వల్ల కలిగే ఎయిడ్స్ (అక్వైర్డ్ ఇమ్యూన్ డేఫిషియన్సీ సింఢ్రోమ్) గురించి అవగాహన కలిగించడానికి ప్రతి సంవత్సరం డిసెంబర్ 01వ తేదీన ప్రపంచ వ్యాప్తంగా ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం పాటిస్తారు. ఈరోజు ప్రపంచ సంఘీభావానికి ఒక అవకాశం, ఎందుకంటే ప్రజలు హెచ్ఐవి తో జీవిస్తున్న వారికి మద్దతు ఇవ్వడానికి వైరస్ తో జీవించేవారు ఎదుర్కొంటున్న విస్తృతమైన కళంకం, వివక్ష వంటి కీలకమైన అంశాల గురించి అవగాహన పెంపొందించుకోవడానికి, కొత్త ఇన్ఫెక్షన్లను నివారించడంలో విశేష ప్రయత్నాల కోసం అవకాశం కల్పిస్తుందని తెలిపారు గతంలో హెచ్ఐవి ని సోకిన వ్యక్తుల్లో 80 శాతం మరణాలు సంభవించేవని, ప్రస్తుతం ఆ మరణాలు 30 శాతానికి తగ్గించబడినవని, హెచ్ఐవి సోకినప్పటికినీ జీవన విధానంలో మార్పుల వల్ల, ఒక దీర్ఘకాల వ్యాధిగాను, నిర్వహించే దిగిన వ్యాధిగాను రూపొందిందని నిరంతర పరీక్షలు, చికిత్స ద్వారా వ్యక్తి ఆయు ప్రమానం పెంపొందుతుందని తెలిపారు. వ్యాధి లక్షణాలను ప్రజల్లో విస్తృత ప్రచారం చేయడం వల్ల వ్యాధిని అరికట్టడంతో పాటు ప్రాథమిక దశలోనే గుర్తించడం, స్వీయ పరీక్ష విధానాల గూర్చి తెలపడం వల్ల వ్యాధి సోకడానికి అవకాశం ఉన్న వ్యక్తులకు ఈ పరీక్షలు ఎంతగానో తోడ్పడుతావని, స్వచ్ఛంద సేవా సంస్థలు, ఆరోగ్య కార్యకర్తలు ఇందులో ప్రధాన పాత్ర పోషిస్తావని తెలిపారు..ఆనంతరం ఎ.ఆర్.టి వైద్యాధికారి డాక్టర్ శ్రీవాణి వ్యాధి నియంత్రణ, హెచ్ఐవి సోకిన వారికి అందిస్తున్న సేవల గూర్చి వివరించారు..ఆనంతరం జిల్లా అసంక్రమిత వ్యాధుల నియంత్రణ ప్రోగ్రాం అధికారి ఎండి సమీయుద్దీన్ మాట్లాడుతూ హెచ్ఐవి నియంత్రణలో తమ బాధ్యతను సమర్ధవంతంగా నిర్వహిస్తామని ప్రతిజ్ఞ పూనాలని తెలిపారు.

జాతీయ ఆరోగ్య మిషన్ ప్రాజెక్టు జిల్లా అధికారి స్వామి మాట్లాడుతూ వ్యాధికి సంబంధించిన విషయ పరిజ్ఞానాన్ని హై రిస్క్ వారికి అవగాహన కల్పించడంలో సఫలీకృతమయ్యామని ఇప్పుడు సాధారణ ప్రజలకు కూడా అవగాహన కల్పించి ప్రవర్తన మార్పులు తీసుకువచ్చి వ్యాధి వ్యాప్తిని నియంత్రించవచ్చునని తెలిపారు..ఈ సందర్భంగా హెచ్ఐవి ఎయిడ్స్ నియంత్రణ లో విశేషంగా కృషి చేసిన ఎయిడ్స్ నియంత్రణ సిబ్బందికి ప్రశంస పత్రాలు, షీల్డ్స్ అందజేశారు..ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీ పరీక్షల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులను సరిగా చికిత్స తీసుకుంటున్న హెచ్ఐవి వ్యాధిగ్రస్తులకు ప్రోత్సాహక బహుమతులు అందించారు ఈ కార్యక్రమంలో జిల్లా మాత శిశు ఆరోగ్య ప్రోగ్రాం అధికారి డాక్టర్ జైపాల్ రెడ్డి, ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రసూన, నర్సింగ్ కళాశాల అధ్యాపకులు, వైద్య విస్తరణ అధికారులు, ఆరోగ్య పర్యవేక్షకులు, ఆరోగ్య విద్యా బోధకులు, ఆర్ ఎన్ టి పి సి సిబ్బంది, ఆశా కార్యకర్తలు, వివిధ స్వచ్ఛంద, సేవ సంస్థల ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు

## మా హక్కు ప్రకారమే సాగర్ నీళ్లు విడుదల

**- మంత్రి అంబటి రాంబాబు**

**అమరావతి** గురువారం నాడు నాగార్జున డ్యామ్ లో 13వ గేటు వరకు స్వాదీనం చేసుకున్నాం. దాని పై చాలా మంది చాలా రకాలుగా మాట్లాడుతున్నారు. తెలంగాణ లో ఒక పార్టీకి అనుకులంగా, ఉద్దేశపూర్వకంగా నిన్న గొడవ సృష్టించారని అంటున్నారని ఏపీ ఇరిగేషన్ శాఖ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. తెలంగాణ ఎన్నికల వేళ కావాలనే జగన్ ఇదంతా చేయించారని కొంతమంది ఆరోపణలు చేస్తున్నారు. నిన్న మేము చేసింది న్యాయమైనది.. ధర్మమైనది. రాష్ట్ర విభజన సమయంలో కృష్ణనది నీటి పంపకాలు చేసింది. కృష్ణనది నీటి పంపకాల విషయంలో కృష్ణా రివర్ బోర్డు కి అప్పగించమని కేంద్రం కోరిన తెలంగాణ ప్రభుత్వం ఒప్పుకోలేదు. నిన్న కిషన్ రెడ్డి కూడా ఇదే విషయాన్ని చెప్పారు. తెలంగాణ ప్రజలకు కూడా నిన్నజరిగిన దాంట్లో వాస్తవాలు తెలుసుకోవాలి. చట్టపరంగా ఏపీ పరిధిలో ఉండాల్సిన 13వ గేట్ నిర్వాహణ తెలంగాణ తీసుకుంది. తెలంగాణ ప్రభుత్వం ఏపీ భూభాగంలో చెక్ పోస్ట్ లు పెట్టింది. దీనికి కారణం చంద్రబాబు ప్రభుత్వం హయాంలో తీసుకున్న నిర్ణయాలే. ఏపీ భూభాగంలో ఉన్న ప్రాంతంలోకీ మాత్రేమే వెళ్ళాం. సాగర్ నీటి విడుదల కు తెలంగాణ ప్రభుత్వం అనుమతి తీసుకోవాలా?. తెలంగాణ దయతో ఏపీ లో రైతులకు నీళ్లు ఇవ్వాలా?. విభజన చట్టంలో ఏపీ కి కేటాయించి భూభాగంలోకి మాత్రేమే ఏపీ పోలీసులు వెళ్ళారు.. అది తప్పు అనే చెప్పే హక్కు ఎవరికి లేదని అయన అన్నారు. ఏపీ కి కేటాయించి 66శాతం నీటిని మాత్రమే మేము ఉపయోగించుకుంటున్నాం. మా హక్కుల్లో వేలు పెట్టడానికి తెలంగాణ ప్రయత్నిస్తుంది. సాగర్ నీటి విషయంలో చంద్రబాబు ఫెయిల్ అయ్యారు. ఇప్పుడు జగన్ తీసుకున్న నిర్ణయాలతో మన హక్కులు మనం సాదించుకున్నాం. ఎవరితో మా గొడవలు లేవు. మా హక్కు ప్రకారమే నిన్న నీళ్లు విడుదల చేసాం. మా వ్యూహం ప్రకారమే సరైన సమయంలో డ్యామ్ పై మన హక్కులు సాధించుకున్నామని మంత్రి అన్నారు. ఏపీ హక్కుల సాధించినందుకు అందరూ అభినందించాలి. ఎన్నికల కోసం చేయాల్సిన అవసరం మాకు లేదు. ఏపీ పోలీసుల మీద కేస్ పెట్టడం అన్యాయమైన చర్య. మా హక్కు ప్రకారమే నీళ్లు విడుదల చేసుకున్నాం. తెలంగాణ ఎన్నికల్లో చంద్రబాబు కుల సంఘాలు కాంగ్రెస్ కు మద్దతు ఇచ్చాయి. చంద్రబాబు అతర్గతంగా ఎవరికి మద్దతు ఇచ్చారు తెలంగాణ ప్రజలకు తెలుసు. తెలంగాణలో మా పార్టీ పోటీ చేయలేదు. తెలంగాణ ఎన్నికలతో మాకు ఎలాంటి సంబంధం లేదు.అక్కడ ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా మాకు ఎలాంటి ఇబ్బంది లేదని అయన అన్నారు.

## గనుల యజమానులనుంచి టీడీపీకి మామూళ్లు

**నెల్లూరు** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా గతంలో ఎన్నడూ లేని విధంగా క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఆడుదాం. ఆంధ్ర. పేరుతో క్రీడా పోటీలను నిర్వహిస్తున్నామని మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి అన్నారు. క్రీడాకారులను ప్రతిభను గుర్తించి.. వారిలో ఉత్తేజాన్ని కలిగించేందుకు ఇవి దోహదం చేస్తాయి. క్రీడలకు సంబంధించి ఇది ఒక మహా యజ్ఞం లాంటిది. కొందరు ఆడే వాళ్ళు ఉంటారు.. కొందరు క్రీడలను చూసి ఉత్తేజాం పొందే వారు ఉంటారు. ఇంత చక్కటి అవకాశాన్ని ముఖ్యమంత్రి జగన్ కల్పించారు. ఐదు క్రీడలను ఆడుదాం.. ఆంధ్ర.. కింద నిర్వహిస్తున్నాం. గ్రామ.. మండల.. నియోజకవర్గ ..జిల్లా. స్థాయిలో ఈ పోటీలు ఉంటాయి. అనంతరం రాష్ట్రస్థాయి పోటీల ను నిర్వహిస్తాం. ఈనెల 15 నుంచి ఫిబ్రవరి 3 వరకూ కొనసాగుతాయని అన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలు విచేతలకు ముఖ్యమంత్రి జగన్ బహుమతులు అందజేస్తారు. ఆడుదాం.. ఆంధ్ర.. కోసం గ్రామీణ యువత ఎంతో ఉత్సాహంగా ఎదురు చూస్తోంది. అందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలి. ఎగ్జిట్ పోల్స్ అనేవి అభిప్రాయ సేకరణకు పనికి వస్తుందే తప్ప... పూర్తి ఫలితాలకు కొలమానం కాదు. కొంత మేర మాత్రమే అభిప్రాయం వస్తుంది. జిల్లాల్లో తెల్ల రాయి అక్రమ రవాణా పై టిడిపి నేత సోమిరెడ్డి హడావిడి చేస్తున్నారు. అక్రమాన్ని అడ్డుకుంటామని చెప్పారు. మైన్ యజమానులు కలసిన తరువాత దాని గురించి మాట్లాడటం లేదు. గనుల యజమానుల నుంచి మామూళ్లు తీసుకున్నారు. 14 మందికి వాటా ఇవ్వాలని డిమాండ్ చేశారు. వీరితో ఒప్పందం కుదరడంతో ఇప్పుడు సిలికా పై పడ్డారు. ఈ విషయం పై తిరుపతి కలెక్టర్ ను కూడా కలిశారు. అక్కడా ఒప్పందం కుదిరిందేమో..అందుకే ఆ విషయాన్ని కూడా మళ్లీ మాట్లాడటం లేదు. కిరాయికి రాజకీయాలు చేస్తున్నారు. బెదిరింపులు..బ్లాక్ మెయిల్ లు ఆయనకు అలవాటే నని విమర్శించారు.

## ఎయిడ్స్ రహిత సమాజ నిర్మాణానికి కృషి చేద్దాము



**కర్నూలు :** ఎయిడ్స్ రహిత సమాజ నిర్మాణానికి కృషి చేద్దామని మేయర్ బి.వై. రామయ్య పిలుపునిచ్చారు.ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా వైద్య ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ విభాగము కర్నూలు ఆధ్వర్యంలో కలెక్టరేట్ కార్యాలయం నుండి రాజ్ విహార్ వరకు ఎయిడ్స్ పై అవగాహన ర్యాలీని మేయర్ బి.వై. రామయ్య జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ బి.వై. రామయ్య మాట్లాడుతూ ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా ఎయిడ్స్ పై అవగాహన ర్యాలీని నిర్వహించుకోవడం జరిగిందని అన్నారు.ఎయిడ్స్ రహిత సమాజ నిర్మాణానికి కృషిచేయాల న్నారు.ఎయిడ్స్ వ్యాధి పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని, అవగాహన లేని కారణంతో కొంతమంది ఎయిడ్స్ వ్యాధి బారిన పడుతున్నారని ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా ఎయిడ్స్ పై అవగాహన కల్పించేందుకు భాగస్వాములు కావాలని అందరి భాగస్వా మ్యంతోనే ఎయిడ్స్ వ్యాధి నివారణ సాధ్యమన్నారు. క్రమశిక్షణ కలిగి జీవనం సాగించినప్పుడే అందరూ ఆరోగ్యవంతంగా ఉంటారని తెలియచేశారు.ఏ ఒక్క హెచ్ఐవి బాధితుల పట్ల వివక్ష చూపరాదని సూచించారు. అందరి సహకారంతో ఎయిడ్స్ జీరో పర్సెంట్ నమోదయ్యేలా కృషి చేద్దాం అన్నారు.హెచ్ఐవి సోకిందంటే ఆత్మహత్యలకు పాల్పడకుండా జాగ్రత్తలు పాటిస్తే వ్యాధిని నివారించవచ్చని తెలియచేశారు. ప్రభుత్వ ఆస్పత్రుల ద్వారా అందించే మందులను క్రమం తప్పకుండా ఉపయోగిస్తే జీవిత కాలాన్ని గణనీయంగా పెంచుకోవచ్చని అన్నారు ఈ కార్యక్ర మంలో ఆఓడఊూ డా. రామ గిడ్డయ్య,అడిషనల్ ఆఓడఊూ భాస్కర్, డాక్టర్ మల్లికార్జున,జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ హైదర్ అలీ,స్పోర్ట్స్ అథారిటీ సీఈఓ రమణ,నేస్తమ్ డిస్ట్రిక్ట్ లెవెల్ పాజిటివ్ నెట్వర్క్ ప్రెసిడెంట్ సుధారాణి,ఎన్ సి సి విద్యార్థులు, నర్సింగ్ విద్యార్థులు, వివిధ కళాశాలల వి ద్యార్థిని విద్యార్థులు,స్వచ్ఛంద సంస్థలు,వైద్యశాఖ, లెప్రసీ శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు. నాగార్జునసాగర్ వివాదం

## జూబ్లీహిల్స్ స్కూల్ ముందు అయ్యప్ప స్వాముల ఆందోళన

**మేడ్చల్** మేడ్చల్ జిల్లా కీసర పోలీస్ స్టేషన్ పరిధి రాంపల్లి దాయర జూబ్లీహిల్స్ స్కూల్ ముందు అయ్యప్ప స్వాములు ఆందోళనకు దిగారు.

విద్యార్థి అయ్యప్ప స్వామి డ్రెస్సులు వస్తే యజమాన్యం అనుమతించలేదు. దాంతో . అయ్యప్ప స్వాములు పెద్ద ఎత్తున స్కూల్ ముందు చేరుకొని స్కూల్ గేట్లను కర్రలతో దాడి చేశారు. విద్యార్థిని అవమానపర్చినందుకు స్కూల్ యజమాన్యం క్షమాపణ చెప్పాలని లేని ఎడల పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని అన్నారు. స్కూల్ గేట్ ఎక్కిదుంకి స్కూల్ ఆవరణలో అయ్యప్ప స్వాములు బైటాయించి జైశ్రీరామ్ అంటూ ఆందోళన చేశారు.

## పక్కకు ఒరిగిపోయిన కంటైనర్ .. ట్రాఫిక్‌కు అంతరాయం

**రంగారెడ్డి** రంగారెడ్డి జిల్లా శంషాబాద్ పరిధిలోని గండిగూడ వద్ద హైదరాబాద్ బెంగళూరు జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం జరిగింది. భారీ ఐరన్ లోడ్ కంటైనర్ అదుపుతప్పి పక్కకు ఒరిగిపోయింది. కంటైనర్ లో నుండి ఐరన్ రాడ్లన్నీ రోడ్డుపై పడడంతో ఐదు కిలోమీటర్ల ట్రాఫిక్ నిలిచిపోయింది.పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని ట్రాఫిక్ ను క్లియర్ చేసారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న వైసీపీ నాయకులు జయరామిరెడ్డి ను పరామర్శించిన ఎమ్మెల్యే శ్రీదేవి



**తుగ్గలి** అనారోగ్య కారణంగా బాధపడుతున్న శభాష్ పురం గ్రామ వైసిపి నాయకులు పైఇంటి జయరామిరెడ్డి ను పత్తికొండ శాసనసభ్యురాలు కంగాటి శ్రీదేవి శుక్రవారం రోజున పరామర్శించారు.వైసీపీ నాయకులకు మరియు కార్యకర్తలకు వైసీపీ ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుందని తెలియజేశారు.అనంతరం జయరామిరెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యంగా ఉండాలని ఎమ్మెల్యే తెలియజేశారు.ఎమ్మెల్యే వెంట గ్రామ నాయకులు రాఘవరెడ్డి తదితర వైసిపి నాయకులు,కార్యకర్తలు ఉన్నారు.

## ముక్కంటి సేవలో గంటా శ్రీనివాసు



ప్రముఖ పుణ్యక్షేత్రంగా పేరుగాంచిన శ్రీకాళహస్తీశ్వరాలయంలో శుక్రవారం కుటుంబ సమేతంగా గంటా శ్రీనివాసు రాహుకేతు సర్ప దోష నివారణ పూజలు నిర్వహించుకున్నారు, ముందుగా వీరికి ఆలయ దక్షిణ గోపురం వద్ద స్వాగతం పలికిన బొజ్జల సుధీర్ రెడ్డి అనంతరం స్వామి అమ్మవార్ల దర్శనం ఏర్పాట్లు చేశారు. అనంతరం దక్షిణామూర్తి సన్నిధి వద్ద వేద పండితులచే ప్రత్యేక ఆశీర్వచనం స్వామి అమ్మవార్ల చిత్రపటం తీర్థప్రసాదాలు బొజ్జల సుధీర్ రెడ్డి గంటా శ్రీనివాసులు కు అందజేశారు

## పత్తికొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం

**పత్తికొండ** ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని పత్తికొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు పత్తికొండ పట్టణంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. కళాశాల నుండి అంబేద్కర్ సర్కిల్ మీదుగా పోలీస్ స్టేషన్ వరకు ర్యాలీ కొనసాగింది. ర్యాలీని ప్రారంభిస్తూ విద్యార్థులను ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపల్ డా. మాధురి మాట్లాడుతూ ఎయిడ్స్ చాలా ప్రమాదకరమైన వ్యాధి దీనిని నివారించగలమే గాని నిర్మూలించలేము అన్నారు.

ఎయిడ్స్ అంటు వ్యాధి కాదని అంటించుకునే వ్యాధి అని, సురక్షిత శృంగారం మరియు ఇతర వ్యక్తుల నుండి రక్తం తీసుకునేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకుంటే ఈ వ్యాధిని చాలా వరకు నివారించవచ్చు అన్నారు. ఎయిడ్స్ వ్యాధి గ్రస్తులను అవమానించకుండా సమాజానికి దూరంగా ఉంచకుండా మనలో ఒకరుగా చూసి వారికి తగిన ధైర్యాన్ని కలిగించి, నియమబద్ధమైన జీవితాన్ని అలవాటు చేసినప్పుడు వారు సుదీర్ఘకాలం జీవించే అవకాశం ఉందని అన్నారు. ఎయిడ్స్ వ్యాధిని అరికట్టడం ద్వారా ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించాలని ముఖ్యంగా యువత జాగ్రత్తగా ఉండాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ సింగంశెట్టి సోమశేఖర్, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డా.ఉస్మాన్ అహ్మద్ మరియు కళాశాల ఎన్ఎస్-ఎస్ వలీంటర్లు పాల్గొన్నారు.

## 2023-24 పీఎంఈజీపి, ఉద్యమ్ లక్ష్యాల మేరకు మంజూరు గ్రౌండింగ్ వేగవంతం చేయాలి



**తిరుపతి** పి.ఎం.ఈ.జి.పి రుణాలను, ఉద్యమ్ 2023-24 లక్ష్యాల మేరకు సకాలంలో మంజూరు, గ్రౌన్డింగ్ చేయాలని, పరిశ్రమలలో భద్రత ప్రమాణాలు నిబంధనల మేరకు అమలు చేయాలని, తదనుగుణంగా సంబంధిత అధికారులు తనిఖీలు చేయాలని జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణా రెడ్డి అన్నారు. శుక్రవారం ఉదయం స్థానిక కలెక్టరేట్ లో జిల్లా పరిశ్రమల ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ (డి.ఐ.ఈ.పి.సి). సమీక్షలో కలెక్టర్ మాట్లాడుతూ ప్రధాన మంత్రి ఉపాధి కార్యక్రమం (పి.ఎం.ఈ.జి.పి.) సమీక్షిస్తూ 2023-24 ఆర్థిక సంవత్సరానికి గాను లబ్దిదారుల నుండి అందిన దరఖాస్తులను పరిశీలిస్తే 268 యూనిట్ల లక్ష్యానికి గాను 558 యూనిట్లు మంజూరు చేయగా 346 గ్రౌండింగ్ అయ్యాయని మిగిలిన వాటి మంజూరు కొరకు తరిత గతిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అర్హత మేరకు సత్వరమే యూనిట్లు మంజూరు, పెండింగ్ దరఖాస్తుల గ్రౌన్డింగ్ చేయాలని, ఈ ఆర్థిక సంవత్సరం నిర్దేశించబడిన లక్ష్యాలను చేరుకునేలా ప్రణాళికా బద్ధంగా పనిచేయాలని సూచించారు. ఓూఓఇ జటఎజీఏ రెజిస్ట్రేషన్స్ ఒఆఓ, పీడీ,ఆఖీఆం మరియు పీడీ,మెప్మాలతో సమన్వయము చేసుకొని లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు. సింగిల్ డెస్క్ విధానంలో ఏప్రిల్ 2023 నుండి 550 పరిశ్రమలకు గాను 450 అనుమతులు ఇచ్చామని మరో 41 పరిశీలనలో ఉన్నాయని తెలిపారు. పరిశ్రమల పరిశీలన కమిటీకి అందిన మేరకు 23 పరిశ్రమలకు ప్రోత్సాహకాలు రూ. 1.43 కోట్లు అందించడానికి నేడు ఆమోదం తెలిపారు. పెట్టుబడి సబ్సిడీ 16, విద్యుత్ సబ్సిడీ 3, వడ్డీ రాయితీ 3, స్టాంప్ డ్యూటీ మినహాయింపు 1 యూనిట్లకు ఆమోదించారు. ఈ ఆర్థిక సంవత్సరం జూన్ 2023 నాటికి ఎగుమతులు రూ. 4947 కోట్లు గా ఉందని తెలిపారు. క్లస్టర్ అభివృద్ధి కార్యక్రమం ఏర్పేడు మండలం మధవమాల కింద వుడ్ కార్వింగ్ క్లస్టర్, కాపర్ వేజెల్స్ క్లస్టర్ ఎర్రమరెడ్డి పాలెం, రేణిగుంట మండలం, వెంకటగిరి శారీ ప్రింటింగ్ మరియు డైయింగ్ క్లస్టర్, నారాయణవనం పవర్ లూమ్ క్లస్టర్ ఏర్పాటుకు చేపట్టిన చర్యల పురోగతిపై సమీక్షించి వేగవంతం చేయాలని అన్నారు. ఈ సందర్భంగా అధికారులు వివరిస్తూ ప్రింటింగ్ క్లస్టర్ తిరుపతికి గాను రాష్ట్ర స్థాయి ఆమోదం పొంది ప్రతిపాదనలు కేంద్ర ప్రభుత్వానికి ఆమోదం కొరకు పంపారని తెలిపారు.

## స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద పోలీసులు భారీ భద్రత



**హైదరాబాద్ :** అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ముగిసింది. ఇక ఓట్ల లెక్కింపు మిగిలింది. పోలింగ్ కేంద్రాల నుంచి జిల్లా కేంద్రాల్లో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌లలో ఈవీఎం మెషిన్లను భద్రపరిచారు. దీంతో స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద పోలీసులు భారీ భద్రతను ఏర్పాటు చేశారు. ఈవీఎంలను భద్రపరిచిన గదుల వద్దకు ఎవరినీ అనుమతించడం లేదు. మూడు షిఫ్టుల్లో సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు. ఓట్ల లెక్కింపు ప్రారంభమయ్యే వరకు ఆ పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్ విధించారు.హైదరాబాద్ సహా అన్ని జిల్లా కేంద్రాల్లో ప్రభుత్వ కార్యాలయాలు, కాలేజీలు, గోదాముల్లో లెక్కింపు కేంద్రాలను ఏర్పాటు చేశారు.

## వైయస్సార్ జలకళ పథకం రైతులకు గొప్ప వరం...



**తుగ్గలి** రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రైతుల సంక్షేమం కొరకు ప్రవేశపెట్టిన వైఎస్సార్ జలకళ పథకం రైతులకు గొప్ప వరమని ఎమ్మెల్యే శ్రీదేవి తెలియజేశారు. శుక్రవారం రోజున మండల పరిధిలోని గల శభాష్ పురం గ్రామం నందు రైతు సుంకన్న పొలంలో వైయస్సార్ జలకళ బోరు ను ఎమ్మెల్యే ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శభాష్ పురం గ్రామపంచాయతీ నందు 103 మంది రైతులకు ఉచితంగా వైయస్సార్ జలకల ద్వారా బోర్లను వేయించినట్లు ఆమె తెలియజేశారు. అదేవిధంగా 35 మంది రైతులకు ఉచితంగా విద్యుత్ మోటార్లను పంపిణీ చేశారు.రైతుల సంక్షేమం కొరకు వైసిపి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని ఆమె తెలియజేశారు.తుగ్గలి మండలాన్ని కరువు మండలంగా తప్పకుండా ప్రకటిస్తామని ఆమె సభాముఖంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఏపీడి పద్మావతి,ఏపీఓ రామకృష్ణ,ఏఈ మహేశ్వర్ రెడ్డి, ఈసీ ప్రదీప్,సచివాలయాల మండల కన్వీనర్ హనుమంతు,గౌరవ సలహాదారులు రవి,ఫీల్డ్ అసిస్టెంట్ సందీప్,ఉపాధి సిబ్బంది మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## కబడ్డీ పోటీలో విజేతగా ఎమ్మిగనూరు గవర్నమెంట్ జూనియర్ గర్ల్స్ కాలెజ్



ఎమ్మిగనూరులో గత రెండు రోజులు గా రాయలసీమ పరిరక్షణ స్టూడెంట్ ఫెడరేషన్ (ఖీఖూఈ) రాయలసీమ యునైటెడ్ స్టూడెంట్ ఫెడరేషన్ (ఖీజూఈ) ఆధ్వర్యంలో కబడ్డీ పోటీలు నిర్వహించడం జరిగింది. ఈరోజు ఫైనల్ మ్యాచ్ సందర్భంగా ముఖ్య అతిధి గా ఎమ్ ఈ ఓ -2 మధుసూదన్ రాజు గారు పాల్గొని టాస్ వేసి క్రీడాకారులుని అభినందనలు తెలపడం జరిగింది,

అనంతరం వైష్ణవి జూనియర్ కాలేజీ వర్సెస్ గవర్నమెంట్ జూనియర్ కాలేజీ పోటీ పడగా ఇందులో గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ 30 పాయింట్స్ తేడా తో విజయం సాధించారు. అనంతరం విద్యార్థి సంఘం నాయకులు ఆఫ్రిది,రఘునాథ్ మాట్లాడతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని, అలాగేప్రతి సంవత్సరంవిద్యార్థుల్లో ఉన్నటువంటి నైపుణ్యాన్నివెలికి తీస్తామని వారు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘ నాయకులు నవీన్, మహేష్, చిన్న మనోహర్, పి ఈ టీ షాషా , లెక్చరర్స్ శ్రీనివాసులు, కృష్ణమూర్తి కాలేజీ విద్యార్థినులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## డిసెంబర్ 8న అంగన్వాడీ సమ్మెను జయప్రదం చేయండి



**ఎమ్మిగనూరు** అంగన్వాడీ సమస్యల పరిష్కారం కోసం డిసెంబర్ 8న అంగన్వాడీల సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బి రామాంజనేయులు , మండల కార్యదర్శి బి రాముడు, ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్టు కార్యదర్శి బి గోవర్ధనమ్మ పిలుపునిచ్చారు. గురువారం స్థానిక సుందరయ్య భవన్లో సెక్టార్ నాయకురాలు ఎస్ అరుణమ్మ అధ్యక్షతన సమావేశం నిర్వహించబడింది.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్ష నాయకుడిగా ఇచ్చిన హామీలను అమలు చేయాలని అంగన్వాడీలకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని, గ్రాటిటీ పెన్షన్ సాధనకై పోరాటం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ఓవైపు తమ సమస్యలపై అధికారులకు వినతి పత్రాల ద్వారా, వివిధ నిరసన కార్యక్రమాల ద్వారా ఆందోళన చేపట్టిన ఎటువంటి చర్యలు ఏమన్నారు. తప్పనిసరి పరిస్థితుల్లో డిసెంబర్ 8న పెడుతున్నట్టు తెలిపారు. ప్రతి అంగన్వాడీ కార్యకర్త సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమ్మెలో సిఐటియు తో పాటు ఏఐటియుసి ఐఎఫ్టియు సంఘాల్లో పని చేసే కార్యకర్తలు పాల్గొంటారు అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రేసమ్మ నాగలక్ష్మి శైలజ లక్ష్మీదేవి వెంకటేశ్వరమ్మ నాగలక్ష్మి మున్ని బండాలత మేరీ షమీం జీనత్ భాను సుజాత లతా రాణి నిర్మల శకుంతల తదితరులు పాల్గొన్నారు.

# కౌంటింగ్‌కు ఏర్పాట్లు పూర్తి

**వరంగల్** వరంగల్ తూర్పు, వరంగల్ పశ్చిమ, పరకాల, వర్ధన్నపేట, నర్సంపేట ఈ ఐదు నియోజకవర్గాలకు చెందిన ఈవీఎంలను ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణలో స్ట్రాంగ్ రూమ్స్ కు తరలించారు. ఈ నెల 3వ తేదీన ఎనుమాముల మార్కెట్ వద్ద కౌంటింగ్ కు ఏర్పాట్లు చేసారు. మహబూబాబాద్,డోర్నకల్ - మహబూబాబాద్ లోని సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాల ఆవరణ జనగామ,పాలకుర్తి, స్టేషన్ ఘన్పూర్- జనగామలోని విద్యాభారతి ఇంజనీరింగ్ కాలజీ ములుగు - కలెక్టర్ కార్యాలయం, జయశంకర్ భూపాలపల్లి జిల్లా - అంబేద్కర్ స్టేడియం వద్ద కౌంటింగ్ కు ఏర్పాట్లు చేసారు.

## ఎయిర్ పోర్టు డైరెక్టర్ పై ఎంపి నాని మండిపాటు



**గన్నవరం** చంద్రబాబుకు స్వాగతం పలికేందుకు టీడీపీ శ్రేణులు గన్నవరం విమానాశ్రయం కు భారీగా చేరుకున్నారు. చంద్రబాబు కు స్వాగతం పలికేందుకు విమానాశ్రయం లోపలికి వెళ్తున్న ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధను పోలీసులు అడ్డుకున్నారు. దీన్ని గమనించిన ఎంపి కేశినేని నాని ఎయిర్పోర్ట్ డైరెక్టర్ కు ఫోన్ చేసి గట్టిగా అడిగారు. చంద్రబాబు కి స్వాగతం పలికేందుకు లోపలికి వెళ్లడానికి చిన్న లిస్టును ఎందుకు అప్రూవల్ చేయలేదు అని ప్రశ్నించారు. ఎయిర్పోర్ట్ డైరెక్టర్ నీ మీరు ఒకసారి ఇక్కడికి రండి అంటూ ఆగ్రహం వ్యక్తం చేసారు.

## యువతిని వేధించవద్దన్నందుకు కత్తిపోట్లు

**బాలనగర్** బాలనగర్ పియస్ పరిధి లో కత్తి పోట్ల ఉదంతం కలకలం రేపింది. గురువారం అర్ధరాత్రి భార్యపిల్లలతో నర్సాపూర్ చౌరస్తాలో బస్సు కోసం వేసి చూస్తున్న వ్యక్తి పై యువకుడు కత్తితో దాడి చేసాడు. యువతున్ని వేధిస్తున్న నిందితుడిని మందలించిండమే బాధితుడు చేసిన పాపం. బాధితుడు వెంకటరామిరెడ్డి (48) మహబూబ్ నగర్ లో ఓటు హక్కు ను వినియోగించుకొని తిరిగి వస్తూన్నుడు కత్తి పోట్లు కు గురైయాడు. తీవ్రగాయాలపాలైన బాధితుడిని ఆసుపత్రికి తరలించారు. నిందితుడు అర్జున్ సింగ్ (30) ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

## ఆడుదాం ఆట పోటీలను ఆడిద్దాం

**కౌతాళం** మండలంలో ఆడుదాం ఆంధ్ర రాష్ట్రంలోని క్రీడాకారులను ప్రోత్సహించడానికి రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన ఆడుదాం ఆంధ్ర టోర్నమెంట్లో సచివాలయ స్థాయి లో క్రికెట్, వాలీబాల్, షటిల్ బ్యాడ్మింటన్, కబడ్డీ, ఖో ఖో మొదలైన ఐదు గేమ్స్ లో పాల్గొనదలచిన యువతి యువకులను రిజిస్ట్రేషన్ చేయించవలసినదిగా సచివాలయ సిబ్బంది వాలంటీర్లకు ఎంపీడీఓ సుబ్బరాజు పేర్కొన్నారు. శుక్రవారం మండల కార్యాలయంలో ఆడుదాం టోర్నమెంట్ కార్యక్రమం సమావేశం జరిగింది ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా మండల నాయకులు ప్రహ్లాద చారి,ఎంపీపీ అమారేశప్ప మండల కు ఆప్షన్ నెంబర్ మాబుసబ్ స్పెషల్ జిల్లా అధికారి




ఆచార్యులు ఎంఈఓ శోభారాణి హాజరయ్యారు. అటపోటిల కోచ్ రాజశేఖర్ మాట్లాడుతు సచివాలయాలను సందర్శించి 15 సంవత్సరాల పైబడిన ఔత్సాహిక క్రీడాకారులను ప్రోత్సహించి వారి ప్రతిభను వెలికి తీసే విధంగా గ్రామాలలో విస్తృతంగా అవగాహన కల్పించి ఎక్కువమంది తమ పేర్లను నమోదు చేసుకునే విధంగా సచివాలయ సిబ్బంది మరియు వాలంటీర్లు కృషి చేయాలని తెలిపారు. సచివాలయ స్థాయిలో ఈ క్రీడలను పర్యవేక్షించనున్న ప్రత్యేక అధికారుల మరియు వ్యాయామ ఉపాధ్యాయుల సమన్వయంతో ఈ పోటీల నిర్వహణ జరుగుతుందని తెలిపారు. సచివాలయ స్థాయిలో గెలుపొందిన వారిని మండల స్థాయికి ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. గ్రామాలలో ఉన్న ప్రజా ప్రతినిధులను, క్రీడల పట్ల ఆసక్తి ఉన్న వారిని భాగస్వాములను చేసి సచివాలయ పరిధిలో డిసెంబర్ నెల 15వ తేదీ నుండి నిర్వహించనున్న క్రీడా పోటీలను విజయవంతంగా నిర్వహించాలని సూచించారు.

## రూ. 2 కోట్లు చీటీల సొమ్ముతో మహిళ పరార్

**శ్రీకాకుళం** టెక్కలికి చెందిన రఘుపాత్రుని సబితాదేవి, ప్రసాదరావు 20 ఏళ్లుగా రోటరీ నగర్లో చిట్టీల వ్యాపారం చేస్తున్నారు. మొదట్లో బాగానే చెల్లింపులు చేసినా తర్వాత అలస్యం చేశారు. ఈ క్రమంలో నవంబరు 21న0ఎఇంటికి తాళం వేసి పరారయ్యారు.

తమకు రూ.2 కోట్ల వరకు రావాల్సి ఉందని 141 మంది బాధితులు గురువారం రాత్రి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆస్తులు కూడా అమ్మేసి వెళ్లిపోయారని వాపోయారు. ఎస్సై రామకృష్ణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఎమ్మెల్సీ, పోలీసులకు వాగ్వాదం

**తిరుపతి** తిరుపతిలో చంద్రబాబు పర్యటిస్తున్న సమయంలో పలువురు నేతలు కలిసేందుకు వచ్చారు.ఈ క్రమంలో ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ ను అనుమతించకపోవడంతో పోలీసుల తీరుపై అసహనం వ్యక్తం చేశారు.ఈ క్రమంలో డీఎస్పీ భాస్కర్ రెడ్డి, సీఐ చంద్ర శేఖర్ ఎమ్మెల్సీని దూషించారంటూ వాగ్వాదానికి దిగారు.దీంతో ఎమ్మెల్సీకి పోలీసుల మద్య వాగ్వాదం చోటు చేసుకుంది.

## దళితులను మోసగిస్తున్న సీఎం జగన్

**గుంటూరు** టిడిపి నేత, మాజీ మంత్రి నక్కా ఆనందబాబు సిఎం జగన్ పై మండిపడ్డారు. దళితులను జగన్ మోసగిస్తున్నారని చెప్పారు. దళితుల పథకాలనే కాకుండా వారి హక్కులను కూడా హరిస్తున్నారని అన్నారు.

పలు పాఠశాలలను జగన్ రద్దు చేశారని విమర్శించారు. స్కూళ్లను మూసివేయడం, రీయింబర్స్ మెంట్ రద్దుతో దళితులు నష్టపోతున్నారని చెప్పారు.జగన్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి దళితుల కోసం ఒక్క పథకాన్ని కూడా ప్రవేశపెట్టలేదని అన్నారు. దళితుల కోసం ఏం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. వైఎస్ఆర్సిపి పాలనలో దళితులపై దాడులు

# 70 శాతం ఓటింగ్ నమోదు

**- మునుగోడు 91.5 శాతం, యాకుత్ పూర్లో 39.6 శాతం**

**హైదరాబాద్ :** తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసిందని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వికాస్ రాజ్ తెలిపారు. గురువారం జరిగిన పోలింగ్ కు సంబంధించి శుక్రవారం హైదరాబాద్ లోని మీడియాసమావేశంలో వివరాలు వెల్లడించారు. రాష్ట్రంలో మొత్తం 70.74 శాతం పోలింగ్ నమోదైందని, 2018 (73.37%)తో పోలిస్తే ఇది 3 శాతం తక్కువని పేర్కొన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో అత్యధికంగా90.03 శాతం, హైదరాబాద్ లో అత్యల్పంగా 46.56 శాతం పోలింగ్ నమోదైనట్లు చెప్పారు. నియోజకవర్గాల వారీగా చూస్తే మునుగోడులో అత్యధికంగా 91.5 శాతం, యాకుత్ పురాలో 39.6 శాతం పోలింగ్నమోదైందని వివరించారు. చాలా చోట్ల రాత్రి 9:30 వరకూ ఓటింగ్ ప్రక్రియ సాగినట్లు వివరించారు. డిసెంబర్ 3న జరగబోయే ఓట్ల లెక్కింపు ప్రక్రియ కోసం జిల్లా కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు చేశామని వికాస్ రాజ్వెల్లడించారు. మొత్తం 49 కౌంటింగ్ కేంద్రాలను సిద్ధం చేశామని వివరించారు. ఆదివారం ఉదయం 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్ ఓట్లను లెక్కిస్తారని, ఉదయం 8:30 గంటల నుంచి ఈవీఎంల్లో ఓట్ల లెక్కింపుప్రారంభం అవుతుందని చెప్పారు. 'రాష్ట్రంలోని 79 నియోజకవర్గాల్లో 75 శాతానికి పైగా పోలింగ్ జరిగింది. ఓట్ ఫ్రం హోం మంచి ఫలితాన్ని ఇచ్చింది. తెలంగాణలో ఎక్కడా రీపోలింగ్ కు అవకాశమే లేదు.' అనిసీఈవో వికాస్ రాజ్ స్పష్టం చేశారు. ఈ ఎన్నికల్లో 1.80 లక్షల మంది పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకున్నారని, 80 ఏళ్లు పైబడిన వారికి ఓట్ ఫ్రం హోం అవకాశం ఇచ్చామని వివరించారు. ఎన్నికల కోసం 2లక్షల కంటే ఎక్కువ మంది సిబ్బంది కష్టపడ్డారని చెప్పారు. రాష్ట్రంలో పురుష ఓటర్ల కంటే మహిళా ఓటర్లే ఎక్కువగా ఉన్నారని తెలిపారు. 18 - 19 ఏళ్ల మధ్య వయస్సు ఉన్న ఓటర్లు 3.06 శాతం ఉన్నట్లుపేర్కొన్నారు.

## సంబరాలకు సిద్ధంగా ఉండండి

**హైదరాబాద్ :** తెలంగాణలో మళ్లీ అధికారంపై సీఎం కేసీఆర్ ధీమా వ్యక్తం చేసినట్లు ఆ పార్టీ వర్గాల ద్వారా తెలిసింది. హ్యాట్రిక్ కొడతామని ప్రస్తుత ఎమ్మెల్యేలు, మంత్రులకు సీఎం భరోసా ఇచ్చారట. ప్రగతిభవన్లో కేసీఆర్నిదాదాపు 25మంది నేతలు కలిశారు. పోలింగ్ సరళి, గెలుపు అవకాశాలపై ఆయనతో చర్చించారు. ఈ సందర్భంగా ఎగ్జిట్పోల్స్ ఫలితాలను కేసీఆర్ కొట్టిపారేసినట్లు సమాచారం. ఆగంకావద్దు.. పరేషాన్అవ్వొద్దు అంటూ కేసీఆర్ నేతలకు సూచించారట. రెండు రోజులు నిమ్మలంగా ఉండండి.. ఎగ్జాక్ట్ పోల్స్ కళ్లముందు ఉంటాయని సీఎం వ్యాఖ్యానించారట. ఇక మూడో తేదిన సంబరాలు చేసుకుందామనినాయకులకు కేసీఆర్ చెప్పినట్లు తెలిసింది. ఈ క్రమంలోనే ప్రగతిభవన్ నుంచి వెళ్తూ విక్టరీ సింబల్ చూపించారు పలువురు బీఆర్ఎస్ నేతలు.మరోవైపు చాలాకాలం తర్వాత నిన్న రాత్రి మంచిగానిద్రపోయానన్నారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. ఎగ్జిట్పోల్స్ ఫలితాలు అతిశయోక్తిగా ఉన్నాయన్న కేటీఆర్.. కౌంటింగ్లో బీఆర్ఎస్కు మంచి ఫలితాలు వస్తాయని స్పష్టం చేశారు. ఈ మేరకుసోషల్మీడియా ఫ్లాట్ఫామ్ ఎక్స్లో పోస్ట్ చేశారు.కాగా ఇప్పటివరకు అందిన వివరాల మేరకు రాష్ట్రంలో 70.79% పోలింగ్ నమోదైందని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వికాస్రాజ్ తెలిపారు. డిసెంబర్ 3నజరిగే ఓట్ల లెక్కింపు కోసం ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.

ఓట్ ఫ్రం హోమ్కు మంచి రెస్పాన్స్ వచ్చిందన్నారు. రాష్ట్రంలో రీపోలింగ్కు అవకాశం లేదని చెప్పారు. ప్రస్తుతం ఉన్న వివరాల మేరకురాష్ట్రంలో అత్యధికంగా యాదాద్రి భువనగిరి జిల్లాలో 90.03%, అత్యల్పంగా హైదరాబాద్లో 46.56% పోలింగ్ నమోదైందని వికాస్రాజ్ వెల్లడించారు. రాష్ట్ర వ్యాప్తంగా 49 కౌంటింగ్ కేంద్రాలు ఏర్పాటుచేశామన్నారు. హైదరాబాద్లో 14 చోట్ల కౌంటింగ్ జరుగుతుందని.. ఉదయం ఎనిమిది గంటలకు పోస్టల్ ఓట్ల కౌంటింగ్.. ఎనిమిదిన్నర నుంచి ఈవీఎం ఓట్ల లెక్కింపు ఉంటుందన్నారు.

## భారీ విజయం కోసం భట్టి హోమం

**ఖమ్మం :** ఎన్టీఆర్ జిల్లా తిరువూరు అష్టలక్ష్మి దేవాలయంలో తెలంగాణ రాష్ట్రంలో జరిగిన ఎన్నికల్లో మధిర నియోజకవర్గ ఎమ్మెల్యేగా భట్టి విక్రమార్క భారీ మెజారిటీతో విజయం సాధించాలని కోరుతూ తిరువూరుకాంగ్రెస్ పార్టీ నాయకులు ఆధ్వర్యంలో అష్టలక్ష్మి దేవాలయంలో హోమం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే భట్టి విక్రమార్క భార్య నందిని హాజరయ్యి హోమంలో కూర్చొని భట్టి విక్రమార్కవిజయాన్ని కాంక్షిస్తూ పూజలు చేశారు. తిరువూరు కాంగ్రెస్ పార్టీ నాయకులు భట్టి విక్రమార్క భార్య నందినిని ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో భట్టి విక్రమార్క భార్య నందిని మాట్లాడుతూ.. నిన్నతెలంగాణలో జరిగిన ఎన్నికలు చాలా ప్రత్యేకమైనవని ఎందుకంటే ప్రజల మధ్య, దొరలకు మధ్య జరిగిన ఎన్నికలని వెల్లడించారు. బీఆర్ఎస్ ప్రభుత్వంతో పది సంవత్సరాలుగా ప్రజలు చాలా ఇబ్బందులుపడ్డారని, అది చూసి భట్టి విక్రమార్క ఆదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు 1400 కిలోమీటర్లు పాదయాత్ర చేసి ప్రజలకు నేనున్నాను అంటూ భరోసా కల్పించి, ధైర్యాన్ని ఇచ్చారన్నారు.

ఆ ధైర్యంతోనే ప్రజలలోపెద్ద మార్పు వచ్చిందన్నారు. మన బాధలను తీర్చడానికి మనకి ఒక నాయకుడు వున్నాడు అని ప్రజలకు భరోసా కల్పించారు భట్టి విక్రమార్క అని ఆయన భార్య నందిని తెలిపారు.పాదయాత్ర చేసినసమయంలో ప్రజలకు వచ్చిన కొన్ని సమస్యలు భట్టి విక్రమార్కకి చెప్పుకున్నారని ఆమె తెలిపారు. ఆ సమస్యల పరిష్కారం నుంచి వచ్చిందే మా ఆరు గ్యారంటీల కార్డు అది ప్రజలలోకి పూర్తిగా వెళ్లి ప్రజలలోమార్పు వచ్చింది.. అందుకనే కాంగ్రెస్ పార్టీ గెలవబోతుందని భట్టి విక్రమార్క సతీమణి నందిని పేర్కొన్నారు

## 4న కేబినెట్ మీటింగ్

**హైదరాబాద్ :** ఈ నెల 4న తెలంగాణ కేబినెట్ సమావేశం కానుంది. కేసీఆర్ అధ్యక్షతన రాష్ట్ర సచివాలయంలో మధ్యాహ్నం 2 గంటలకు భేటీ కానున్నారు. ఈనెల 3న (ఆదివారం) ఎన్నికల ఫలితాలు రానుండగా.. మంత్రివర్గ భేటీ ఏర్పాటు చేశారు. ఫలితాలు వెలువడే మరుసటి రోజే ఈ సమావేశం నిర్వహిస్తుండటంతో భేటీపై ఆసక్తి నెలకొంది. అయితే ఈ సమావేశంలో ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటారనేది ఇప్పుడు సర్వత్రాఉత్కంఠ నెలకొంది.

## గందరగోళం... అంతా అయోమయం

**హైదరాబాద్ :** దు రాష్ట్రాల ఎన్నికల పోలింగ్ ముగిసింది. ఎగ్జిట్ పోల్స్ వచ్చాయి. జాతీయ మీడియా చానళ్లతో పాటు తెలంగాణ ఫలితాలపై ఇప్పటి వరకూ వినని, చూడని కంపెనీలు కూడా ఫలితాలను ప్రకటించాయి. ఈఎగ్జిట్ పోల్స్ లో బిన్నమైన ఫలితాలు రావడం అందర్నీ ఆశ్చర్య పరుస్తోంది. ఒక్క తెలంగాణలోనే కాదు.. దాదాపుగా అన్ని రాష్ట్రాల్లోనూ ఇదే పరిస్థితి. మధ్యప్రదేశ్, రాజస్తాన్, చత్తీస్ ఘడ్లలో గెలుపుఎవరిదన్న దానిపై ప్రతిష్టాత్మక సంస్థలు సైతం భిన్నమైన ఫలితాలను ప్రకటించాయి. దీంతో మూడో తేదీన కౌంటింగ్ లో వచ్చే ఫలితాలు ఊహించని షాక్ ఇవ్వడం ఖాయంగా కనిపిస్తోంది.

మధ్యప్రదేశ్ లోకాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని చాలా కాలంగా సర్వేలు చెబుతూ వస్తున్నాయి. ఎగ్జిట్ పోల్స్ లోనూ అదే చెప్పారు. కానీ రెండు, మూడు ప్రముఖ సంస్థల ఎగ్జిట్ పోల్స్ లో మాత్రం బీజేపీకి భారీ మెజార్టీ వస్తుందనిఅంచనా వేశాయి. ఇదే చాలా మందిని ఆశ్చర్య పరుస్తోంది. గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సాధారణ మెజార్టీ సాధించినప్పటికీ.. జ్యోతిరాదిత్య సింధియా పార్టీ మారిపోవడంతో ప్రభుత్వం కుప్పకూలింది. బీజేపీనే.. మళ్లీ శివరాజ్ సింగ్ చౌహానే సీఎం అయ్యారు. కానీ ఆయన పాలనపై చాలా వ్యతిరేకత ఉందని ప్రచారం జరుగుతోంది. ఇలాంటి సమయంలో.. గతంలో కూడా ఎన్నడూ లేనంత మెజార్టీ బీజేపీకి రావొచ్చనిఅంచనా వేస్తున్నాయి. కొన్ని సంస్థలు కాంగ్రెస్ పార్టీ గెలుపునే అంచనా వేస్తున్నయి. అందుకే మధ్యప్రదేశ్ కౌంటింగ్ సంచలనంగా మారడం ఖాయంగా కనిపిస్తోంది. రాజస్థాన్ లో ఏ ఒక్క ప్రభుత్వాన్ని రెండోసారి ఎన్నుకున్న సందర్భంగా గత ముప్పై ఏళ్లలో లేదు. పైగా కాంగ్రెస్ పార్టీలో సచిన్ పైలట్, గెహ్లాత్ మధ్య ఉన్న ఆధిపత్య పోరాటంతో కాంగ్రెస్ పార్టీ నానా తిప్పలు పడుతోంది. అందుకే పోలింగ్ కు ముందుసర్వేల్లో కాంగ్రెస్ పార్టీ ఓడిపోతుందని అంచనాలు వచ్చాయి. రాహల్ గాంధీ కూడా ఆశలు పెట్టుకోలేదు. ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో తాము గెలుస్తామని ఆ ఒక్క రాష్ట్రం గురించే చెప్పలేదు. కానీ గట్టి పోటీఇస్తున్నామని మాత్రం చెప్పుకొచ్చారు. అయితే రాజస్థాన్ లో కాంగ్రెస్కు ఎడ్జ్ ఉందని కొన్ని ఎగ్జిట్ పోల్స్ వెల్లడించాయి. దీంతో భిన్నమైన ఫలితాలను ఇచ్చినట్లయింది. తెలంగాణలో దాదాపుగా అన్నిప్రముఖ సంస్థల ఎగ్జిట్ పోల్స్.. బీఆర్ఎస్ పార్టీపై తీవ్ర ప్రజావ్యతిరేకత ఉందని అంచనా వేశాయి.

అందుకే అన్ని ఎగ్జిట్ పోల్స్ కాంగ్రెస్ పార్టీ ముందంజలో ఉందని చెప్పాయి కానీ ల్యాండ్ స్లైడ్ విక్టరీని మాత్రంచెప్పలేదు. కానీ బీఆర్ఎస్ గెలుస్తుందని కానీ బీఆర్ఎస్ విజయానికి దగ్గరగా ఉందని కానీ ఎవరూ చెప్పలేదు. కానీ కొన్ని ఎగ్జిట్ పోల్స్ హంగ్ అంచనా వేశాయి. కాంగ్రెస్ పార్టీకి 61 సీట్లు సాధిస్తేనే అధికారంవస్తుంది. కానీ బీఆర్ఎస్ పార్టీకి మాత్రం 53 సీట్లు చాలు. మజ్లిస్ పార్టీ ఎప్పుడూ రెడీగా ఉంటుంది. మజ్లిస్ సీట్లు సరిపోకపోతే.. బీజేపీకి లోటుపడే సీట్లు సాధిస్తే.. బీజేపీ ఎప్పుడూ రెడీగానే ఉంటుంది. ఎగ్జిట్పోల్స్ సంగతి ఎలా ఉన్నా.. అసలు రిజల్ట్ మాత్రం ఎంతో దూరంలో లేవు. మరి కొన్ని గంటల్లోనే కౌంటింగ్ స్టార్ట్ అవుతుంది. కౌంటింగ్ స్టార్ట్ అయిన రెండు, మూడు గంటల్లో ట్రెండ్స్ తేలిపోతాయి.విజేతలెవరో తేలిపోతుంది. ఆ తర్వాత అసలు రాజకీయ పరిణామాలపై స్పష్టత వస్తుంది.

# గుర్తు తెలియని మృతదేహం లభ్యం



**ఏలూరు** ఏలూరు జిల్లా పోలవరం నియోజకవర్గం కొయ్యలగూడెం మండలం పరంపూడి గ్రామ పంచాయతీ హరిజన పేట లో గుర్తుతెలియని మృతి దేహం కలకలం రేపింది.. స్థానిక బస్టాండ్ ఎస్సీ పే ట ఇళ్ల మధ్యలో గత నాలుగు రోజులుగా చుట్టూ ప్రక్కల ఉన్న వారికి దుర్గంధం వాసన రావడంతో పాడుపడిన ఇంటి వద్ద రెడ్ టీ షర్ట్ బ్లూ జీన్ ప్యాంట్ వేసుకొని గుర్తు తెలియని మృతి దేహం ఉందని స్థానిక సర్పంచ్ సబ్ ఇన్స్పెక్టర్ జీజే విష్ణువర్ధన్ కి సమాచారం అందించడం జరిగింది. సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించిన సీఐ మృతదేహాన్ని జంగారెడ్డిగూడెం ఏరియా హాస్పిటల్ కు పోస్ట్ మార్ట్ నిమిత్తం తరలించారు.

## "చెయ్యే"త్తిన ఓటర్లు... కారుకు బ్రేకులు...

**- కానరాని బిజెపి, బీఎస్పీ...**

**- కాంగ్రెస్ కు 50 వేల మెజార్టీ దాటుతుందంటున్న రాజకీయ విశ్లేషకులు**

**పెద్దపల్లి** పెద్దపల్లి నియోజకవర్గంలో అంతా అనుకున్నట్లుగానే వార్ వన్ సైడ్ గా సాగింది. చెయ్యి గుర్తుకు ఓటేసేందుకు ఓటర్లు ఆసక్తి కనపరిచారు. ఏమాత్రం బిఆర్ఎస్ పార్టీ తన ప్రభావాన్ని చూప లేకపోయింది. ఇక బిజెపి, బీఎస్పీ పార్టీల విషయానికి వస్తే ఓటర్ ను ఆకట్టుకోవడంలో సఫలీకృతం కాలేకపోయారు. మొదటిది బీజేపీ పార్టీ అభ్యర్థి ఎంపిక విషయంలో ఆలస్యం కావడం, ప్రచారంలో ప్రజల్లోకి చొచ్చుకో లేకపోవడమే కారణమని రాజకీయ విశ్లేషకుల అంచనా. ఇక బీఎస్పీ అభ్యర్థి విషయంలో ముందుగానే ప్రచారం మొదలు పెట్టినా తమ వారి ఒంటెద్దు పోకడలు ఉష పుట్టి ముంచినట్లు పేర్కొంటున్నారు. అసలు విషయంలోకి వస్తే ప్రధాన పోటీ ఉంటుందకున్న కాంగ్రెస్, బీఆర్ ఎస్ అభ్యర్థులు మొదటి నుండి తమదైన శైలిలో ప్రచారాలు చేస్తూ ప్రజల మధ్యలో ఉన్నారు. వారి వారి స్థాయిల్లో ఆరోపణలు చేసుకున్నారు. ఎన్నికల షెడ్యూల్ వచ్చిన తర్వాత కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చింత కుంట విజయరమణ రావు జోష్ పెంచారు. ప్రధాన ప్రత్యర్థిగా ఉన్న టిఆర్ఎస్ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డికి కంటిమీద కునుకు లేకుండా చేశారు. ఒక స్థాయిలో అన్ని వర్గాల మద్దతును కూడగట్టడంలో విజయ రమణ రావు కృతకృతులయ్యారు. ఇద్దరి మధ్యన పోటీ ఉందనుకుంటున్న క్రమంలో వార్ వన్ సైడ్ గా నిలిచింది. టిఆర్ఎస్ పార్టీ ఏ స్థాయిలో కూడా కాంగ్రెస్ పార్టీని ఢీ కొట్టలేకపోయిందని విశ్లేషకులు పేర్కొంటున్నారు. 50వేల పైచిలుకు మెజార్టీ రావచ్చని రాజకీయ విశ్లేషణల అంచనా. ఓటర్ల నాడిని పట్టుకోవడంలో విజయ రమణారావు ఈ దఫా విజయం సాధించారని చెప్పవచ్చు. డబ్బుల పంపిణీ మద్యం లేకున్నా కూడా చాలా మంది ఆయన మీద ఉన్న అభిమానం, సానుభూతి ఈసారి కలిసొచ్చాయి. గత అసెంబ్లీ ఎన్నికల్లో కూడా ఒక స్థాయిలో విజయరమణ రావు గెలుస్తాడనే ప్రచారం సాగిన తక్కువ ఓట్లతో ఓటమి పాలయ్యారు. చివరి రోజు ఓటర్లను ప్రభావితం చేసే క్రమంలో టిఆర్ఎస్ నాయకులు వెనుకడుగు వేశారని జోరుగా ప్రచారం జరిగింది. కాంగ్రెస్ పార్టీ విషయంలో కొంతమంది కౌన్సిలర్లు డబ్బులు, మద్యం చేయగా, మరి కొంతమందికి పంపిణీ చేయలేదనే ఆరోపణ వినిపించాయి. అయినా కూడా ఎక్కడ కూడా ప్రజలు డబ్బులు మద్యం కోసం కాకుండా స్వచ్ఛందంగా వచ్చి కాంగ్రెస్ పార్టీకే ఓటేశామని పేర్కొనడం గమనార్హం. ఓ కౌన్సిలర్ రూ. 6 లక్షలు తీసుకొని వాటిని పంపిణి చేయకుండా సెల్ స్విచ్ ఆఫ్ చేసి ఉండటంతో అక్కడి క్రింది స్థాయి నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారని, వెళ్లి నిలదీస్తే మద్యం మత్తులో తూగడం కొస మెరుపు. అయినా కూడా ఇదంతా టిఆర్ఎస్ అభ్యర్థి పై ఉన్న వ్యతిరేకత, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పై ఉన్న సానుభూతి కలిసి వచ్చిందని చెప్పవచ్చు. ఏది ఏమైనా నమ్ముకున్న ప్రజలు విజయరమణకు న్యాయం చేస్తే, మరి ఆయనను నమ్ముకున్న ప్రజలకు ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత ఏం న్యాయం చేస్తాడో చూడాల్సిందేనని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు.

## ఇరు రాష్ట్రాల పోలీస్ వలయంలో సాగర్ ప్రాజెక్ట్

**మాచర్ల** నాగార్జున సాగర్ రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన పోలీసుల వలయంలో వుంది. సాగర్ ప్రాజెక్ట్ పై ఏపి-తెలంగాణ పోలీసులు భారీగా మోహరించారు. సాగర్ డ్యాం వద్ద కు 1600 ఏపి పోలీసులు చేరుకున్నారు. మరోవైపు, తెలంగాణ పోలీసు బలగాలు కుడా సాగర్ ప్రాజెక్ట్ కు భారీగా చేరుకున్నాయి. సాగర్ ప్రాజెక్ట్ వద్ద పరిస్థితిని తెలంగాణ నీటి పారుదుల శాఖ సీఎంఓ కార్యదర్శి స్మితా సబర్ ర్వాల్ శుక్రవారం సమీక్షించారు. గత రెండు రోజులుగా సాగర్ లోనే పల్నాడు జిల్లా ఎస్పీ రవి శంకర్ రెడ్డి మకాం వేసారు. గురువారం నిన్న సాగర్ కుడికాలువకు బలవంతంగా తాగునీటిని విడుదల చేసి ఏపి జనవరుల శాఖ నెగ్గించుకుంది.

## వైకుంఠ ద్వార దర్శనానికి విస్తృత ఏర్పాట్లు..

వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్క రించుకుని ఈ ఏడాది డిసెంబరు 23 నుండి జనవరి 1వ తేదీ వరకు 10 రోజుల పాటు భక్తులకు శ్రీవారి ఆలయంలో వైకుంఠ ద్వార దర్శనం కోసం విస్తృత ఏర్పాట్లు చేస్తున్నామని టీటీడీ ఈవో ఎవి.ధర్మారెడ్డి తెలిపారు. తిరుమల అన్నమయ్య భవనంలో మీడియాతో మాట్లాడారు ఈవో. ఈ సందర్భంగా ఈవో భక్తులను ఉద్దేశించి ప్రసంగించారు. భక్తులు క్యూ లైన్లలో చలికి ఇబ్బందులు పడుతూ ఎక్కువ సమయం వేచి ఉండడాన్ని నివారించేందుకు టైంస్లాట్ టోకెన్లు జారీ చేస్తున్నాం అన్నారు.

తిరుపతి, తిరుమల లోని 10 కేంద్రాలలో 94 కౌంటర్ల ద్వారా డిసెంబరు 22 నుండి మొత్తం 4,23,500 టోకెన్లు మంజూరు చేస్తాం అన్నారు. తిరుపతిలోని ఇందిరా మైదానం, రామ చంద్ర పుష్కరిణి, శ్రీనివాసం కాంప్లెక్స్, విష్ణునివాసం కాంప్లెక్స్, భూదేవి కాంప్లెక్స్, శ్రీ గోవిందరాజస్వామి రెండో సత్రం, భైరాగిపట్టెడలోని రామానాయుడు ఉన్నత పాఠశాల, ఎంఆర్ పల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, జీవకోనలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, తిరుమలలో స్థానికుల కోసం కౌస్తుభం విశ్రాంతి గృహం వద్ద టోకెన్ కౌంటర్లు ఏర్పాటు చేస్తామని చెప్పారు. మొత్తం మీద వైకుంఠ ఏకాదశి కి టీటీడీ పెద్దఎత్తున ఏర్పాట్లు చేస్తుంది.

## ఏపీ బేవరేజేస్ సంస్థ ఎండిపై విచారణ చేయాలి

**విజయవాడ** ఏపీ బేవరెజెస్ కార్పోరేషన్ ఎండీ వాసుదేవరెడ్డి అవినీతి అనకొండలా మారారని జనసేన రాష్ట్ర అధికార ప్రతినిధి పోతిన మహేష్ ఆరోపించారు. శుక్రవారం అయన మీడియాతో మాట్లాడారు. వంద కోట్లు అక్రమంగా దోచుకున్నారు. ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టారు. ఆయన చేసిన అవినీతి, దోచుకున్న వందల కోట్లపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని అన్నారు.సీబీఐతో దర్యాప్తు చేయించాలి, రాష్ట్ర ప్రభుత్వం కూడా కఠిన చర్యలు తీసుకోవాలి సీఎం జగన్ ఇటువంటి అవినీతిపైరులపై చర్యలు తీసుకోరని మాకు తెలుసు. మా డిమాండ్ ను పరిగణలోకి తీసుకుని ఆయన పై విచారణ చేయాలి. వాసుదేవరెడ్డి అనే వ్యక్తి బెవరేజెస్ ఎండీగా 2019 నుంచి బాధ్యతలు స్వీకరించారు. మద్యం దుకాణాల్లో సెక్యూరిటీ గార్డును నియమించి 11వేలు జీతంగా నిర్ణయించారు. 2,934 షాపులకు సెక్యూరిటీ గార్డులను నియమించాల్సి ఉండగా 1400షాపులకు మాత్రమే నియమించారు. ఈ నాలుగేళ్లుగా 1500 షాపులకు గార్డులు ను నియమించకండా 80కోట్లు ఓపీయస్ సెక్యూరిటీ ద్వారా దోచుకున్నారు. 2934 మంది టెండర్లు పిలిచి 1400 మందికి మాత్రమే జీతాలు చెల్లించేది వాస్తవం కాదా. ఓపీడీయస్ సెక్యూరిటీ సంస్థ ద్వారా జరిగిన వాసుదేవరెడ్డి అవినీతిపై విచారణ చేయాలని అయన అన్నారు.ఓపీడీయస్ సంస్థ జియస్టీ ఎగ్గొట్టిన డబ్బు 130 కోట్లు. ఓపీడీయస్ సెక్యూరిటీనే నిబంధనలకు విరుద్దంగా కొనసాగించారు. ఈ యేడాది బాలాజీ సెక్యూరిటీ సర్వీసెస్ అనే బినామీ సంస్థకు కాంట్రాక్టు కట్టబెట్టారు. 80 కోట్ల రూపాయిలు అయాచితంగా వాసుదేవరెడ్డి లబ్ది పొందారని అన్నారు.

ప్రభుత్వ మద్యం దుకాణంలో మ్యాన్ పవర్ కూడా ఇతనే సప్లై చేస్తాడు. ఈ సంస్థ కూడా జీయస్టీ 80కోట్లు ఎగ్గొట్టారు. బ్లాక్ లిస్టులో పెట్టాల్సిన సంస్థకు టెండర్ ఎలా ఇచ్చారు. ప్రతి వైన్ షాపులో అట్టపెట్టెలు అమ్మే కాంట్రాక్టు వేరే వాళ్లకి అప్పగించి 20కోట్లు కొట్టేశారు. వాసుదేవరెడ్డి బినామీ సంస్థ రెడ్డీస్ యన్ రెడ్డీస్ కే ఇచ్చి.. దోచుకున్నారు. రోడ్ల మీద చెత్త ఎత్తుకుంటేనే కేజీ ఎనిమిది రూపాయలకు కొంటారు. వాసుదేవరెడ్డి మాత్రం అట్టపెట్టెలను కిలో 2.25 రూపాయలుకే కాంట్రాక్టు ఇచ్చారు. దీని వల్ల ఒక్కో జిల్లా నుంచి యేడాదికి 20 లక్షలు ఇచ్చేలా వాసుదేవరెడ్డి ఒప్పందం చేసుకున్నారు. ఈ నాలుగేళ్లల్లో80 + 20 కోట్లు మొత్తం వంద కోట్లు వాసుదేవరెడ్డి దోచుకున్నారు. వాసుదేవరెడ్డి అవినీతిపై సిట్టింగ్ జడ్జితో విచారణచేసి చర్యలు తీసుకోవాలని అయన డిమాండ్ చేసారు.

## ఏడుకొండల స్వామి దర్శనం చేసుకున్న బాబు

**తిరుమల :** మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత చంద్రబాబు తిరుమల శ్రీనివాసుడిని దర్శించుకున్నారు. భువనేశ్వరితో కలిసి ఈ ఉదయం స్వామి సేవలో పాల్గొన్నారు. వైకుంఠం కాంప్లెక్స్ వద్ద అధికారులు ఆయనకు స్వాగతం పలికారు. రంగనాయకుల మండపంలో చంద్రబాబుకు ఆశీర్వచనాలు అందించి తీర్థప్రసాదాలు అందించారు. చంద్రబాబుతోపాటు పలువురు టీడీపీ లీడర్లు కూడా తిరుమలేశుడిని దర్శించుకున్నారు. తాను వేంకటేశ్వర స్వామి పాదాల చెంత పుట్టానని... అంచెలంచెలుగా ఎదిగి ప్రజాసేవకు అంకితం అయ్యాను అన్నారు చంద్రబాబు. వెంకటేశ్వర స్వామి తమ ఇంటి దైవం, ఎప్పుడూ ఆయన్ని ప్రార్థించి ఏ కార్యక్రమంమైనా ప్రారంభిస్తామన్నారు. 2003 బ్రహ్మోత్సవాల్లో దేవుడికి పట్టు వస్త్రాలు సమర్పించేందుకు వచ్చిన సమయంలో అలిపిరి వద్ద 24 క్లైమోర్ మైన్స్ దాడి చేశారని గుర్తు చేశారు. ఆ టైంలో సాక్షాత్తు శ్రీ వేంకటేశ్వరస్వామి ప్రాణభిక్ష పెట్టాడని అభిప్రాయపడ్డారు. మొన్న నాకు కష్టం వచ్చినప్పుడు వేంకటేశ్వర స్వామికి మొక్కుకున్నానని అందుకే ఆయన దర్శనం చేసుకున్న తర్వాతే వేరే కార్యక్రమం చేస్తానని చెప్పానని అన్నారు. ఆ మొక్కును ఇవాళ తీర్చుకున్నట్టు పేర్కొన్నారు.శ్రీ వేంకటేశ్వరస్వామి వారిని ఎల్లప్పుడూ తలచుకుంటూనే ఉంటానన్నారు. ఆయన్ను తలచుకున్న తర్వాతే ఏ పనికైనా శ్రీకారం చుడుతానని వెల్లడించారు. ధర్మాన్ని కాపాడాలని మాత్రమే ఆయన్ని కోరుకుంటానన్నారు. కలియుగంలో వెంకటేశ్వరుడి అవతారంలో పుట్టి, ధర్మాన్ని రక్షించేందుకు ఆయన రావడం జరిగిందని తెలిపారు. భారతదేశం ప్రపంచంలో అగ్రస్థానంలో ఉండాలనేది తన కోరికని... భారతదేశంలో తెలుగుజాతి నెంబర్ వన్ జాతిగా ఉండాలనేది ఆకాంక్ష, దాని కోసమే పని చేస్తున్నానని అన్నారు. రాబోయే రోజుల్లో ప్రపంచంలోనే అత్యున్నత నాగరికత భారతదేశానిదని, అందులో తెలుగు ప్రజానికం ఎల్లప్పుడూ ముందు ఉంటుందన్నారు. నా ద్వారా ప్రజల సంకల్పం ముందుకు తీసుకుని వెళ్ళేందుకు శక్తిని ఇవ్వాలని స్వామిని ప్రార్థించానన్నారు.తాను కష్టాల్లో ఉన్న సమయంలో ప్రపంచంలో ఉండే ప్రజలంతా సంఘీభావం తెలిపారని వారందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు. కొండపై రాజకీయాలు మాట్లాడనని స్పష్టం చేశారు. కొండపై గోవింద నామస్మరణ తప్ప వేరే ఏవీ కూడా పలకడానికి వీలేదని వివరించారు. అన్ని విషయాలు రాబోయే రోజుల్లో అందరికి తెలియజేస్తానన్నారు. 45 సంవత్సరాలుగా ప్రజల కోసం ఎప్పటికప్పుడు అధ్యాయనం చేస్తూ, ప్రజలకు సేవ చేస్తూ వచ్చానని వివరించారు. ఇప్పటికే భారతదేశానికి మంచి గుర్తింపు వచ్చింది, అందులో తెలుగువారు అగ్రస్థానంలో ఉన్నారన్నారు.

## బాయ్ ఫ్రెండ్ కోసం... బాత్ రూమ్‌లో సీక్రెట్ కెమెరా

**ఛండీఘడ్ :** చండీగఢ్‌లో ఓ యువతి తప్పుడు పని చేసింది. ప్రియుడు అడిగాడని.. తాను ఉంటున్న పేయింగ్ గెస్ట్ (పీజీ) వసతి గృహంలోని బాత్‌రూమ్ గీజర్‌లో వెబ్‌క్యామ్ పెట్టింది. ఈ క్యామ్‌ను వైఫై ద్వారా ఆపరేట్ చేసి, మొబైల్ ఫోన్‌కి లింక్ చేశారు. దాంతో యువతుల వీడియోలను ఎవరి కంటా పడకుండా చిత్రీకరించేవారు. కెమెరాను ఇటీవల ఓ అమ్మాయి గుర్తించి పీజీ నిర్వాహకులకు కంప్లైంట్ చేసింది. దీంతో వారు పోలీసులకు సమాచారమిచ్చారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు.. వెబ్‌కెమెరాను అమర్చిన యువతితోపాటు ఆమె ప్రియుణ్ని అదుపులోకి తీసుకున్నారు. ఇద్దరి నుంచి ఎనిమిది మొబైల్ ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నారు. కెమెరా, స్వాధీనం చేసుకున్న ఫోన్‌లను సెక్టార్ 36లోని సెంట్రల్ ఫోరెన్సిక్ సైన్స్ లాబొరేటరీకి ఫోరెన్సిక్ పరీక్షకు పంపారు. సెక్టార్ 22లోని పీజీ వసతి గృహంలో ఈ సంఘటన జరిగింది.ఎఐఐఎకు సిద్ధమవుతున్న సహరాన్‌పూర్‌కు చెందిన యువతి ఆరు నెలలుగా పీజీలో ఉంటోందని పోలీసులు తెలిపారు. ఆమె ప్రియుడు అమిత్ హండా, సెక్టార్ 21 నివాసిగా గుర్తించారు. మూడు అంతస్తుల ఇంటిలో పీజీ నిర్వహిస్తున్నారు. యజమాని గ్రౌండ్ ఫ్లోర్‌లో ఉండగా, మిగిలిన రెండు అంతస్తులు పేయింగ్ గెస్ట్‌ల కోసం కేటాయించారు. మహిళలు మాత్రమే ఉండే పీజీలో పై అంతస్తులో ఐదుగురు యువతులు ఉంటున్నారు. వెబ్ క్యామ్ ద్వారా రికార్డు చేసిన వీడియోలు సర్కులేట్ కాలేదని, డివైజ్‌లోని అన్ని రికార్డింగ్‌లను తొలగించామని పోలీసులు తెలిపారు.అమిత్ హండా సెక్టార్ 45 బురైల్‌లోని ఓ దుకాణం నుంచి వెబ్‌క్యామ్‌ను కొనుగోలు చేసిం తన గర్ల్‌ఫ్రెండ్‌కు ఇచ్చినట్లు పోలీసు వర్గాలు తెలిపాయి. ఒక పోలీసు అధికారి మాట్లాడుతూ, "పీజీ ఎంట్రన్స్ వద్ద ఉన్న సీసీటీవీ కెమెరాలు దర్యాప్తును సులభతరం చేశాయి. ఫుటేజ్ ద్వారా ఇది లోపల ఉండేవాళ్ల పనే అని గుర్తించాం. అనుమానిత యువతిని అదుపులోకి తీసుకుని ప్రశ్నించాం. ఆమె నేరాన్ని అంగీకరించింది. ప్రియుడి గురించి వివరాలను వెల్లడించింది" అని తెలిపారు.ఘటనపై సెక్టార్ 17 పోలీస్ స్టేషన్‌లో భారతీయ శిక్షాస్మృతిలోని సెక్షన్‌లు 354 , 506, 509, 120బి (కుట్ర), ఐటి చట్టంలోని సెక్టార్ 66ఇ కింద కేసు నమోదు అయ్యింది

## స్కూళ్లకు బాంబు బెదిరింపులు... అంతా సేఫ్

**బెంగళూరు :** బెంగళూరులో స్కూల్స్ ఒక్కసారిగా ఉలిక్కిపడ్డాయి. నగరంలోకి 15 ప్రముఖ స్కూల్స్‌కు బాంబు బెదిరింపు ఈమెయిల్స్ వచ్చాయి. ఈ ఉదయం స్కూల్స్ ప్రారంభమైన తర్వాత సిబ్బంది తమ మెయిల్స్ యాక్సెస్ చేసినప్పుడు అందులో స్కూల్‌లో బాంబులు పెట్టినట్టు హెచ్చరిక మెసేజ్ కనిపించింది. దీంతో అలర్ట్ అయిన స్కూల్స్ యాజమాన్యాలు వెంటనే తల్లిదండ్రులకు సమాచారం పంపించి విద్యార్థులను ఇళ్లకు పంపించాయి. బాంబులు పెట్టారనే విషయం తెలియగానే విద్యార్థుల తల్లిదండ్రులు తల్లడిల్లారు. వెంటనే స్కూల్స్‌కు చేరుకొని తమ పిల్లలు క్షేమంగా బయటకు రావాలని ప్రార్థించారు. పిల్లలంతా క్షేమంగా బయటకు వచ్చేంత వరకు అంతా ఉత్కంఠగా ఎదురుచూశారు. బసవేశ్వర నగర్, సదాశివనగర్ ప్రాంతాల్లోని స్కూల్స్‌కు బాంబు బెదిరింపు ఈమెయిల్స్ వచ్చాయి.మరోవైపు బాంబు బెదిరింపు మెయిల్స్ రావడంతో స్కూల్స్‌కు సెలవు ప్రకటించారు. ప్రజలు ఆందోళన చెందవద్దని పోలీసులు సూచించారు. ఇవి తప్పుడు ఈమెయిల్స్ కావచ్చని అనుమానిస్తున్నారు. ఆ ఈమెయిల్స్ ఎవరు పంపించారనే దాన్ని ఆరా తీస్తున్నారు. కర్నాటక హోంమంత్రి ఆఐ శివకుమార్ తన ఇంటి సమీపంలోని నీవ్ అకాడమీ స్కూల్‌ను సందర్శించారు. ఇవి ఉత్తుత్తి ఈమెయిల్స్ అయి ఉంటాయని అభిప్రాయపడ్డారు. ఇలాంటి ఈమెయిల్ పంపిన వారిని 24 గంటల్లో అదుపులోకి తీసుకుంటామని ప్రకటించారు.వాస్తవానికి ఈ తరహా బెదిరింపు ఈమెయిల్స్ గతేడాది డిసెంబర్ ఒకటో తేదీన కూడా చాలా స్కూల్స్‌కు వచ్చాయి. అప్పుడు ఏకంగా 30 స్కూల్స్‌కు అలాంటి బెదిరింపు ఈమెయిల్స్ వచ్చాయి. కాని అవన్నీ ఉత్తుత్తివేనని తర్వాత తేలింది.

## స్కూలులో అగ్ని ప్రమాదం..విద్యార్థులు క్షేమం

**సిద్దిపేట** సిద్దిపేటలోని కాకతీయ స్కూల్ లో పెను ప్రమాదం తప్పింది. వంట రూమ్ లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. మంటలు క్లాస్ రూమ్ లకు వ్యాపించడంతో విద్యార్థులు పరుగులు తీసారు. సకాలంలో విద్యార్థులు బయటికి రావడంతో ప్రమాదం తప్పింది.

## శాస్త్రోక్తంగా సంకటహార చతుర్థి వ్రతం



**కాణిపాకం** కాణిపాకం వరసిద్ది వినాయక స్వామి వారి ఆలయంలో సంకటహార చతుర్థి వ్రతం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ప్రతి నెల పౌర్ణమి తర్వాత నాలుగో రోజు ఆలయంలో సంకటహార చతుర్థి వ్రతం నిర్వహిస్తారుఇందులో భాగంగా ఉదయం 10 గంటలకు సాయంత్రం ఐదు గంటలకు రెండు సార్లు ఆలయంలో అర్చకులు సంకటహార చతుర్థి వ్రతం శాస్త్రోక్తంగా నిర్వహించారు. మొదట సిద్ధి బుద్ధి సమేత వినాయక స్వామివారి ఉత్సవమూర్తులను ఊరేగింపు గా వేంచేపు చేశారు.కాణిపాకం స్వయంభు శ్రీ వరసిద్ది వినాయక స్వామి వారు స్వర్ణ రథంలో కొలువుదీరి, ఆలయ మాడవీధుల్లో విహరించారు.రాత్రి సిద్ధి బుద్ధి సమేతవినాయక స్వామిని ఉత్సవమూర్తులను అలంకార మండపం నుంచి ఊరేగింపుగా వేంచేపు చేసి, స్వర్ణ రథంలో కొలువు తీర్చారు. అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ మాడవీధుల్లో

## అమెరికాలో వైసీపీ నేతలపై కేసులు...

**వాషింగ్టన్ :** ఆంధ్రప్రదేశ్ లో వైఎస్ఆర్‌సీపీ నేతగా చెలామణి అవుతున్న సత్తారు వెంకటేష్ రెడ్డి అనే వ్యక్తిని అమెరికాలో సెయింట్ లూయిస్ పోలీసులు అరెస్ట్ చేశారు. అమెరికాలో హ్యూమన్ ట్రాఫికింగ్ చేయడం సహా అనేక నేరాల కింద కేసు నమోదు చేశారు. ఇరవై ఏళ్ల యువకుడ్ని చదువు పేరుతో అమెరికాకు తీసుకు వచ్చి ఇంట్లో వెట్టి చాకిరీ చేయించుకుంటున్నాడు. చెప్పిన మాట వినకపోతే ఇష్టం వచ్చినట్లుగా దాడి చేస్తున్నాడు. పీవీసీ పైపులతో కొడుతున్నారు. రోజుకు కనీసం మూడు గంటలుకూడా నిద్రపోనీయకుండా పని చేయించుకుంటూ? పదే పదే హింసిస్తూండటంతో ఆ ఇరవై ఏళ్ల యువకుడు పూర్తిగా బలహీనపడ్డాడు. ఇతని పరిస్థితి చూసిన ఇరుగుపొరుగు వారు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సత్తారు వెంకటేష్ రెడ్డితో పాటు మరో ఇద్దర్ని అరెస్టు చేశారు. బాధితుడ్ని ఆస్పత్రికి తరలించారు.సెయింట్ చార్లెస్ కౌంటీలోని ఓ ఇంట్లో యువకుడ్ని హింసిస్తున్నారని పోలీసులకు సమాచారం రావడంతో ఆ ఇంటికి వెళ్లారు. ఆ ఇంట్లో వాళ్లు పోలీసుల్ని లోపలికి మొదట అనుమతించలేదు. తర్వాత పోలీసులు బలవంతంగా వెళ్లి చూడటంతో ఓ యువకుడు దయనీయ స్థితిలో ఉన్నాడు. దీంతో అతన్ని ఆస్పత్రికి తరలించి ఆ ఇంట్లో ఉన్న ఇద్దరు తెలుగు యువకుల్ని అరెస్టు చేశారు. పెనుమచ్చ శ్రబన్, పెన్మత్స నిఖిల్ అనే వారిని అరెస్టు చేశారు. బాధితుడ్ని హింసిస్తున్న అసలు వ్యక్తి సత్తారు వెంకటేష్ రెడ్డి అని గుర్తించి అతడ్ని వేరే ఇంట్లో అరెస్టు చేశారు. ముగ్గుర్నీ జైలుకు తరలించారు.బాధిత యువకుడ్ని చదువు పేరుతో అమెరికాకు తీసుకు వచ్చి వెట్టి చారికి చేయిస్తున్నాడు సత్తారు వెంకటేష్ రెడ్డి. అన్ని రకాల పనులను చేయించుకునేవాడు. మూడుగంటల కన్నా ఎక్కువ నిద్రపోనిచ్చేవాడు కాదని పోలీసులు ప్రకటించారు. సరైన తిండి పెట్టేవాడు కాదు. కటిక నేత మీద పడుకోమని చెప్పేవాడు. తనపై ఎప్పుడూ సీసీ కెమెరా నిఘా పెట్టి ప్రతి పనిలోనూ తప్పును వెదికి దండించేవాడని పోలీసులు తెలిపారు. ఆ యువకుడికి అమెరికాలో ఎవరూ తెలియదు. చివరికి ఓ పొరుగు వ్యక్తి పరిస్థితిని గమనించాడు. ఏమైనా సాయం కావాలంటే చెప్పాలని తన ఫోన్ నెంబర్ ఇచ్చాడు. తనను ఇలా హింసిస్తున్నారని చెప్పడంతో ఆ పొరుగు వ్యక్తి పోలీసులకు సమాచారం ఇచ్చి బాధితుడ్ని కాపాడారు. నిందితులు ముగ్గుర్ని అరెస్టు చేసి జైలుకు పంపారు. వీరిపై హ్యూమన్ ట్రాఫికింగ్ తో పాటు , బానిసత్వం చేయించుకునేందుకు అక్రమ రవణా, దాడిచేయడం, కిడ్నాప్ చేయడం, గృహ హింస, క్రిమినల్ చర్య వంటి అభియోగాల కింద కేసు నమోదు చేసి జైల్లో వేశారు.వెంకటేష్ రెడ్డి తనను తాను చాలా పవర్ ఫుల్ అని అమెరికాలో ప్రచారం చేసుకుంటారు. తాను వైసీపీ నేతనని సీఎం జగన్ బంధువునని ప్రచారం చేసుకుంటారు. తాడేపల్లిలో సీఎం జగన్ గృహప్రవేశ సమయంలో ఆయన పాల్గొన్న దృశ్యాల ఉన్నాయి. అలాగే ఏఏజీ పొన్నవోలు సుధాకర్ రెడ్డితో నూ ఆయన సన్నిహితంగా ఉన్న ఫోటోలు ఉన్నాయి. ఆయన తాను వైసీపీకి పని చేస్తున్నానని సోషల్ మీడియాలో ప్రచారం చేసుకుంటున్నారు. పలు వైసీపీ కార్యక్రమాల్లోనూ పాల్గొన్న వీడియోలను తన వెబ్ సైట్ లో పెట్టుకున్నారు.

## ఇంకా రాని 9,760 కోట్లు

**ముంబై :** రూ.2,000 నోట్లను ఉపసంహరించుకుంటున్నట్లు రిజర్వ్ బ్యాంక్ (ఖీఃఎ) ప్రకటించిన తర్వాత చాలా వరకు పింక్ నోట్లు తిరిగి బ్యాంకుల వద్దకు చేరాయి. ఈ నోట్ల విషయంలో కేంద్ర బ్యాంక్ తాజా అప్‌డేట్ ఇచ్చింది."మే 19, 2023న, ?2000 నోట్ల ఉపసంహరణ ప్రకటించిన రోజు బిజినెస్ ముగిసే నాటికి ?3.56 లక్షల కోట్ల విలువైన రూ.2000 నోట్లు ఆర్థిక వ్యవస్థలో చలామణీలో ఉన్నాయి. నవంబర్ 30, 2023న బిజినెస్ ముగిసే నాటికి ఆ మొత్తం విలువ రూ.9,760 కోట్లకు తగ్గింది. మే 19, 2023 నాటికి చెలామణిలో ఉన్న ?2000 నోట్లలో 97.26% తిరిగి వచ్చాయి" అని ఆర్‌బీఐ ప్రకటించింది. ఈ లెక్కన, రూ.9,760 కోట్ల విలువైన రెండు వేల రూపాయల నోట్లు ఇంకా తిరిగి రాలేదు, అవన్నీ ఇప్పటికీ ప్రజల దగ్గరే ఉన్నాయి. ఈ విలువను నోట్ల సంఖ్యలోకి మారిస్తే... మొత్తం 4,88,00,000 నోట్లు (విలువ కాదు, సంఖ్య) ఇంకా దేశ ప్రజల చేతుల్లోనే ఉన్నాయి.సెంట్రల్ బ్యాంక్ క్లీన్ నోట్ పాలసీలో భాగంగా, రూ.2000 డినామినేషన్ నోట్లను చలామణి నుంచి విత్‌డ్రా చేస్తున్నట్లు మే 19, 2023న ఆర్బీఐ ప్రకటించింది. నోట్లను వెనక్కు తీసుకుంది గానీ రద్దు చేయలేదు కాబట్టి అవి ఇప్పటికీ చెల్లుతాయి. 2000 రూపాయల నోట్లు చట్టబద్ధమైన టెండర్‌గా కొనసాగుతాయని ఆర్‌బీఐ కూడా స్పష్టం చేసింది.రూ. 2000 నోట్లను బ్యాంక్ అకౌంట్లలో డిపాజిట్ చేయడానికి లేదా చిన్న నోట్లు రూపంలోకి మార్చుకోవడానికి దేశంలోని అన్ని బ్యాంక్ బ్రాంచ్‌ల్లో అనుమతించారు. మొదట సెప్టెంబర్ 30, 2023 వరకు గడువిచ్చారు, ఆ తర్వాత ఆ డెడ్‌లైన్‌ను అక్టోబర్ 07, 2023 వరకు పొడిగించారు.ప్రస్తుతం, బ్యాంక్ బ్రాంచ్‌ల్లో పింక్ నోట్ల డిపాజిట్/ఎక్స్ఛేంజ్ ఫెసిలిటీ లేదు. మీ దగ్గర ఇప్పటికీ రూ.2 వేల నోట్లు ఉంటే వాటిని రిజర్వ్ బ్యాంక్ ప్రాంతీయ కార్యాలయాల్లో మార్చుకోవచ్చు. దేశంలోని వివిధ ప్రాంతాల్లో ఆర్‌బీఐకి 19 ఇష్యూ ఆఫీస్‌లు ఉన్నాయి. ఆ కార్యాలయాల్లో రూ.2000 నోట్లను ఎక్స్ఛేంజ్ చేసుకోవచ్చు లేదా మీ బ్యాంక్ అకౌంట్‌లో డిపాజిట్ చేసుకోవచ్చు. వ్యక్తుల వద్దే కాకుండా సంస్థల వద్ద పెద్ద నోట్లు ఉన్నా ఇదే పద్ధతి ఫాలో కావచ్చు.ఒకవేళ ఆర్‌బీఐ ప్రాంతీయ కార్యాలయం మీకు దూరంలో ఉన్నా, మీరు వెళ్లలేని పరిస్థితుల్లో ఉన్నా.. మీ దగ్గర ఉన్న రెండు వేల రూపాయల నోట్లను ఇండియా పోస్ట్ ద్వారా కూడా పంపవచ్చు. మీ దగ్గరలో ఉన్న పోస్టాఫీస్‌కు వెళ్లి, "ఇన్సూర్డ్ పోస్టల్ సర్వీస్" ద్వారా డబ్బును ఆర్‌బీఐ ఇష్యూ ఆఫీస్‌కు పంపవచ్చు. బీమా చేసిన పోస్ట్‌ద్వారా పంపే కవర్‌లో రూ.2 వేల నోట్లతో పాటు, మీ బ్యాంక్ ఖాతా వివరాలు ఉన్న ఫారాన్ని కూడా ఉంచాలి. ఈ ఫారాన్ని ఆర్‌బీఐ వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. దీనివల్ల, ఆర్‌బీఐ ఆఫీస్‌కు వెళ్లాల్సిన శ్రమ తప్పుతుంది, సమయం మిగులుతుంది.దీంతోపాటు.. బ్యాంకు ఖాతాల్లో రూ.2,000 నోట్లను జమ చేసేందుకు ఫామ్‌ను కూడా ఖీఃఎ అందుబాటులోకి తెచ్చింది. మీరు ఖీఃఎ రీజనల్ ఆఫీస్‌కు వెళ్లినా, అక్కడ క్యూలో నిలబడాల్సిన పనిని ుఒఖీ ఫామ్ తప్పిస్తుంది. టీఎల్‌ఆర్ ఫామ్‌ను ఆర్‌బీఐ ఆఫీస్‌లో ఇస్తారు. మీరు డిపాజిట్ చేయాలనుకున్న రూ.2 వేల నోట్ల సంఖ్యను, బ్యాంకు ఖాతా వివరాలను టీఎల్‌ఆర్ ఫామ్‌లో నింపి, దానిని అక్కడే ఉన్న డిపాజిట్ బాక్సులో వేయాలి. ఖీఃఎ సిబ్బంది ఆ నోట్లను సంబంధిత వ్యక్తుల బ్యాంక్ ఖాతాల్లో జమ చేస్తారు. ఇన్సూర్డ్ పోస్టల్ సర్వీస్, ుఒఖీ ఆప్షన్లు రెండూ రెండూ అత్యంత సురక్షితమైనవని, ఎలాంటి అనుమానం లేకుండా వాటిని ఉపయోగించుకోవచ్చు. ఈ రెండు ఆప్షన్లే కాకుండా, మీరు నేరుగా ఖీఃఎ రీజనల్ ఆఫీస్‌కు వెళ్లి, అక్కడ క్యూలో నిలబడి, రూ.20,000 వరకు విలువైన రూ.2000 నోట్లను స్వయంగా మార్చుకునే ఫెసిలిటీ కూడా ఉంది.

## దుర్గం చిన్నయ్యపై కేసు

**అదిలాబాద్ :** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ఎమ్మెల్యే పై కేసు నమోదైంది. ఎన్నికల కోడ్ ఉల్లంఘించినందుకు ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య పై నెన్నెల పోలీసులు కేసు నమోదు చేశారు. నిన్న పోలింగ్ కేంద్రంలోకి ఓటు వేసేందుకు బీఆర్‌ఎస్ కండువాతో వెళ్లారు ఎమ్మెల్యే. ప్రిసైడింగ్ ఆఫీసర్ వోజ్జల రాజశేఖర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. ఈ క్రమంలో అధికార పార్టీ నేత భారత రాష్ట్ర సమితి (బీఆర్‌ఎస్) ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పుకుని పోలింగ్ బూత్‌లోకి వెళ్లడం కనిపించింది. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించిన ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్యపై చర్యలు తీసుకోవాలని ఇతర పార్టీల నేతలు డిమాండ్ చేస్తున్నారు.వివరాల్లోకి వెళితే?బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య ఎన్నికల కోడ్ ఉల్లంఘించి పింక్ కలర్ పార్టీ కండువా కప్పుకుని పోలింగ్ బూత్ లోకి ప్రవేశించారు. మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య నేనెళ్ల మండలం జెండా వెంకటాపూర్‌లో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. అయితే ఓటు వేసేందుకు వచ్చిన ఆయన పార్టీ కండువా కప్పుకుని పోలింగ్ బూత్ వద్దకు వచ్చారు. ఎమ్మెల్యే ఇలా వస్తున్నా ఎన్నికల సిబ్బంది కూడా అభ్యంతరం చెప్పకపోవడం విమర్శలకు తావిస్తోంది. దుర్గం చిన్నయ్య, పోలింగ్ బూత్ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్, బీజేపీ ఎమ్మెల్యేలు డిమాండ్ చేస్తున్నారు. మరోవైపు బీఆర్‌ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్, తెలంగాణ కాంగ్రెస్ చీఫ్ రేవంత్ రెడ్డి పోటీ చేస్తున్న కామారెడ్డి నియోజకవర్గంలో టెన్షన్ నెలకొంది. పోలింగ్ బూత్ వద్ద బీఆర్‌ఎస్, కాంగ్రెస్ కార్యకర్తలు ఘర్షణకు దిగారు.

## బోరబండలో దారుణం

**హైదరాబాద్ :** రోజు రోజుకి ఈ సమాజం ఎటు పోతుందా అనిపిస్తుంది.. ఈ సమాజంలో ఆడవాళ్లకే కాదు ముక్కుపచ్చలారని చిన్నారులకు కూడా రక్షణ లేదు. ప్రభుత్వాలు ఎన్ని కట్టుదిట్టమైన చర్యలు చేపట్టినా ఆడపిల్లల పైన జరుగుతున్న దారుణాలను అడ్డుకోలేక పోతుంది. ముళ్ల పొదలో ఇరుక్కున్న మేక పిల్లలా..ఇంట్లో బయట ఎక్కడ చూసిన ఆడపిల్ల చుట్టూ శత్రువులే.. కన్న తండ్రి కన్న కూతురి పైనే అత్యాచారానికి పాల్పడిన ఘటనలు.. చిన్నారులపై అఘాయిత్యానికి పాలపడిన సంఘటనలు గతంలో కోకొల్లలు. అలాంటి ఘటనే తాజాగా మరోసారి వెలుగు చూసింది. ఓ మానవ మృగం చిన్నారి పైన అత్యాచారానికి పాల్పడ్డారు. ఈ ఘటన బోరబండ లో చోటు చేసుకుంది.

వివరాలలోకి వెళ్తే.. బోరబండ పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణ ఘటన వెలుగు చూసింది. సాయి అనే యువకుడు విచక్షణారహితంగా ప్రవర్తించాడు. కామంతో కళ్ళుమూసుకోపోయి మానవ మృగంలా వ్యవహరించాడు. పసి పాప అని కూడా చూడకుండా.. 8 ఏళ్ల బాలికపై లైంగిక దాడికి పాల్పడ్డాడు. ఏం జరుగుతుందో కూడా అర్థం చేసుకోలేని ఆ బాలిక అనుభవించిన నరకయాతన వర్ణనాతీతం. ఈ విషయం తెలుసుకున్న చిన్నారి తల్లిదండ్రులు ఆగ్రహంతో రగిలిపోయారు. చిన్నారి పైన ఆ కిరాతకుడు చేసిన అఘాయాత్యానికి ఆడపిల్ల తల్లిదండ్రులుగా కుమిలిపోయారు. ఆ మానవ మృగాన్ని అలా వదిలేస్తే తన బిడ్డలాంటి ఎందరి బిడ్డల జీవితాన్ని నాశనం చేస్తాడో అని భావించిన చిన్నారి తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. చిన్నారి తల్లిదండ్రుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## భారీగా అనుమానాస్పద లావాదేవీలు..

### - 70 లక్షల మొబైల్ నంబర్లు బ్లాక్..

**ముంబై :** దేశంలో డిజిటల్ లావాదేవీలు భారీగా కొనసాగుతున్నాయి. డిజిటల్ మోసాలు కూడా పెరుగుతూనే ఉన్నాయి. వీటికి అడ్డుకట్ట వేసేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. ఇందులో భాగంగా బ్యాంకుల ప్రతినిధులతో ఫైనాన్షియల్ సర్వీసెస్ సెక్రటరీ వివేక్ జోషీ సమావేశం నిర్వహించారు. ఆర్థిక వ్యవహారాలు, రెవెన్యూ, టెలికాం, ఐటీ, టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియాతోపాటు నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు చెందిన ఉన్నతాధికారులు హాజరయ్యారు. డిజిటల్ మోసాలు, వాటిని ఎదుర్కోవడంలో తలెత్తుతోన్న సవాళ్లకు సంబంధించి ఇండియన్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ ప్రెజెంటేషన్ ఇచ్చింది.డిజిటల్ మోసాలకు అడ్డుకట్ట వేసేందుకు బ్యాంకులు తమ వ్యవస్థలను పటిష్ఠపరచుకోవాలని వివేక్ జోషీ సూచించారు. ఆధార్ ఆధారిత పేమెంట్లలో మోసాలు, సమాచార భద్రతపై దృష్టి సారించాలని రాష్ట్రాలను అలర్ట్ చేశారు. వ్యాపారుల కేవైసీ ప్రామాణీకరణంపైనా ఈ సమావేశంలో చర్చించామన్నారు. మరోవైపు ఇటీవల యూకో బ్యాంక్ నుంచి ఖాతాదారుల అకౌంట్లలో రూ.820 కోట్ల నగదు జమ అయింది. వెంటనే స్పందించిన అధికారులు.. ఖాతాదారుల నుంచి రూ.649 కోట్ల వరకూ రికవరీ చేశారు. అయితే, ఇది సాంకేతిక సమస్య కారణంగా జరిగిందా? లేక హ్యాకింగ్ కోణం ఉందా? అన్న విషయంపై బ్యాంకు నుంచి స్పష్టత రాలేదు. దీనిపై చర్యలు తీసుకోవాలని కేంద్ర దర్యాప్తు సంస్థలను సంప్రదించినట్లు యూకో బ్యాంక్ తెలిపింది.ఫైనాన్షియల్ సర్వీసెస్ సెక్రటరీ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సైబర్ మోసాలను అరికట్టడానికి వివిధ ఏజెన్సీల మధ్య మెరుగైన సమన్వయం ఎలా ఉండాలనే దానిపై కూడా చర్చించారు. డిజిటల్ మోసాలను అరికట్టేందుకు, అనుమానాస్పద లావాదేవీల కారణంగా ప్రభుత్వం 70 లక్షల మొబైల్ నంబర్లను సస్పెండ్ చేసినట్లు ఆర్థిక సేవల కార్యదర్శి వివేక్ జోషి మంగళవారం తెలిపారు. ఆర్థిక సైబర్ భద్రత మరియు పెరుగుతున్న డిజిటల్ చెల్లింపు మోసాలకు సంబంధించిన సమస్యలపై చర్చించడానికి జరిగిన సమావేశంలో జోషి మాట్లాడుతూ, ఈ విషయంలో వ్యవస్థను మరియు ప్రక్రియలను బలోపేతం చేయాలని బ్యాంకులను కోరినట్లు చెప్పారు. ఇలాంటి సమావేశాలు మరిన్ని జరుగుతాయని, తదుపరి సమావేశం జనవరిలో జరగనుందని చెప్పారు.ఈ సమావేశానికి ఆర్థిక వ్యవహారాల శాఖ, రెవెన్యూ శాఖ, టెలికాం శాఖ, ఎలక్ట్రానిక్స్ మరియు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ, టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా మరియు నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సీనియర్ అధికారులు హాజరయ్యారు. జఅూ బ్యాంక్ మరియు బ్యాంక్ ఆఫ్ బరోడా ఇటీవలి కాలంలో చూసిన డిజిటల్ మోసాల దృష్ట్యా ఈ సమావేశం ప్రాముఖ్యతను సంతరించుకుంది. ఈ నెల ప్రారంభంలో, కోల్‌కతాకు చెందిన ప్రభుత్వ రంగ రుణదాత జఅూ బ్యాంక్ తక్షణ చెల్లింపు సేవ (ఎఓఖూ) ద్వారా బ్యాంక్ ఖాతాదారులకు రూ. 820 కోట్ల తప్పుడు క్రెడిట్‌ను నివేదించింది.

నవంబర్ 10-13 మధ్య, ఎఓఖూలో సాంకేతిక సమస్యల కారణంగా, ఇతర బ్యాంకుల హోల్డర్‌లు ప్రారంభించిన నిర్దిష్ట లావాదేవీ(లు) ఫలితంగా జఅూ బ్యాంక్‌లోని ఖాతాదారులకు ఈ బ్యాంకుల నుండి అసలు డబ్బు రాకుండానే క్రెడిట్ చేయబడిందని బ్యాంక్ గమనించింది. బ్యాంకు గ్రహీతల ఖాతాలను బ్లాక్ చేసింది మరియు రూ. 820 కోట్లలో రూ. 649 కోట్లను లేదా దాదాపు 79 శాతం మొత్తాన్ని తిరిగి పొందగలిగింది.

## కోడలిపై కోపంతో మనవడిని గొంతుకోసి చంపిన కసాయి అత్త..

**బెంగళూరు :** కర్ణాటకలో దారుణం జరిగింది. కొడలిపై కోపంతో ఓ అత్త సొంత మనవడినే హత్య చేసింది. కేవలం తొమ్మిది నెలల వయసున్న పసివాడిని గొంతు కోసి హత్య చేసింది. ఈ ఘటన కర్ణాటకలోని గదగ్ జిల్లాలోని గజేంద్ర నగర్ తాలూకాలోని ఓ గ్రామంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఈ సంఘటన నవంబర్ 22న జరిగింది. విచారణలో సరోజా గూలీ అనే మహిళ తన కోడలు నాగరత్నను ఇష్టపడకపోవడమే తొమ్మిది నెలల మనవడు అద్విక్‌ని చంపినట్లు వెలుగులోకి వచ్చింది.నాగరత్న తన తల్లిదండ్రుల ఇంట్లో ఈ ఏడాది ఫిబ్రవరిలో అద్విక్‌కి జన్మనిచ్చింది. దాదాపు ఆరు నెలల పాటు అక్కడే ఉండి మూడు నెలల క్రితం అత్తగారింటికి తిరిగి వచ్చిందని పోలీసులు తెలిపారు. చిన్న వయసులో బిడ్డకు జన్మనివ్వడంతోనే సరోజా, తన కోడలు నాగరత్నపై పగ పెంచుకున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఈ నెల 22న తాను ఇంటి పని నిమిత్తం బయటకు వెళ్లానని, తిరిగి వచ్చే సరికి చిన్నారి కనిపించలేదని, అత్త సరోజాని అడిగితే తగిన సమాధానం చెప్పకపోవడంతో నాగరత్న పోలీసులకు ఫిర్యాదు చేసింది. విచారణలో సరోజా తన నేరాన్ని అంగీకరించింది. పసికందును గొంతుకోసి చంపేసి ఆ తర్వాత మడ అడవుల్లో పాతిపెట్టినట్లు ఒప్పుకుందని గజేంద్రగఢ్ పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని వెలికితీసి శవపరీక్ష కోసం పంపారు. సరోజ బిడ్డకు తినకూడని పదార్థాలు తినిపించేదని నాగరత్న పోలీసులకు వెల్లడించింది. అయినా కూడా తన అత్తగారు ఇంత దారుణానికి ఒడికడతారని ఎప్పుడూ అనుకోలేదని నాగరత్న కన్నీరుమున్నీరైంది.

## పార్టీలు మారితే... ఇంటి ముందు ధర్నాలు

**హైదరాబాద్ :** తెలంగాణ దంగల్ ముగిసింది.. 70 శాతానికి పైగా పోలింగ్ నమోదు కాగా.. డిసెంబర్ 3న ఫలితాలు వెలువడనున్నాయి. ఈ తరుణంలో టీజేఎస్ చీఫ్.. ప్రొఫెసర్ కోదండరాం సంచలన వ్యాఖ్యలు చేశారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వంపై ప్రజలకు అసంతృప్తి ఉందంటూ కోదండరామ్ పేర్కొన్నారు. గెలిచిన నేతలు పార్టీలు మారకుండా చూడాలంటూ అభిప్రాయపడ్డారు. పార్టీలు మారితే వాళ్ల ఇళ్ల ముందు ధర్నాలు చేస్తామంటూ హెచ్చరించారు. తెలుగు రాష్ట్రాల మధ్య నీటి వివాదాలను.. కేంద్ర ప్రభుత్వం పరిష్కరించాలంటూ కోదండరాం సూచించారు. కృష్ణా నీటి వివాదంతో ప్రయోజనం పొందాలని చూశారని.. అది భగ్నమైందని కోదండరామ్ అభిప్రాయపడ్డారు. దౌర్జన్యం, దోపిడిపై తిరుగుబాటే ఈ సారి జరిగిన అసెంబ్లీ ఎన్నికలు అంటూ వివరించారు. ఎగ్జిట్ పోల్స్ చూపినట్టే డిసెంబర్ 3న ఈ అధికార పార్టీని ఖచ్చితంగా సాగనంపుతారంటూ జోస్యం చెప్పారు.ఇలాంటి సందర్భాలు చాలా అరుదుగా వస్తాయని, ఇదొక అద్భుతమైన ప్రజా చైతన్యమంటూ కోదండరాం అభిప్రాయపడ్డారు. దోపిడీని అంతం చేసేందుకే తాము కాంగ్రెస్ కు మద్దతిచ్చామని.. ఇప్పుడే కాదు ప్రజాస్వామ్య పాలకు తమ మద్దతు ఎప్పుడూ ఉంటుందని కోదండరాం చెప్పారు. ఉద్యమ కాలంలో తమకు ఏమైతే కావాలని పోరాటం చేశామో.. ఇప్పుడది నెరవేరేందుకు సమయం ఆసన్నమైందని అనిపిస్తుందన్నారు. పార్టీ ఫిరాయింపులను ప్రజలు ఈ సారి ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించరని, ఇప్పటికే అలా పాల్పడే వారి ఇంటి ముందు ఆందోళనలు చేసేందుకు సిద్ధమై ఉన్నారనుకుంటున్నానని కోదండరాం వ్యాఖ్యానించారు.తెలంగాణ ఎన్నికల్లో టీజేఎస్ పార్టీ కాంగ్రెస్ పార్టీకి మద్దతు ప్రకటించిన విషయం తెలిసిందే.. కానీ ఎలాంటి సీట్లను కేటాయించకుండా కాంగ్రెస్ పార్టీ .. టీజేఎస్ పార్టీకి పలు స్పష్టమైన హామీలను ఇచ్చింది. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఎమ్మెల్సీ పదవులతోపాటు.. కేబినెట్‌లో అవకాశం కల్పిస్తామని హామీనిచ్చింది. ఎన్నికల నోటిఫికెషన్ తర్వాత కోదండరాం తో సంప్రదింపులు జరిపిన టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి, ఇన్‌ఛార్జ్ మాణిక్ రావు ఠాక్రే.. పలు హామీలను ఇచ్చారు. వాటికి అంగీకరించిన కోదండరాం కాంగ్రెస్ తో కలిసి పనిచేసేందుకు సిద్ధమని తెలిపారు. దీనిలో భాగంగా కోదండరాం పలు ప్రచార సభల్లో కూడా పాల్గొని కాంగ్రెస్ కు ఓటెయ్యాలంటూ సూచించారు. ఈ క్రమంలో కోదండరాం చేసిన వ్యాఖ్యలు తెలంగాణ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారాయి.

## ఐఎంఏ నంద్యాల మహిళా విభాగం ఆధ్వర్యంలో ప్రపంచ ఎయిడ్స్ డే

**నంద్యాల** శుక్రవారం ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా ఐఎంఏ నంద్యాల మహిళా విభాగం స్థానిక పరివర్తన లైఫ్ సెంటర్లో కార్యక్రమం నిర్వహించి ఎయిడ్స్ మీద వివిధ అంశాలపై మహిళా వైద్యులు అవగాహన కల్పించి అక్కడున్న వారికి అవసరమైన పోషకాహార విలువలు కలిగిన ఆహార పదార్థాలు,మందులు, దుస్తులు పంపిణీ చేయడం జరిగింది.ఐఎంఏ నంద్యాల అధ్యక్షురాలు ,ఐఎంఏ మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ వసుధ, నంద్యాల ఐఎంఏ మహిళా విభాగం అధ్యక్షురాలు డాక్టర్ కల్పన, కార్యదర్శి డాక్టర్ సరిత ల నిర్వహణలో జరిగిన ఈ కార్యక్రమంలో ఐఎంఏ రాష్ట్ర పూర్వ అధ్యక్షుల ఫోరం చైర్మన్ డాక్టర్ రవి కృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ ఐఎంఏ మహిళా విభాగం సామాజిక బాధ్యతలో భాగంగా ఈరోజు ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా సహకారం అందజేయడం ప్రశంసనీయమని అన్నారు.

డాక్టర్ వసుధ, నంద్యాల విభాగం అధ్యక్షురాలు డాక్టర్ కల్పన మాట్లాడుతూ వైద్య మహిళా విభాగం ద్వారా సామాజిక సేవా కార్యక్రమాలను తరచు అవసరం ఉన్న చోట నిర్వహిస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ నంద్యాల ఉపాధ్యక్షురాలు డాక్టర్ మాధవి, ఐఎంఏ నంద్యాల మహిళా విభాగం పూర్వ అధ్యక్షురాలు డాక్టర్ నర్మదా,అకాడమీ ఆఫ్ మెడికల్ స్పెషాలిటీస్ నంద్యాల విభాగ అధ్యక్షురాలు డాక్టర్ హరిత , డాక్టర్ మల్లీశ్వరి, డాక్టర్ పెసల సునీత,డాక్టర్ శిల్పా, డాక్టర్ శశి కిరణ్, డాక్టర్ జ్యోతి వాణి, డాక్టర్ సాయి హరీష,పరివర్తన లైవ్ సెంటర్ నిర్వాహకుడు అబ్రహం లింకన్ దంపతులు,అధిక సంఖ్యలో మహిళ వైద్యులు పాల్గొన్నారు.డాక్టర్ కల్పన ,డాక్టర్ సరిత, డాక్టర్ నర్మదా,డాక్టర్ లక్ష్మి సౌజన్య, డాక్టర్ ధనలక్ష్మి,డాక్టర్ సింధు,డాక్టర్ భాగ్య లక్ష్మి, డాక్టర్ క్రాంతి, డాక్టర్ కావ్య, డాక్టర్ శిరీష, డాక్టర్ అనూష ల సౌజన్యంతో ఈ సేవా కార్యక్రమం నిర్వహించారు.

# ఎయిడ్స్ బారిన పడ్డ చిన్నారులకు స్పెషల్ స్కూల్స్

కమ్యూనిటీస్ లీడ్” అనే థీమ్‌ని అందరూ గౌరవించాలని పిలుపునిచ్చారు. ఎయిడ్స్ సోకిన వాళ్లు తీవ్ర మానసిక ఆందోళనకు గురవుతున్నారని, వాళ్లందరికీ అండగా ఉండాల్సిన అవసరముందని అన్నారు. ఎయిడ్స్ బాధితులు గతంలో తమ ముఖం చూపించుకోలేక ఇళ్లలో తమను తామే బందీలుగా మార్చుకున్నారని,ఇప్పుడిప్పుడే కాస్త పరిస్థితులు మారుతున్నాయని తెలిపారు. వితంతువులు, దివ్యాంగ చిన్నారుల కోసమూ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ ప్రవేశపెడుతుందని వెల్లడించారు. ప్రత్యేక ప్రతిభావంతులైన చిన్నారులకు మెరుగైన విద్య అందించేందుకు ప్రత్యేక పాఠశాలలు, కళాశాలలు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఎయిడ్స్ బాధితులైన చిన్నారులకూ వీటిలో అడ్మిషన్ ఇస్తామని భరోసా కల్పించారు.ఎయిడ్స్ బాధితులకు మానసికంగా మనమంతా అండగా నిలబడాల్సిన అవసరముంది. గతంలో ఎయిడ్స్ సోకిన వాళ్లు బయటకు వచ్చేందుకే ఇబ్బంది పడే వాళ్లు. నాలుగు గోడల మధ్యే నలిగిపోయే వాళ్లు. కానీ దాదాపు పదేళ్లుగా ప్రజల్లో అవగాహన పెరుగుతోంది. వాళ్ల ఆలోచనా విధానంలో మార్పు వస్తోంది. మా ప్రభుత్వం కూడా ఎయిడ్స్ బాధితులకు అన్ని విధాలుగా సహకారం అందిస్తోంది. ఎయిడ్స్ సోకిన చిన్నారులకు మెరుగైన విద్య అందించేందుకు ప్రత్యేక స్కూల్స్, కాలేజీలు ఏర్పాటు చేస్తాం. వాళ్లూ మన సమాజంలో భాగమే అని హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి సుఖ్వీందర్ సింగ్ సుకు అన్నారు. ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన కల్పిస్తున్న సంస్థలకు అవార్డులు ఇచ్చారు సుఖ్వీందర్ సింగ్ సుకు. హెచ్‌ఐవీతో పాటు మిగతా ప్రమాదకరమైన వ్యాధులను కట్టడి చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని ప్రభుత్వం తెలిపింది. హెచ్‌ఐవీ సోకిన మనిషి సాధారణ జీవితం గడపొచ్చని వివరించింది.

# భారత్ వేదికగా 2028 లో కాప్ 33 సదస్సు

దుబాయ్ లో జరుగుతున్న కాప్ 28 సదస్సుకు భారత్ ప్రతినిధిగా ప్రధాని మోడీ హాజరయ్యారు. ఈ సందర్భంగా కాప్ 33కు తాము అతిధ్యమివ్వాలని భావిస్తున్నట్లు ప్రధాని మోడీ ప్రతిపాదన చేశారు. దీనిపై సభ్య దేశాలు స్పందించి నిర్ణయం ప్రకటిస్తాయి.ప్రస్తుతం కాప్ 28 సదస్సు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లోని దుబాయ్‌లో నవంబర్ 30న ప్రారంభమైంది. ఇది డిసెంబర్ 12 వరకు సాగనుంది. ఈ సదస్సు ప్రారంభ కార్యక్రమంలో మాట్లాడిన ప్రధాని మోడీ తన మనసులో మాట చెప్పారు. 2030 వరకు కర్బన ఉద్గారాల తీవ్రతను 45 శాతానికి తగ్గించడమే భారతదేశ లక్ష్యమని ప్రధాని ప్రకటించారు. అలాగే శిలాజాయేతర ఇంధనం వాటాను 50 శాతానికి పెంచాలని నిర్ణయించినట్లు ఆయన తెలిపారు. 2070 నాటికి వీటిని సున్నాకు తీసుకురావడమే లక్ష్యంగా ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. ఈ సదస్సులో భాగంగా మరో మూడు అత్యున్నత స్థాయి కార్యక్రమాలకు కూడా ప్రధాని మోదీ హాజరుకానున్నారు. ఇజ్రాయెల్ అధ్యక్షుడు ఐజాక్ హెర్జోగ్, ఐరాస సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెరెస్ , కొత్తగా ఎన్నికైన మాల్దీవుల అధ్యక్షుడు మొహమ్మద్ ముయిజ్జుతో సహా కొంతమంది నాయకులతో ద్వైపాక్షిక సమావేశాలు కూడా జరుగుతాయని భావిస్తున్నారు.

# అమ్మ, చెల్లిని చూసినా జగన్‌కి భయమే

ప్రతి వారం సెలవులే కోర్టు వాయిదా పేరుతో హైదరాబాద్ వెళ్లి ప్యాలస్ లో పడుకునేవాడు. కానీ మీ లోకేష్ యువగళానికి బ్రేకులు లేవు శని, ఆదివారం సెలవులు లేవు, కోర్టు కేసులు లేవు, పండగలు లేవు. యువగళం ప్రజాగళం గా మారింది అందుకే జగన్ పాదయాత్ర ను అడ్డుకోవడానికి అనేక ప్రయత్నాలు చేసాడు. పోలీసుల్ని పంపి నన్ను అడ్డుకున్నాడు, నా మైక్ వెహికల్ సీజ్ చేసారు, నా మైక్ పట్టికెళ్లిపోయారు, నేను నిలబడిన స్టూల్ కూడా తీసుకుపోయారు. ఆ తరువాత పిల్ల సైకోలను పంపి రాళ్లు, గుడ్లు వేయించాడు మన వాళ్లు గట్టిగా తన్ని, కట్లు కట్టి పంపారు. నీది రాజారెడ్డి రాజ్యాంగం నాది అంబేద్కర్ రాజ్యాంగం. జగన్ ది తాత ఇచ్చిన అహంకారం నాది తాత ఇచ్చిన గొంతు. సీనియర్ బ్యాట్స్ మెన్ అవినాష్ రెడ్డి, బెట్టింగ్ స్టార్ అనిల్, అరగంట స్టార్ అంబటి, గంట స్టార్ అవంతి, ఆల్ రౌండర్ గోరంట్ల మాధవ్, రీల్ స్టార్ భరత్, బూతుల స్టార్ కొడాలి నాని, పించ్ హిట్టర్ బియ్యం మధు. అబ్బో మామూలు టీము కాదు. కరువు – జగన్ కవల పిల్లలు. జగన్ ది దరిద్ర పాదం. 122 ఏళ్లలో ఎప్పుడూ లేని కరువు రాష్ట్రాన్ని శనిలా పట్టిపీడిస్తోంది. సాగునీరు లేక రైతులు రోడ్డెక్కి ఆందోళన చేస్తున్నారు. జగనాసురుడి ఇసుక దాహానికి ఏకంగా అన్నమయ్య ప్రాజెక్టే కొట్టుకుపోయింది. గుండ్లకమ్మ ప్రాజెక్టు గేట్లు కొట్టుకుపోయాయి. కరవుతో రైతులు అల్లాడుతుంటే, కనీసం సమీక్ష కూడా చేయని జగన్ కి తెలంగాణ పోలింగ్ రోజు రైతులు గుర్తొచ్చారు. సాగర్ ఆయకట్టు రైతులపై ప్రేమ పొంగి పొర్లింది. పోలీసుల్ని పంపి నాగార్జున సాగర్ పై శాంతిభద్రతల సమస్య క్రియేట్ చేయించాడు. ఇదీ మరో కోడికత్తి, బాబాయ్ గుండెపోటు డ్రామా లాంటిదే జగన్ కట్టింగ్ అండ్ ఫిట్టింగ్ మాస్టర్. ఫిట్టింగ్ ఎలా ఉంటుందో చెబుతా. జగన్ కి రెండు బటన్స్ ఉంటాయి. ఒకటి బ్లూ బటన్. రెండోవది రెడ్ బటన్. బ్లూ బటన్ నొక్కగానే మీ అకౌంట్ లో 10 రూపాయలు పడుతుంది. రెడ్ బటన్ నొక్కగానే మీ అకౌంట్ నుండి 100 రూపాయలు పోతుంది. విద్యుత్ ఛార్జీలు 9 సార్లు బాదుడే బాదుడు, ఆర్టీసీ బస్ ఛార్జీలు 3 సార్లు బాదుడే బాదుడు, ఇంటి పన్ను బాదుడే బాదుడు, చెత్త పన్ను బాదుడే బాదుడు. పెట్రోల్, డీజిల్ ధరలు బాదుడే బాదుడు, నిత్యావసర సరుకుల ధరలు బాదుడే బాదుడు” అని లోకేశ్ మాట్లాడారు.

# తెలంగాణలో రీపోలింగ్‌కు నో ఛాన్స్

శాతం ఓటింగ్ నమోదైనట్టు తెలిపారు. మునుగోడులో అత్యధికంగా 91.05 శాతం పోలింగ్ నమోదైందని పేర్కొన్నారు. అయితే, గతంలో కంటే ఈసారి పోలింగ్ 3 శాతం తక్కువగా నమోదైందని తెలిపారు. 2018 ఎన్నికల సమయంలో పోలింగ్ శాతం 73.37 అని వెల్లడించారు. రాష్ట్రంలో పురుష ఓటర్ల కంటే మహిళా ఓటర్లే ఎక్కువని వికాస్ రాజ్ తెలిపారు. డిసెంబర్ 3న ఓట్ల లెక్కింపు జరుగుతుందని.. అందుకోసం ముమ్మరంగా ఏర్పాట్లు జరుగుతున్నాయని వికాస్ రాజ్ చెప్పారు. రాష్ట్రంలో మొత్తం 49 కేంద్రాల్లో ఓట్ల లెక్కింపు జరగనున్నట్టు తెలిపారు. రాష్ట్రంలో పోలింగ్ ప్రక్రియ దాదాపు ప్రశాంతంగానే జరిగిందని ఎక్కడా రీ పోలింగ్ కు అవకాశం లేదని స్పష్టం చేశారు. ఈసారి ఓట్ ఫ్రమ్ హోమ్ విధానం సత్ఫలితాలను ఇచ్చిందని వికాస్ రాజ్ తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ ద్వారా 1.80 లక్షల మంది ఓటేశారని వెల్లడించారు. సీ విజిల్ యాప్ ద్వారా 10,132 ఫిర్యాదులు వచ్చాయని వికాస్ రాజ్ పేర్కొన్నారు. ఈసారి ఓటర్లలో 18, 19 ఏళ్ల వయసున్న వారు 3.06 శాతం ఉన్నారన్నారు. కాగా, ఆదివారం ఉదయం 8.00 గంటలకు పోస్టల్ బ్యాలెట్ ఓట్లను లెకిస్తారని, ఉదయం 8.30 గంటల నుంచి ఈవీఎంలలోని ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుందని వికాస్ రాజ్ చెప్పారు. మొదటి ఆధిక్యం 10.30 ప్రాంతంలో తెలిసే అవకాశం ఉందని తెలిపారు. కౌంటింగ్ ఏర్పాట్లు జరుగుతాయన్నారు. చిన్న నియోజకవర్గాల్లో ఉదయం 10.30కు తొలిరౌండ్ ఫలితాలు వస్తాయని పేర్కొన్నారు.స్ట్రాంగ్ రూంల వద్ద సీసీ టీవీ కెమెరాలతో పాటు భారీ భద్రత కల్పించినట్లు సీఈవో వికాస్ రాజ్ తెలిపారు. ఆయా ప్రాంతాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉందని, ఓట్ల లెక్కింపు ప్రారంభమయ్యే వరకూ ఆయా గదుల వద్ద ఆంక్షలు విధించినట్లు చెప్పారు. 40 కంపెనీల కేంద్ర బలగాలు భద్రత విధుల్లో ఉన్నట్లు వివరించారు. లెక్కింపు కేంద్రాల్లో 1,766 లెక్కింపు టేబుళ్లు, 131 పోస్టల్ బ్యాలెట్ టేబుళ్లు ఉంటాయని పేర్కొన్నారు. ప్రతి టేబుల్‌పై మైక్రో అబ్జర్వర్, ఒక కౌంటింగ్ సూపర్ వైజర్, ఇద్దరు అసిస్టెంట్లు ఉంటారని చెప్పారు. ప్రలోభాలు, ఉల్లంఘనలకు సంబంధించి గతం కంటే ఈసారి ఎక్కువ కేసులు నమోదయ్యాయని పేర్కొన్నారు. 2018లో 2,400 కేసులు ఉంటే.. ఇప్పుడు 13,000 కేసులు నమోదైనట్లు వెల్లడించారు. కొందరు మంత్రులపై కూడా పోలీసులు కేసులు నమోదు చేసినట్లు వికాస్‌రాజ్ తెలిపారు.

# సీఆర్పీఎఫ్ దళాల పహారాలో డ్యామ్

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** నాగార్జునసాగర్ జల జగడం చిలికి చిలికి గాలి వానగా మారుతుంది. ఇప్పటికే నాగార్జునసాగర్ విషయంలో రెండు తెలుగు రాష్ట్రాలు పట్టిన పట్టు వదలకుండా భీష్మించుకు కూర్చోవడంతో ఈ వ్యవహారంపై కేంద్రం దృష్టిసారించింది. నాగార్జునసాగర్ జలాల విడుదలపై ఏపీ, తెలంగాణ మధ్య నెలకొన్న వివాదాన్ని పరిష్కరించాలని కృష్ణా రివర్ మేనేజ్మెంట్ బోర్డు ప్రయత్నం చేస్తున్నప్పటికీ, ఆ ప్రయత్నాలు సఫలం కాలేదు. దీంతో కేంద్ర హోంశాఖ రంగంలోకి దిగింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులు, డీజీపీలతో శుక్రవారం కేంద్ర హోం శాఖ ముఖ్య కార్యదర్శి అజయ్ కుమార్ భల్లా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. సాగర్ జలాల విడుదల విషయంలో నవంబర్ 28కి ముందు ఉన్న పరిస్థితి కొనసాగిస్తూ, నాగార్జునసాగర్ డ్యాం నిర్వహణను కృష్ణా నది యాజమాన్య బోర్డుకు అప్పగించాలని సూచించారు.

అంతేకాదు సిఆర్పిఎఫ్ దళాల పర్యవేక్షణకు అప్పగించాలని కేంద్ర హోం శాఖ కార్యదర్శి ప్రతిపాదించారు .ఈ ప్రతిపాదనకు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలు అంగీకరించాయి. నవంబర్ 29వ తేదీ రాత్రి ఏపీకి చెందిన దాదాపు 500 మంది సాయుధ పోలీసులు నాగార్జునసాగర్ డ్యాం పైకి వచ్చి సీసీ కెమెరాలు ధ్వంసం చేశారని పేర్కొన్నారు. నాగార్జునసాగర్ డ్యాం యొక్క 5, 7 గేట్లు తెరిచి, దాదాపు 5 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేశారని, తెలంగాణ సిఎస్ శాంతకుమారి కేంద్ర హోం శాఖకు వెల్లడించారు. తెలంగాణ శాసనసభ ఎన్నికల నిర్వహణలో ఉన్న సమయంలో ఏపీ ప్రభుత్వం చేసిన ఈ చర్య సమస్యను సృష్టించిందని ఆమె పేర్కొన్నారు. ఏపీ ప్రభుత్వం ఈ తరహాలో అతిక్రమణలకు పాల్పడడం ఇది రెండవసారి అని శాంత కుమారి స్పష్టం చేశారు. ఏపీ చేసిన ఈ పనితో హైదరాబాద్ నగరంతో పాటు పరిసర ప్రాంతాలకు చెందిన రెండు కోట్ల మంది ప్రజల తాగునీటి అవసరాలకు తీవ్ర ఆటంకం ఏర్పడిందని ఆమె వెల్లడించారు. 2014 నుంచి కొనసాగుతున్న మాదిరిగానే స్టేటస్ కో ని కొనసాగించాలని తెలంగాణ సీఎస్ శాంతకుమారి కేంద్ర హోం శాఖకు విజ్ఞప్తి చేశారు.

# సోమవారం తెలంగాణ కేబినెట్ భేటీ

### ఆదివారం కౌంటింగ్ లో బీఆర్ఎస్‌కు మెజార్టీ దక్కకపోతే కేబినెట్ భేటీ కష్టమే

ఆదివారం ఉదయం కౌంటింగ్ జరుగుతుంది. కౌంటింగ్ లో బీఆర్ఎస్ పార్టీకి మెజార్టీ దక్కకపోతే మంత్రి వర్గ సమావేశం జరిగే అవకాశం ఉండకపోవచ్చని చెబుతున్నారు. అప్పటికే ప్రభుత్వం ప్రజా విశ్వాసం కోల్పోయినందున కేసీఆర్ రాజీనామా చేయాల్సి ఉంటుంది. బీఆర్ఎస్ పార్టీకి మెజార్టీ రాకపోతే ఆదివారం సాయంత్రమే రాజీనామా చేయడం సంప్రదాయం. అందకే సోమవారం కేబినెట్ భేటీ జరగడం సాధ్యం కాదు. ఒక వేళ రాజీనామా చేయకపోయినా మంత్రి వర్గ సమావేశం నిర్వహించడం సాధ్యం కాదన్న వాదన ఉంది. అయితే కేసీఆర్ అసలు బీఆర్ఎస్ ఓడిపోతుందన్న అంచనాలు ఏమీ పెట్టుకోవడం లేదని పూర్తి స్థాయిలో బీఆర్ఎస్ పార్టీ విజయం సాధిస్తుందన్న నమ్మకంలో ఉన్నారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

### ఎగ్జిట్ పోల్స్ ఎలా ఉన్నా తమ విజయం ఖాయమని బీఆర్ఎస్ ధీమా

అందుకే మంత్రి వర్గ సమావేశ తేదీని ప్రకటించారని అంటున్నారు. ఎగ్జిట్ పోల్స్ అన్నీ బీఆర్ఎస్ పార్టీకి వ్యతిరేకంగా ఉన్నప్పటికీ గతంలో కూడా ఎగ్జిట్ పోల్స్ వ్యతిరేకంగా వచ్చాయని కానీ ఫలితాలు అనుకూలంగా వచ్చాయని గుర్తు చేస్తున్నారు. ఎగ్జిట్ పోల్స్ కన్నా ఎగ్జాక్ట్ పోల్స్ లో తమకు ఎక్కువ మంచి ఫలితాలు వస్తాయన్న నమ్మకంతో ఉన్నారు. కేసీఆర్ స్వయంగా పోలింగ్ సరళిని విశ్లేషించుకుని గెలుపుపై ధీమాతో ఉన్నారని చెబుతున్నారు. అందుకే తర్వాత తీసుకోవాల్సిన నిర్ణయాలు ప్రమాణ స్వీకార ముహూర్తంపై పండితులతో చర్చలు జరపడం వంటివి చేస్తున్నారని చెబుతున్నారు.

### పార్టీ క్యాడర్ భరోసా ఇస్తున్న కేటీఆర్

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కేసీఆర్ ఖచ్చితంగా మూడో సారి ప్రమాణస్వీకారం చేస్తారని బీఆర్ఎస్ నేతలు గట్టి నమ్మకంతో ఉన్నారు. కేటీఆర్ కూడా అదే చెబుతున్నారు. పార్టీ శ్రేణులు ఎవరూ కంగారు పడొద్దని ఫలితాలు మనకే అనుకూలంగా వస్తాయని చెబుతూ వస్తున్నారు. కేసీఆర్ ప్రమాణస్వీకారం చేస్తారంటున్నారు. కేటీఆర్ వ్యక్తం చేస్తున్న ధీమాతో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు భరోసాగా ఉన్నాయి. కేసీఆర్ మీడియాతో మాట్లాడకపోవడం ఓటమిని అంగీకరించినట్లుగానే ఉందని జరుగు

# సీఆర్పీఎఫ్ దళాల పహారాలో డ్యామ్

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) నాగార్జునసాగర్ జల జగడం చిలికి చిలికి గాలి వానగా మారుతుంది. ఇప్పటికే నాగార్జునసాగర్ విషయంలో రెండు తెలుగు రాష్ట్రాలు పట్టిన పట్టు వదలకుండా భీష్మించుకు కూర్చోవడంతో ఈ వ్యవహారంపై కేంద్రం దృష్టిసారించింది. నాగార్జునసాగర్ జలాల విడుదలపై ఏపీ, తెలంగాణ మధ్య నెలకొన్న వివాదాన్ని పరిష్కరించాలని కృష్ణా రివర్ మేనేజ్మెంట్ బోర్డు ప్రయత్నం చేస్తున్నప్పటికీ, ఆ ప్రయత్నాలు సఫలం కాలేదు. దీంతో కేంద్ర హోంశాఖ రంగంలోకి దిగింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులు, డీజీపీలతో శుక్రవారం కేంద్ర హోం శాఖ ముఖ్య కార్యదర్శి అజయ్ కుమార్ భల్లా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. సాగర్ జలాల విడుదల విషయంలో నవంబర్ 28కి ముందు ఉన్న పరిస్థితి కొనసాగిస్తూ, నాగార్జునసాగర్ డ్యాం నిర్వహణను కృష్ణా నది యాజమాన్య బోర్డుకు అప్పగించాలని సూచించారు. అంతేకాదు సిఆర్పిఎఫ్ దళాల పర్యవేక్షణకు అప్పగించాలని కేంద్ర హోం శాఖ కార్యదర్శి ప్రతిపాదించారు .ఈ ప్రతిపాదనకు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలు అంగీకరించాయి. నవంబర్ 29వ తేదీ రాత్రి ఏపీకి చెందిన దాదాపు 500 మంది సాయుధ పోలీసులు నాగార్జునసాగర్ డ్యాం పైకి వచ్చి సీసీ కెమెరాలు ధ్వంసం చేశారని పేర్కొన్నారు. నాగార్జునసాగర్ డ్యాం యొక్క 5, 7 గేట్లు తెరిచి, దాదాపు 5 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేశారని, తెలంగాణ సిఎస్ శాంతకుమారి కేంద్ర హోం శాఖకు వెల్లడించారు. తెలంగాణ శాసనసభ ఎన్నికల నిర్వహణలో ఉన్న సమయంలో ఏపీ ప్రభుత్వం చేసిన ఈ చర్య సమస్యను సృష్టించిందని ఆమె పేర్కొన్నారు. ఏపీ ప్రభుత్వం ఈ తరహాలో అతిక్రమణలకు పాల్పడడం ఇది రెండవసారి అని శాంత కుమారి స్పష్టం చేశారు. ఏపీ చేసిన ఈ పనితో హైదరాబాద్ నగరంతో పాటు పరిసర ప్రాంతాలకు చెందిన రెండు కోట్ల మంది ప్రజల తాగునీటి అవసరాలకు తీవ్ర ఆటంకం ఏర్పడిందని ఆమె వెల్లడించారు. 2014 నుంచి కొనసాగుతున్న మాదిరిగానే స్టేటస్ కో ని కొనసాగించాలని తెలంగాణ సీఎస్ శాంతకుమారి కేంద్ర హోం శాఖకు విజ్ఞప్తి చేశారు.

# జనసేనకు యువతే పెద్ద బలం

### యువత మద్దతే అండ

ఏపీలో జనసేనకు ఇవాళ ఆరున్నర లక్షల కేడర్ ఉందని, యువతే పెద్ద బలమని పవన్ పేర్కొన్నారు. పొరుగు రాష్ట్రాల యువత కూడా తమకు మద్దతిస్తున్నారని, ఆ ఆదరణ చూసే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో 8 చోట్ల పోటీ చేసినట్లు వివరించారు. ఖమ్మం, మధిర, కూకట్పల్లి, దుబ్బాక ఇలా ఎక్కడికి వెళ్లినా యువత పెద్ద ఎత్తున తరలివచ్చారని అన్నారు. జనసైనికులంతా స్వార్థం వదిలి పని చేయాలని పిలుపునిచ్చారు.

### వైసీపీపై విమర్శలు

వైసీపీకి భావజాలం లేదని పవన్ విమర్శించారు. ‘వారు ఎందుకోసం పని చేస్తున్నారో వారికే తెలియదు. అన్న సీఎం కావాలి. అందుకోసం పని చేస్తున్నాం అని చెబుతారు. నేను ఏం చేసినా దేశ సమగ్రత కోసమే ఆలోచిస్తా. సమాజాన్ని ఎలా చూస్తాం అనే దానిపై జనసేనకు స్పష్టమైన అవగాహన ఉంది. నా సినిమాలు ఆపేసినా, నేను బస చేసిన హోటల్ వద్దకు వచ్చి బెదిరించి ఇబ్బంది పెట్టినా నేను ఏనాడూ జాతీయ నేతల వద్దకు వెళ్లి వారి సహాయం అడగలేదు.’ అని పవన్ స్పష్టం చేశారు. ‘మన బలం చూపించకపోతే గుర్తింపు ఇవ్వరు. స్వార్థం వదిలేయాలని నాయకులను కోరుతున్నా. చేసే పని, పోరాటమే మనకు గుర్తింపు ఇస్తుంది.’ అని పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు.

### కులాల ఉచ్చులో చిక్కుకోవద్దు

వైసీపీ నేతలు వేసే కులాల ఉచ్చులో చిక్కుకోవద్దని పార్టీ శ్రేణులకు పవన్ కల్యాణ్ సూచించారు. ఏపీ సుస్థిరత, సమైక్యత, అభివృద్ధి కోసమే టీడీపీతో పొత్తు పెట్టుకున్నామని, పొత్తు గురించి వ్యతిరేకంగా మాట్లాడేవారంతా వైసీపీ కోవర్టులేనని అన్నారు. తెలంగాణలో బీజేపీతో, ఏపీలో టీడీపీతో పొత్తు పెట్టుకున్నామంటే అది ప్రజల మంచి కోసమేనని స్పష్టం చేశారు. దీనిపై విమర్శించే స్థాయి వైసీపీ నేతలకు లేదన్నారు.

వైసీపీని సమర్థంగా ఎదుర్కోవడానికే రాష్ట్రంలో టీడీపీ, జనసేనలు కలిశాయని పునరుద్ఘాటించారు. ‘నేను మొదటి నుంచి పదవులు కోరుకోలేదు. నిస్సహాయ స్థితిలో ఉన్న ప్రజలకు సేవ చేయాలనుకున్నా. వైసీపీ నేతలు మెగాస్టార్, పవర్ స్టార్ ను కూడా బెదిరిస్తారు. దెబ్బపడినా ఎప్పటికీ మరిచిపోను. ఓడిపోయినప్పుడు మనకు అండగా ఎవరుంటారు అనేదే ముఖ్యం. పార్టీ నుంచి వెళ్లిపోతామని అనేక మంది బెదిరించారు. ఇష్టం లేకుంటే వెళ్లిపోవాలని వారికి చెప్పా. మేము టీడీపీ వెనుక నడవడం లేదు. ఆ పార్టీతో కలిసి నడుస్తున్నాం.’ అని పవన్ పేర్కొన్నారు.

### తెలంగాణ ఓటింగ్ పై

తెలంగాణ ఎన్నికల ఓటింగ్ శాతం చూసి బాధ కలిగిందని పవన్ కల్యాణ్ అన్నారు. అక్కడ పోలింగ్ 50 శాతం కూడా ఉండకపోవడం మంచి విషయం కాదన్నారు. యువత ఓటింగ్ కు పూర్తిగా దూరమయ్యారని, ఆ పరిస్థితి మారాలని చెప్పారు. ప్రజలకు ఏది అవసరమో అది చేసేందుకు తాను సిద్ధంగా ఉన్నట్లు పవన్ స్పష్టం చేశారు

# హంగ్ వస్తే ఎవరితో ఎవరు.?

ప్రతిపాదన తెస్తే ఏం చేస్తుందన్నది ప్లాన్ బీలో భాగం. ఒక వేళ అధికారంలో భాగం పంచుకోకపోతే గెలిచిన ఎమ్మెల్యేలు ఉంటారన్న గ్యారంటీ లేదు. అధికారంలో భాగం అయితే ప్రధాన ప్రతిపక్షంగా బీజేపీ మారుతుంది. అదే జరిగితే కాంగ్రెస్ కు భవిష్యత్ లో నష్టం జరుగుతుంది. రేవంత్ రెడ్డి వంటి నేతలు బీఆర్ఎస్ తో కలిసి అధికారం పంచుకోవడాన్ని అసలు అంగీకరించకపోవచ్చు.

### హంగ్ అంటూ వస్తే అసలు పరీక్ష కాంగ్రెస్ పార్టీకే

తెలంగాణ ఫలితాల్లో హంగ్ అంటూ వస్తే అసలు పరీక్ష కాంగ్రెస్ పార్టీకే ఎదురవుతుంది. పదేళ్లుగా అధికారానికి దూరంగా ఉన్నపార్టీకి ఎమ్మెల్యేల్ని కాపాడుకోవడం పెద్ద సమస్య అవుతుంది. మరో ఐదేళ్లు ప్రతిపక్షంలో పోరాడటం సమస్యగా మారుతుంది. అలాగని బీఆర్ఎస్ పార్టీతో కలవలేరు. ఒక వేళ మజ్లిస్ తో కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయలిగిగే సీట్లు తెచ్చుకున్నా అది ముళ్లబాటే అవుతుంది. అందుకే ఇతర పార్టీల ప్లాన్ బీ, సీల కన్నా పూర్తి మెజార్టీ రావాలని కాంగ్రెస్ కోరుకుంటోంది.

# ఓటమి భయంతో కేసీఆర్ చెల్లింపులు, రిజిస్ట్రేషన్లు

మళ్లిస్తున్నట్లు రేవంత్ రెడ్డి ఆరోపించారు. అలాగే హైదరాబాద్ చుట్టుపక్కల అసైన్డ్ భూముల్ని తమకు కావాల్సిన వాళ్ల పేర్ల మీద రిజిస్ట్రేషన్లు చేసే ప్రక్రియ కొనసాగుతోందని ఆయన తెలిపారు. కాబట్టి విజిలెన్స్ విభాగం ఈ లావాదేవీలపై నిఘా పెట్టాలని రేవంత్ రెడ్డి కోరారు. అలాగే తాము కూడా సీఈవో వికాస్ రాజ్ ను కలిసి దీనిపై ఫిర్యాదు చేస్తామని రేవంత్ రెడ్డి వెల్లడించారు. దీనిపై కేంద్ర ఎన్నికల సంఘాన్ని కూడా ఆశ్రయిస్తామని వెల్లడించారు.

### ఆపద్ధర్మ ప్రభుత్వం అధికార దుర్వినియోగం - భట్టి

కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసినందుకు తెలంగాణ ప్రజలకు భట్టి విక్రమార్క ధన్యవాదాలు తెలిపారు. తమ పార్టీపై ఉన్న అభిమానంతో ప్రజలు తమ పక్షాన నిలిచారని భట్టి విశ్వాసం వ్యక్తం చేశారు. శుక్రవారం గాంధీభవన్‌లో భట్టి విక్రమార్క మీడియాతో మాట్లాడుతూ చాలా సర్వే సంస్థలు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ప్రకటించాయని అన్నారు. ప్రస్తుతం ఉన్న ఆపద్ధర్మ ప్రభుత్వం అధికారాన్ని దుర్వినియోగం చేస్తూ ప్రజలకు ఇచ్చిన అసైన్డ్ భూములను ధరణిలో తప్పుడుగా నమోదు చేస్తోందని అన్నారు. ఆ తర్వాత వేరే వ్యక్తుల పేర్ల మీదకు మార్చేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం కుట్రలు చేస్తుందని అన్నారు. రాష్ట్రంలో ఎన్నికల కౌంటింగ్ జరిగే సమయంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు అప్రమతంగా ఉండాలని భట్టి కోరారు. గత ఎన్నికల కౌంటింగ్ సమయంలో కూడా ధర్మపురి, మంచిర్యాల, ఇబ్రహీంపట్నం, తుంగతుర్తి, హుజూర్‌నగర్ లో ఇబ్బందులు నెలకొన్నాయని అన్నారు. ప్రస్తుతం కోర్టులల్లో కేసులు కూడా ఇంకా నడుస్తున్నాయని గుర్తు చేశారు. కాబట్టి, కౌంటింగ్ పూర్తయ్యేవరకు అప్రమత్తంగా ఉండాలని కోరారు.

### సొమ్ము ప్రగతి భవన్ కు - మధుయాస్కి

ఎగ్జిట్ పోల్ ఫలితాలతో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రగతి భవన్ ను ఖాళీ చేసే పనిలో ఉన్నారని టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాస్కి గౌడ్ ఆరోపించారు. ప్రగతి భవన్ లో ఉన్న సొమ్ము మొత్తం ఫాం హౌజ్ కి తరలించుకుపోతున్నారని వ్యాఖ్యలు చేశారు. అంతేకాక, ఓడిపోతామనే ఉద్దేశంతో బీఆర్ఎస్ ప్రభుత్వం ధరణిలో ఉన్న భూములను రాత్రికి రాత్రే పేర్లు మారుస్తున్నారని ఆరోపించారు. మధుయాష్కీగౌడ్ శుక్రవారం హైదరాబాద్ లో మీడియాతో మాట్లాడారు. తెలంగాణలో ప్రజలంతా కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. రాబోయేది తెలంగాణ ప్రజల విజయం అని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వం ఏర్పాటు కాబోతుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

# సి.పి.ఐ. కార్యకర్తపై బి.ఆర్.ఎస్. గుండాల దాడి

### – ఖండించిన సి.పి.ఐ. రాష్ట్ర కమిటీ..ప్రజా సంఘాలు

**హైదరాబాద్ :** అసెంబ్లీ ఎలక్షన్ల సందర్భంగా గురువారం మల్కాజ్గిరి మండల పరిధిలోని ఆర్కే పురం రైతు బజార్ పోలింగ్ బూత్ సమీపం దగ్గర సి.పి.ఐ కార్యకర్త గతంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కాంటెస్ట్ అభ్యర్థి ఆరేపల్లికమలాకర్ పై బి.ఆర్.ఎస్. బైండవర్ గుండాలు మదన్మోహన్ రాజు డేవిడ్ ,బి. కిరణ్ సైదిరెడ్డి రమేష్ అర్జున్ సంతోష్ శేఖర్ చోటు అనే బైండోరు గుండాలు టి.ఆర్.ఎస్. అత్యాయత్యానికి ప్రయత్నించగాతీవ్రంగా గాయాల పాలయ్యారు. ఈ విషయం తెలిసిన సి.పి.ఐ. నాయకులు హుటాహుటిన అక్కడికి చేరుకొని కమలాకర్ ను మల్కాజ్గిరి ఏరియా హాస్పిటల్ కు తరలించడం జరిగింది. అక్కడ వారు ప్రథమచికిత్స చేసి గాంధీ హాస్పిటల్ కు పంపడం జరిగింది గాంధీ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు. వారం రోజుల ముందు ఈ బి ఆర్ ఎస్ గుండాలు మర్రి రాజశేఖర్ రెడ్డి కి ప్రచారం చేయాలని పది లక్షలుఇస్తామని మర్రి రాజశేఖర్ రెడ్డి తండ్రి మరి లక్ష్మారెడ్డి మదన్ మోహన్ రాజు తో కొందరు బిఆర్ఎస్ నాయకులు తమ వద్దకు వచ్చి ఆఫర్ చేశారని కమలాకర్ నేను సి.పి.ఐ .పార్టీ కాంగ్రెస్కు మద్దతు ఇస్తుందికాబట్టి టిఆర్ఎస్ కు ప్రచారం చేయనని నిరాకరించారు అది దృష్టిలో పెట్టుకుని నాపై దాడి చేశారని ఆరోపించారు పై విషయం నేరేడ్మెట్ పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ ఇవ్వడం జరిగింది. కమలాకర్ పై దాడి పై సి.పి.ఐ. మల్కాజ్గిరి మండల కార్యదర్శి టి యాదయ్య గౌడ్ సహాయ కార్యదర్శి కాసర్ల నాగరాజు నాయకులు బి.యాదగిరి ఆర్. వెంకటేష్ ఎస్. కె .అజీజ్ ఏం లింగం కే ప్రభాకర్ బాలయ్య తదితరులునిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని నేరేడ్మెట్ పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ ఇవ్వడం జరిగింది.దోషులను కఠినంగా శిక్షించాలని లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని వారు హెచ్చరించారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రపంచ ఎయిడ్స్ డే సేవా కార్యక్రమం



**నంద్యాల** శుక్రవారం ప్రపంచ ఎయిడ్స్ డే సందర్భంగా నంద్యాల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వాలంటరీ హెల్త్ సర్వీసెస్ సొసైటీ నిర్వహణలో స్థానిక ఏ.ఆర్. టీ సెంటర్లో హెచ్ఐవి ఉన్న పదిమందికి,పది వేల రూపాయలవిలువైన పోషకాహార కిట్లు పంపిణీ చేయడం జరిగింది.
ఐఎంఏ రాష్ట్ర పూర్వ అధ్యక్షుల ఫోరం చైర్మన్ డాక్టర్ రవికృష్ణ, హెచ్ఐవి నోడల్ ఆఫీసర్ డాక్టర్ రమేష్, లయన్స్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు పి.వి.సుధాకర్ రెడ్డి, సోమేశుల నాగరాజు,కోశాధికారి మామిళ్ల నాగరాజు, సొసైటీ నిర్వాహకులు అంజనమ్మ, సుబ్బయ్య, ఎ ఆర్ టి సెంటర్ నిర్వాహకులు చిన్న స్వామి రంగస్వామి రాముడు, లయన్స్ క్లబ్సభ్యులు ఇమ్మడి రామకృష్ణుడు తాతిరెడ్డి భాస్కర్ రెడ్డి చంద్రశేఖర్ కార్యక్రమానికి సహకరించిన దాతలు భవనాసి నాగ మహేష్, కసెట్టి చంద్రశేఖర్ చంద్రమోహన్ సుధాకర్ రెడ్డి సోమేశ్వర నాగరాజు మామిళ్లనాగరాజు ఇమ్మడి రామకృష్ణుడు తాతిరెడ్డి భాస్కర్ రెడ్డి పోషక ఆహార కిట్లు పంపిణీ చేయడం జరిగింది నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# నలంద జూనియర్ కళాశాలను సీజ్ చేయాలి

- ఆంధ్రప్రదేశ్ గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్ డిమాండ్
- విద్యార్థులకు కళాశాల యాజమాన్యం శిరోమండనం చేయడం దుర్మార్గం
- తాడేపల్లిలో ఇంటర్మీడియట్ బోర్డు కమిషనర్ను కలిసి ఫిర్యాదు చేయనున్న జిపిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్...

నలంద కళాశాల సీనియర్, జూనియర్ విద్యార్థుల ఘర్షణ చోటు చేసుకోవడంతో ఆ విద్యార్థులకు కళాశాల యజమాన్యం శిరోమండనం చేయడం దుర్మార్గమని, సమాజం తలాదించుకునేలా ప్రవర్తించినకళాశాలను వెంటనే సీజ్ చేయాలని ఆంధ్రప్రదేశ్ గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్ డిమాండ్ చేశారు.శుక్రవారం ఆయన కార్యాలయంలో ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించిమీడియాతో మాట్లాడారు. నంద్యాల పట్టణంలోని స్థానిక నలంద కళాశాలలో సీనియర్, జూనియర్ విద్యార్థుల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది.ఇరు వర్గాలకు సర్దిచెప్పేందుకు వెళ్లిన ఓ విద్యార్థి పై కళాశాలయజమాన్యం కర్రతో కొట్టి దాడి చేయడమే కాకుండా చెయ్యి విరగొట్టి గాయపరిచాడు. ఘర్షణ పడిన మిగతా విద్యార్థులకు దండించడం కోసం వెంట్రుకలు ట్రిమ్ చేసి శిరోమండనం చేశారు. ఇది సభ్య సమాజంసిగ్గుపడేలా కళాశాల యాజమాన్యం వ్యవహరించారని మండిపడ్డారు. ఇదే కాకుండా ఆ కళాశాలలో విద్యార్థిని, విద్యార్థుల పట్ల యాజమాన్యమే కాకుండా బోధన సిబ్బంది వారి వ్యవహార శైలి బాగోలేదనిగతంలో కథనాలు వచ్చాయన్నారు. నరకయాతనతో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని ప్రభుత్వ అధికారులను కోరారు. మరో మారు ఇలాంటి సంఘటనలు జరగకుండాయజమాన్యంపై క్రిమినల్ కేసు నమోదు చేసి ఆ కళాశాల గుర్తింపును రద్దు చేసి సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిపిఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి రవి నాయక్, మహిళ విభాగం అధ్యక్షురాలు ఇండ్ల ఉషారాణి, జిపిఎస్ కార్యదర్శి బాలనాయక్, శివుడు నాయక్, సహాయ కార్యదర్శి దేవేంద్ర నాయక్ సోషల్ మీడియా ఇన్చార్జి విక్రమ్ నాయక్ అంకారావు మరియు తదితరులు ఉన్నారు.

# రౌడీవేర్ బ్రాండ్‌లో రష్మిక



సోషల్ మీడియాలో టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తోన్న భామల్లో టాప్‌లో ఉంటుంది కన్నడ సోయగం రష్మిక మందన్నా. పుష్ప సినిమాతో సూపర్ పాపులారిటీ సంపాదించుకున్న రష్మిక కొన్ని రోజులుగా నెట్టింట డిఫరెంట్ గెటప్స్‌లో కనువిందు చేస్తుందని తెలిసిందే. దీనిక్కారణమేంటో ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. రణ్ బీర్ కపూర్ టైటిల్ రోల్‌లో నటించిన యానిమల్‌లో ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటించింది రష్మిక మందన్నా. రష్మిక మందన్నా, విజయ్ దేవరకొండ క్రేజీ కాంబో గురించి ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. గీతగోవిందం, డియర్ కామ్రేడ్ సినిమాలతో హిట్ పెయిర్‌గా నిలిచిన ఈ ఇద్దరు.. ఆఫ్ స్క్రీన్‌లో కూడా మంచి అనుబంధాన్ని కొనసాగిస్తారని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. విజయ్ దేవరకొండ ఫ్యామిలీతో కూడా సూపర్ బాండింగ్ కొనసాగిస్తుంది రష్మిక. కాగా ఎప్పటికప్పుడు నెటిజన్లు, మూవీ లవర్స్‌లో టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తుంటారు రష్మికా-విజయ్ దేవరకొండ. విజయ్ దేవరకొండ హోం బ్రాండ్ రౌడీ వేర్ (ఖీనీలిటా లి।జీస)కు మార్కెట్‌లో ఏ రేంజ్‌లో పాపులారిటీ ఉంటుందో తెలిసిందే. ఇప్పుడిదే రౌడీ వేర్‌లో కనిపించి నెట్టింట టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తోంది రష్మిక. స్టైలిష్ బ్లాక్ గాగుల్స్ పెట్టుకున్న రష్మిక మందన్నా రౌడీ వేర్ బ్రాండ్ హుడీ వేసుకొని.. ఎయిర్‌పోర్టులో నుంచి వస్తున్న విజువల్స్ హల్ చల్ చేస్తున్నాయి. రష్మిక మందన్నా.. ఏంటీ సంగతి అంటూ తెగ ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు నెటిజన్లు. రణ్‌బీర్‌కపూర్ అవార్డు విన్నింగ్ పర్‌ఫార్మెన్స్‌తో అదరగొట్టేశాడని ఇప్పటివరకు వచ్చిన టాక్ చెబుతోంది. ఇక తన పాత్రకు పోసే రష్మిక మందన్నా ఎప్పటిలాగే గీతాంజలి సింగ్ పాత్రలో జీవించేసిందని అంటున్నారు సినీ జనాలు. రష్మిక మందన్నా ప్రస్తుతం పుష్ప ది రూల్‌లో నటిస్తోంది. మరోవైపు ఫీ మేల్ సెంట్రిక్ కథాంశంతో సినిమా కూడా చేస్తోంది. ఈ సినిమాకు రెయిన్ బో టైటిల్ ఫిక్స్ చేశారు. ఇప్పటికే లాంఛ్ చేసిన టైటిల్ పోస్టర్ నెట్టింట్లో వైరల్ అవుతోంది. ఈ బైలింగ్యువల్ ప్రాజెక్ట్‌కు శాంతరూబన్ దర్శకత్వం వహిస్తున్నాడు. డ్రీమ్ వారియర్స్ పిక్చర్స్ పతాకంపై ఎస్.ఆర్ ప్రభు, ఎస్.ఆర్ ప్రకాష్ బాబు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. జస్టిన్ ప్రభాకరణ్ సంగీతం అందిస్తున్నాడు.

# బచ్చులమల్లిలో అల్లరి నరేశ్

## - లాంచం చేసిన నిర్వాహకులు




టాలీవుడ్ దిగ్గజ దర్శకుడు దివంగత ఈవీవీ సత్యనారాయణ తనయుడిగా ఎంట్రీ ఇచ్చి సినీ ఇండస్ట్రీలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు పొందారు హీరో అల్లరి నరేష్. తొలి ప్రయత్నంలోనే 'అల్లరి'తో హిట్ కొట్టి.. సినిమా పేరునే ఇంటి పేరుగా మార్చుకున్నారు. అయితే కొంతకాలంగా ఆయన సీరియస్ కథలపై దృష్టిపెట్టారు. ఈ క్రమంలో 'నాంది', 'ఉగ్రం', 'ఇట్లు మారేడుమిల్లి' చిత్రాలు చేశారు. ఇప్పుడు 'సోలో బ్రతుకే సో బెటరు' ఫేం సుబ్బు దర్శకత్వంలో ఒక సినిమా చేస్తున్నాడు. 'బచ్చల మల్లి' అనే టైటిల్‌తో రానున్న ఈ సినిమా కూడా సీరియస్ బ్యాక్‌డ్రాప్‌లోనే ఉంటుండగా.. తుని ప్రాంతంలో జరిగిన కొన్ని యదార్ధ సంఘటనల స్ఫూర్తితో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారని సమాచారం. ఈ ప్రాజెక్ట్ శుక్రవారం అఫీషియల్‌గా లాంఛ్ అయ్యింది. ఈ వేడుకకు అనిల్ రావిపూడి ముఖ్య అతిథిగా వచ్చి ముహూర్తపు సన్నివేశానికి క్లాప్ ఇచ్చారు. అనంతరం ఈ వేడుకలో టాలీవుడ్ దర్శకులు మారుతి, బుచ్చిబాబు సనా దర్శకుడికి స్క్రిప్ట్ అందజేశారు. ఇక అల్లరి నరేశ్‌కి ఇది 62వ చిత్రం. ఈ సినిమా కథ 1990 నేపథ్యంలో ఉండబోతుంది. రావు రమేశ్, హరితేజ, ప్రవీణ్ తదితరులు నటిస్తున్న ఈ సినిమాను హాస్యా మూవీస్ పతాకంపై రాజేశ్ దండా, బాలాజీ గుత్తా నిర్మిస్తున్నారు. విశాల్ చంద్రశేఖర్ సంగీతాన్ని సమకూర్చనున్నాడు. ఇందులో నరేష్ కి జోడీగా అమృత అయ్యర్ కనిపించనుంది

# దక్షిణాది అలనాటి నటి సుబ్బలక్ష్మి కన్నుమూత



దక్షిణాది చిత్ర పరిశ్రమలో విషాదం నెలకొంది. సీనియర్ నటి ఆర్ సుబ్బలక్ష్మి (87) కన్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె కొచ్చిలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం రాత్రి తుది శ్వాస విడిచారు. ఈ విషయాన్ని ఆమె మనవరాలు సౌభాగ్య సోషల్ మీడియా వేదికగా తెలిపారు. 'నా బలం, మా అమ్మమ్మను నేను కోల్పోయాను' అంటూ ఎమోషనల్ పోస్ట్ పెట్టారు. ఆమెకు ఇద్దరు అమ్మాయిలు,, ఒక కుమారుడు ఉన్నారు. సుబ్బలక్ష్మి తెలుగు, తమిళ, మలయాళ, కన్నడ, హిందీ భాషలతోపాటు సంస్కృతంలో కూడా ఓ సినిమా చేశారు. తెలుగులో వేణు తొట్టెంపూడి నటించిన 'కళ్యాణ రాముడు' సినిమాలో బామ్మ పాత్రలో కనిపించారు, నాగచైతన్య 'ఏ మాయ చేసావె'లో సమంతకు అమ్మమ్మగా నటించి మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. చివరిగా 'బీస్ట్' సినిమాలో సుబ్బలక్ష్మి కనిపించారు. ఏక్ దీవానా తా, దిల్ బేచారా చిత్రాలతో బాలీవుడ్ ప్రేక్షకుల్ని పలకరించారు. మొత్తం మీద 70కు పైగా చిత్రాల్లో నటించారు. సినిమాల్లోనే కాకుండా బుల్లితెరపై కూడా ఆమె సందడి చేశారు. ఎన్నో సీరియళ్లలో నటించి ఆకట్టుకున్నారు. సినీ పరిశ్రమలోకి రాకముందు జవహర్ బాలభవన్‌లో సంగీత, నాట్య శిక్షకురాలిగా పనిచేశారు. 1951లో ఆల్ ఇండియా రేడియోలో ఉద్యోగం చేశారు. సౌత ఇండియా నుంచి ఆల్ ఇండియా రేడియోలో పనిచేసిన తొలి లేడీ కంపోజర్‌గా సుబ్బలక్ష్మి రికార్డు సృష్టించారు. అంతే కాకుండా డబ్బింగ్ ఆర్టిస్టుగా కూడా పేరు తెచ్చుకున్నారు. సుబ్బలక్ష్మి మరణవార్త తెలుసుకుని ఇండస్ట్రీకి చెందిన ప్రముఖులు సంతాపం తెలుపుతున్నారు.


# తంగలాన్ డబ్బింగ్‌లో మాళవిక బిజీ



మాళవిక మోహనన్ సోషల్ మీడియాలో ఎప్పుడూ యాక్టివ్‌గా ఉంటారు. తీరిక దొరికిన ప్రతిసారీ అభిమానులతో ముచ్చటిస్తుంటారు. తన సినిమాలకు సంబంధించిన అప్‌డేట్‌లను ఇస్తుంటారు. ప్రస్తుతం ఆమె విక్రమ్ హీరోగా రూపొందుతోన్న 'తంగలాన్'లో నటిస్తున్నారు. తాజాగా విడుదల చేసిన టీజర్‌లో మాళవిక తన లుక్‌తో అందరినీ ఆశ్చర్యపరిచారు. తాజాగా ఈ చిత్రానికి సంబంధించి అప్‌డేట్‌ను ఇస్తూ మాళవిక చేసిన పోస్ట్ వైరల్‌గా మారింది. 'వైవిధ్యమైన కథతో రూపొందుతున్న సినిమా ఇది. చిత్రీకరణ పూర్తయింది. ఇటీవల డబ్బింగ్ పనులు మొదలయ్యాయి. సినిమా మేకింగ్‌లో నాకు అన్నిటికంటే కష్టమైన పని డబ్బింగ్ చెప్పడం. నేను ఈ సినిమాకు డబ్బింగ్ చెప్పేటప్పుడు ఎవరైనా వచ్చి నాచేయి పట్టుకుని ధైర్యానిస్తారా?' అంటూ సరదాగా పోస్ట్ పెట్టారు. ఇలాంటి పోస్ట్ పెడితే నెటిజన్లు ఊరుకుంటారా? 'నేను రెడీ అంటే నేను రెడీ.. డబ్బింగ్ థియేటర్‌లో నీ పక్కనే కూర్చుని ధైర్యం చెబుతా' అంటూ ఫన్నీ కామెంట్స్ పెడుతున్నారు. 'తంగలాన్' చిత్రం పా.రంజిత్ దర్శకత్వంలో రూపొందుతోంది. కర్ణాటక, కోలార్ గోల్డ్ ఫీల్డ్స్‌లోని కార్మికుల జీవితాల చుట్టూ జరిగే వాస్తవిక ఘటనల ఆధారంగా ఈ చిత్రాన్ని తెరకెక్కుతున్నారు. ఇందులో విక్రమ్ ఓ తండాకు చెందిన వ్యక్తిగా కనిపించనున్నారు. భారతీయ, విదేశీ భాషల్లో 2డీ, 3డీలో ఈ చిత్రాన్ని విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. 2024 జనవరి 26న ప్రేక్షకుల ముందుకొస్తుందీ సినిమా.

# యానిమల్‌లో హింసపాళ్లు మరీ ఎక్కువే

## - ప్రేక్షకులను పిచ్చెక్కించేలా సీన్స్




'యానిమల్' సినిమా తండ్రి కొడుకుల మధ్య వున్న అనుబంధం, భావోద్వేగాల మధ్య నడుమ సాగే ఒక కథ. కానీ దర్శకుడు సందీప్ ఈ కథని చాలా హింసాత్మకంగా, కర్స్ పదాలతో కొంచెం సాగదీసినట్టుగా చెప్పాడు. రణబీర్ అత్యుత్తమ ప్రతిభ కనపరిచాడు అలాగే రష్మిక మందన్న కూడా. రణబీర్ అభిమానులకి ఈ సినిమా నచ్చే అవకాశం వుంది, కుటుంబంతో చూడటంలో కొంచెం ఇబ్బంది పడతారు. తెలుగు దర్శకుడు సందీప్ రెడ్డి వంగా, బాలీవుడ్ సూపర్ స్టార్ రణబీర్ కపూర్ తో 'యానిమల్' సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. మునుపెన్నడూ లేనంత విధంగా ఈ సినిమాని తెలుగులో చాలా ఎక్కువగా ప్రచారం చేశారు. అందుకే ఈ సినిమాకి అదిరిపోయే అడ్వాన్స్ బుకింగ్స్ వచ్చాయి. రష్మిక మందన్న ఇందులో కథానాయకురాలు, అనిల్ కపూర్, బాబీ డియోల్ ముఖ్య పాత్రలు పోషించారు. కరన్ విజయ్ సింగ్ (రణబీర్ కపూర్) కి తండ్రి బలబీర్ సింగ్ (అనిల్ కపూర్) అంటే చిన్నప్పటి నుంచి చాలా ఇష్టం. తండ్రి పుట్టినరోజు నాడు తండ్రికి శుభాకాంక్షలు చెప్పడానికి స్కూల్ నుండి ఇంటికి వచ్చి తండ్రి కోసం ఇల్లు, ఫ్యాక్టరీ అంతా తిరుగుతాడు కానీ, తండ్రి వ్యాపారవేత్త కావటంతో కుమారుడికి సమయం కేటాయించలేకపోతాడు. అక్కడ నుండి విజయ్ జీవితం మొదలవుతుంది, ఇక కుటుంబంని తనే చూసుకోవాలని అనుకుంటాడు. అందుకే కాలేజీలో తన సిస్టర్ ని ఎవడో చెయ్యి పట్టుకున్నాడు అని తెలిసి కాలేజీకి గన్ పట్టుకెళ్లి బెదిరించి వాళ్ళందరినీ కొడతాడు. కుటుంబ సభ్యులకు ఎటువంటి ఆపద వచ్చినా, విజయ్ ఎంతటి దూరం అయినా వెళతాడు. తండ్రి కొడుకు ప్రవర్తన చూసి వాడు పెద్ద క్రిమినల్ అని, ఎలా తయారవుతాడో అని ఇంటి నుండి వెళ్లిపొమ్మంటాడు. గీతాంజలి (రష్మిక మందన్న) అనే అమ్మాయిని పెళ్లి చేసుకొని ఇద్దరు పిల్లలతో అమెరికాలో ఉన్న విజయ్ తండ్రి మీద ఎవరో మర్డర్ చెయ్యడానికి ప్రయత్నించారని ఇండియా వచ్చాడు? అప్పుడు విజయ్ ఏమి చేసాడు, ఎలా తండ్రిని కాపాడుకున్నాడు? బాబీ డియోల్ కి విజయ్ కి ఏంటి వైరం? తండ్రి బలబీర్ మీద ఎవరు దాడి చేశారు? ఇవన్నీ తెలుసుకోవాలంటే 'యానిమాల్' చూడాల్సిందే.దర్శకుడు సందీప్ రెడ్డి ఇంతకు ముందు విజయ్ దేవరకొండ కథానాయకుడిగా 'అర్జున్ రెడ్డి' చేసాడు. అదే సినిమాని హిందీలో రీమేక్ చేసాడు. రెండూ ఘన విజయం సాధించాయి. ఇప్పుడు ఈ 'యానిమల్' మూడో సినిమా, చెప్పాలంటే రెండో సినిమా, ఎందుకంటే రెండో సినిమా రీమేక్. సందీప్ తనదైన శైలి ఎంచుకున్నాడు కథలు చెప్పడానికి, అందులో హింస ఉంటుంది, కర్స్ పదాలు ఉంటాయి, అవి కొందరికి నచ్చుతాయి, కొందరికి నచ్చవు. కానీ అతను ఏమి చెప్పాలనుకున్నాడో అది మొహమాటం లేకుండా చెపుతున్నాడు. అందుకే అతని సినిమాలు కుటుంబంతో చూడటానికి ఎబ్బెట్టుగా ఉంటుంది. ముఖ్యంగా ఈ 'యానిమల్' సినిమాలో రెండో సగంలో రష్మిక, రణబీర్ మధ్య వచ్చే సన్నివేశాలు అలాంటివి. తండ్రిని చంపడానికి కొందరు ప్రయత్నిస్తారు, తండ్రిని కాపాడుకోవడానికి ఎంతమందిని అయినా చంపడానికి, లేదా చనిపోవడానికి సిద్ధం అవుతాడు కొడుకు. సొంత బావ అని కూడా చూడడు, అతన్ని వదలడు. తండ్రి కోసం ఏదైనా చేస్తాడు. కథ అంత సింపుల్. ప్రతి సన్నివేశంలో ఒక ఇంటెన్సిటీ ఉంటుంది, భయానక దృశ్యాలు ఉంటాయి, అలాగే చాలా ఆసక్తి ఉంటుంది. అది కొందరికి నచ్చదేమో, కానీ సందీప్ అలానే చెప్పాలనుకున్నాడు. క్లైమాక్స్ లో బాబీ డియోల్ ని చంపే దృశ్యం చూసి ప్రేక్షకులు అందరూ ఒక్కసారిగా మొహం పక్కకి తిప్పుకున్నారు, ఎందుకంటే అంత హింస చూడలేక. దీనికి సీక్వెల్ వుంది అని చెప్పే సన్నివేశం కూడా హింసాత్మకమే. అలాగే రణబీర్, అనిల్ కపూర్ మధ్య వచ్చే సన్నివేశాలు చాలా భావోద్వేగాలతో ఉంటాయి. కుటుంబం, తల్లి పడే బాధ, ఇవన్నీ బాగానే చూపిస్తాడు కానీ, హింస, శృంగారం పాళు మరీ ఎక్కువయిపోయాయి.

# ఎగ్జిట్ పోల్స్‌లో హస్తం హవా

# వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే

**- తెలంగాణ తొలి కాంగ్రెస్ కేబినెట్‌లో మంత్రులెవరూ.?**

**- ఉత్తర తెలంగాణ నుంచి కీలక ఎమ్మెల్యేలకు మంత్రి పదవులు - దక్షిణ తెలంగాణ నుంచి సీఎం క్యాండిడేట్**




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో ఎన్నికల పోలింగ్ ముగిసింది. ఈ మేరకు 45 రోజులుగా సాగిన ప్రచార పర్వం, అభ్యర్థుల హోరు, ఎన్నికల సంఘం విధులు, ప్రజల ఓట్లు అంతా ముగిసిపోయింది. ఇక మిగిలింది ఫలితాలే. డిసెంబర్ 3న ఎంతో ఉత్కంఠగా సాగిన ఎన్నికల రణక్షేత్రం ఫలితాలు వెల్లడికానున్నాయి. అయితే పోలింగ్ ముగిశాక వచ్చిన ఏ సర్వే అయినా, ఎగ్జిట్ పోల్ అయినా వెల్లడించింది ఒక్కటే. అదీ కాంగ్రెస్ పార్టీదే తదుపరి తెలంగాణ ప్రభుత్వం. దీంతో ఆ పార్టీ నాయకత్వంలో, శ్రేణుల్లో జోష్ కనిపిస్తుంది.

### పదేళ్ల తర్వాత గాంధీ భవన్‌కు అధికార కళ..

2014 నుంచి 2023 వరకు డిసెంబర్ వరకు దాదాపు 10 ఏళ్ల పాటు తెలంగాణలో కాంగ్రెస్ అధికారానికి దూరమైంది. ప్రత్యేక రాష్ట్రం ఇచ్చిన పార్టీగా కాంగ్రెస్ బీఆర్ఎస్ జోరు ముందు చిన్నబోయింది. దీంతో దశాబ్దం తర్వాత కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రానుంది. ఈ మేరకు గాంధీ భవన్ టూ ప్రగతి భవన్‌కు మార్గం దాదాపుగా సుగమైనట్లేనని ఎగ్జిట్ పోల్స్ మేరకు స్పష్టం అవుతోంది.

### ప్రధాన ప్రతిపక్షంగా ఎన్నో కేసులు, నిర్బంధాలు..

తెలంగాణలో రెండు సార్లు అధికారం లేకుండా ఉన్న కాంగ్రెస్ పార్టీ అధికార టీఆర్ఎస్, బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఎన్నో కేసులు ఎదుర్కొంది. మరెన్నో నిర్బంధాలను ఎదుర్కోంది.
టీపీసీసీ కమిటీ నుంచి ఫిషర్ మెన్ కమిటీ వరకు, ఎన్ఎస్'యూఐ నుంచి కిసాన్ కాంగ్రెస్ వరకు అందరూ లాఠీలకు, పోలీసుల తూటాలకు ఎదురొడ్డి నిలిచినవారే. దీంతో 10 ఏళ్ల నిర్విరామ కృషి తర్వాత తెలంగాణను కాంగ్రెస్ హస్తగతం చేసుకోనుంది. ఇప్పటికే ఎగ్జిట్ పోల్స్ ఫలితాలతో కాంగ్రెస్ క్యాడర్ సంబురాల్లో మునిగిపోయారు. పోలింగ్ అనంతరం ఆ పార్టీ ప్రెసిడెంట్ రేవంత్ రెడ్డి ఈ మేరకు సంబురాలు చేసుకోవచ్చని శ్రేణులకు పిలుపునిచ్చారు. ఇక కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆపడం ఎవ్వరి వల్ల కాదని, ప్రజలే కాంగ్రెస్ పార్టీని భారీ మెజారిటీతో అధికారంలోకి తెచ్చుకుంటున్నారన్నారు.

### కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రులుగా ఎంపిక అయ్యేనా.?

1. చెన్నూరు నుంచి గడ్డం వివేకానంద్, బెల్లంపల్లి - గడ్డం వినోద్
2. మంచిర్యాల - ప్రేమ్ సాగర్ రావు
3. మంథని - దుద్దిళ్ల శ్రీధర్ బాబు, జగిత్యాల - టీ. జీవన్ రెడ్డి, కరీంనగర్ - పొన్నం
4. గ్రేటర్ హైదరాబాద్ నుంచి అంజన్ కుమార్ యాదవ్
5. అంబర్ పేట నుంచి డా.రోహిన్ రెడ్డి. మహిళల కోటాలో ఖైరతాబాద్ పి.విజయారెడ్డి, డాక్టర్ కోట నీలిమ
6. ఖమ్మం నుంచి భట్టి విక్రమార్క, తుమ్మల, పొంగులేటి,
7. కొడంగల్ - రేవంత్ రెడ్డి, అలంపూర్ - సంపత్ కుమార్, కొల్హాపూర్ - జూపల్లి కృష్ణారావు
8. అంథోల్ నుంచి దామోదర రాజనర్సింహ
9. వరంగల్ వెస్ట్ - నాయిని రాజేందర్ రెడ్డి
10 నల్గొండ - కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, హుజుర్ నగర్ - ఉత్తమ్ కుమార్ రెడ్డి.
11. ములుగు - సీతక్క
12. సంగారెడ్డి - జగ్గారెడ్డి
13. నిజామాబాద్ - షబ్బీర్ అలీ, నాంపల్లి - ఫిరోజ్ ఖాన్
14. యాదాద్రి భువనగిరి - కుంభం అనిల్ కుమార్ రెడ్డి
15. ఎల్బీనగర్ నుంచి మధుయాష్కీ
16. మరోవైపు శాసనమండలి నుంచి టీపీసీసీ ఫిషర్ మెన్ కాంగ్రెస్ కమిటీ ఛైర్మన్ మెట్టు సాయికుమార్, మహిళా కాంగ్రెస్ తరఫున కల్వసుజాత గుప్త, మంత్రిమండలికి ఎంపికయ్యే అవకాశం ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆయా నేతలకు కీలక బాధ్యతలు అప్పగిస్తామని, గతంలోనే రేవంత్ రెడ్డి హామీ ఇచ్చినట్టు తెలుస్తోంది.

# వీళ్లు గెలవబోతున్నారా.?

**- సరైన ప్రత్యర్థులు లేక పాత ఎమ్మెల్యేలకే పట్టం కడుతున్న ప్రజలు**

**- మహిళ, డ్వాక్రా, కుల, కాలనీ సంఘాలకు భారీగా డబ్బు పంపిణీ - ప్రజలు ప్రలోభాలకు తలొగ్గి పాత వాళ్ళకే పట్టమా.?**









**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** గ్రేటర్ హైదరాబాద్ లో బీఆర్ఎస్ హవా కొనసాగేటట్లు కనిపిస్తోంది. కాంగ్రెస్ బిజెపి పార్టీలు సరైన అభ్యర్థులను బరిలో నిలపకపోవడంతో అధికార పార్టీ అభ్యర్థులకు కలిసొచ్చిందన్న చర్చ జరుగుతోంది. ఈ నియోజకవర్గాలలో అధికార పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థులకు బిజెపి, కాంగ్రెస్ అభ్యర్థులు ఆర్థికంగా, ప్రచారంలో కానీ ఏమాత్రము పోటీని ఇవ్వలేకపోయారు. మేడ్చల్ నియోజకవర్గం లో బిఆర్ఎస్ పార్టీ విజయం సాధిస్తుందని, ముఖ్యంగా మేడ్చల్ నియోజకవర్గం, ఉప్పల్ నియోజకవర్గం, అంబర్ పేట నియోజకవర్గం, ముషీరాబాద్ నియోజకవర్గం, సికింద్రాబాద్ నియోజకవర్గం లో బిఆర్ఎస్ పార్టీ జెండా ఎగరడం ఖాయమని విశ్లేషకులు తెలపడం ఆశ్చర్యానికి గురివేసింది. ఈ నియోజకవర్గాలలో అధికార పార్టీ అభ్యర్థులు ప్రజలను భారీగా ప్రలోభాలకు గురి చేశారని మహిళా సంఘాలకు కుల కాలనీ సంఘాలకు ఎన్నికల కంటే ఒకరోజు ముందే భారీ స్థాయిలో పంపిణీ చేయడం జరిగిందని దానితో వాళ్ల గెలుపు ఖాయం అన్న చర్చ జరుగుతోంది. ఈ ఎన్నికల్లో మరోసారి ముఖ్యమంత్రిగా కల్వకుంట్ల చంద్రశేఖర రావు చరిత్ర సృష్టిస్తాడని హ్యాట్రిక్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తాడని ప్రజలు చర్చించుకోవడం జరుగుతోంది. చాలామంది ఎమ్మెల్యేలు, మంత్రులు అవినీతి అక్రమాలలో మునిగిపోవడంతో బిఆర్ఎస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఓటు వేస్తారని చర్చ జరిగిన ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ప్రజలు పట్టం కడుతున్నారని విశ్లేషకులు చర్చించుకుంటున్నారు. సర్వేలన్నీ కాంగ్రెస్ వైపు చూస్తున్న కొంతమంది ప్రజలు మాత్రం బీఆర్ఎస్ పార్టీకే విజయం లభిస్తుందని గ్రేటర్ పరిధిలో బీఆర్ఎస్ పార్టీ హవ నడుస్తుందని ఓటింగ్ శాతం తక్కువ కావడంతో బీఆర్ఎస్ పార్టీకి కలిసి వస్తుందన్న చర్చ జరుగుతోంది. ఏది ఏమైనా కొంతమంది మంత్రుల, ఎమ్మెల్యేల అవినీతి అక్రమాలు వాళ్లకు అధికారాన్ని దూరం చేసేలా ఉన్నాయి. విశ్లేషకుల అంచనాలు నిజమవుతాయా తారుమారు అవుతాయా అన్నదానిపై డిసెంబర్ మూడో తారీకు వరకు ఫలితాల గురించి వేచి చూడక తప్పదు.



# గాజాలో మళ్లీ యుద్ధం మొదలైంది!!

**- ముగిసిన తాత్కాలిక కాల్పుల విరమణ ఒప్పందం గడువు**

**- ఇజ్రాయెల్-హమాస్ మధ్య అలుముకున్న యుద్ధ వాతావరణం**



గాజా,డిసెంబర్1(ఆర్ఎన్ఎ): ఇజ్రాయెల్-హమాస్ మధ్య తాత్కాలిక కాల్పుల విరమణ ఒప్పందం గడువు ముగియటం వల్ల శుక్రవారం ఉదయం గాజాలో మళ్లీ యుద్ధం మొదలైంది. హమాస్‌ను నిర్మూలించాలన్న తమ లక్ష్యాన్ని చేరుకునేందుకు.. దాడులు పునరుద్ధరిస్తామన్న ప్రకటించిన ఇజ్రాయెల్ ఉదయం 7గంటలకు కాల్పుల విరమణ ఒప్పందం గడువు ముగిసిన అరగంట తర్వాత దాడులు ప్రారంభించినట్లు ప్రకటించింది. గాజా స్ట్రిప్‌లోని హమాస్ స్థావరాలపై యుద్ధ విమానాలతో దాడులు చేసినట్లు ఇజ్రాయెల్ మిలిటరీ తెలిపింది. ఖాన్ యూనిస్ పట్టణానికి తూర్పున ఉన్న అబాసాన్ కమ్యూనిటీసహా దక్షిణ గాజాపై వైమానిక దాడులు జరిగినట్లు.. హమాస్ అంతర్గత మంత్రిత్వశాఖ తెలిపింది. గాజా నగరానికి వాయవ్యంగా ఉన్న ఓ నివాసంపై కూడా దాడి జరిగినట్లు పేర్కొంది.కాల్పుల విరమణ ఒప్పందాన్ని హమాస్ ఉల్లంఘించినట్లు ఇజ్రాయెల్ ఆరోపించింది. ఒప్పందం సమయంలోనే గాజా నుంచి రాకెట్ దాడులు జరిగాయని పేర్కొంది.
ఉత్తర గాజాలోని పలు ప్రాంతాల్లో బాంబు పేలుళ్లు, కాల్పుల చప్పుళ్లు వినిపించినట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. ఇదిలా ఉండగా.. జెరూసలెంలో గురువారం ఉదయం ఉగ్రదాడి జరిగింది. ఇద్దరు పాలస్తీనా సాయుధులు బస్టాప్‌లో ఉన్న వారిపై కాల్పులు జరపటం వల్ల ముగ్గురు మృతి చెందగా.. మరో ఆరుగురు గాయపడ్డారు. మరోవైపు.. కాల్పుల విరమణ చివరి రోజు తమ వద్ద ఉన్నబందీల్లో మరో 8 మందిని హమాస్ వదిలిపెట్టగా అందుకు బదులుగా ఇజ్రాయెల్ 30 మంది పాలస్తీనా ఖైదీలను విడుదల చేసింది. తెల్లవారుజామున గాజాస్ట్రిప్ చేరుకున్న పాలస్తీనా ఖైదీలకు.. స్థానికులు, వారి కుటుంబ సభ్యులు స్వాగతం పలికారు. హమాస్ జెండాలను పట్టుకొని నినాదాలు చేశారు. గత నెల 24న ఇరువర్గాల మధ్య కుదిరిన వారం రోజుల కాల్పుల విరమణ ఒప్పందం సందర్భంగా హమాస్ వంద మందికిపైగా బందీలను వదిలి పెట్టగా.. ఇజ్రాయెల్ 240 మంది పాలస్తీనా ఖైదీలను విడుదల చేసింది. అక్టోబర్ 7న ఇజ్రాయెల్‌పై హమాస్ జరిపిన మెరుపుదాడిలో 1200 మంది పౌరులు చనిపోయారు. హమాస్ మిలిటెంట్లు మరో 240 మందిని బందీలుగా పెట్టుకున్నారు. అందుకు ప్రతీకారంగా గాజా పట్టీపై ఇజ్రాయెల్ జరిపిన వైమానిక, భూతల దాడుల్లో 15వేల మంది చనిపోయారు. అందులో అత్యధికులు పౌరులే ఉన్నారు.

## త్వరలో చందానగర్‌లో ప్రారంభం కానున్న వాసన్ ఐ కేర్ ఏడవ బ్రాంచ్



**శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్)** చందానగర్ లో తన 7వ బ్రాంచ్ ను ఈ నెల 7న ప్రారంభిస్తున్నట్లు వాసన్ ఐ కేర్ సీఈఓ డాక్టర్. వికాస్ తెలిపారు, అనంతరం వాసన్ ఐ కేర్ కు సంబందించిన వివరాలు వెల్లడించారు.డాక్టర్. వికాస్ మాట్లాడుతూ, క్వాలిటీ వైద్యం అందించాలని తమ తాపత్రయం అని తెలిపారు.దేశ వ్యాప్తంగా 160బ్రాంచ్ లు అందుబాటులో వున్నాయని, హైదరాబాద్ తమ 7వ బ్రాంచ్ ఓపెన్ చేస్తున్నట్లు తెలిపారు. అత్యాధునిక వైద్య సేవలు నిపుణులైన డాక్టర్ లతో వైద్య సేవలు అందిస్తామన్నారు.డాక్టర్.రతన్ కుమార్ మాట్లాడుతూ,7వ బ్రాంచ్ చందానగర్ లో ఓపెన్ చేస్తున్నామన్నారు.ఇండియా లోనే అతిపెద్ద నెట్వర్క్ వాసన్ ఐ కేర్ అని తెలిపారు.నార్త్ అండ్ సౌత్ ఇండియా కలిపి 160హాస్పిటల్స్ ఉన్నాయన్నారు.ఇండియా లో ఏ బ్రాంచ్ కు వెలికిన అన్ని రకాల వైద్య సేవలు అందిచనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమం లో డాక్టర్లు ఉమా,కలిద్,తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న కార్పొరేటర్ కంది శైలజ

**- బౌద్ధ నగర్ నేతాజీ పబ్లిక్ స్కూల్ పోలింగ్ బూత్ లో ఓటు**

**- సికింద్రాబాద్ లో కారు గుర్తు గెలుస్తుందని ధీమా**

**- మూడోసారి ముఖ్యమంత్రిగా కేసీఆర్ కారుదే గెలుపు**



**బౌద్ధ నగర్ ( ప్రశ్న న్యూస్ )** సికింద్రాబాద్ అసెంబ్లీ పరిధిలోని బౌద్ధనగర్ లో కార్పొరేటర్ కంది శైలజ ఓటు హక్కు వినియోగించుకున్నారు. పోలింగ్ ముగిశాక మీడియాతో మాట్లాడిన కార్పొరేటర్ , సికింద్రాబాద్ లో గెలిచేది పద్మరావు అని, కారు గుర్తుదే హవా అన్నారు. రాష్ట్రంలోనూ బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుంది అని ధీమా వ్యక్తం చేశారు. డిసెంబర్ 3న బీఆర్ఎస్ పార్టీ జన ప్రభంజనం సృష్టించనుందని, అత్యధిక స్థానాల్లో జయకేతనం ఎగరేయ నుందని తెలిపారు. ఈ క్రమంలోనే ముచ్చటగా మూడోసారి తెలంగాణ ముఖ్యమంత్రిగా కేసీఆర్ ప్రమాణ స్వీకారం చేయనున్నారు అని విశ్వాసం వ్యక్తం చేశారు.



Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588